



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 12 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 162

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ చవితి సా.05.07, రోహిణి ఉ.04.39 వ్యర్థం రా.8.49 నుంచి 10.23 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.08.14 నుంచి 9.04 వరకు తిరిగి మ 12.24 నుంచి 1.14



2 లో

నేడు ఏటుకూరు బైపాస్‌లో
**మేమంతా సిద్ధం**

జనసేన
**స్టార్ క్యాంపెయినర్లు**



2 లో

మోడీ నాయకత్వంలో
**దేశం అభివృద్ధి**
ఈటల రాజేందర్



3 లో

నాటి మంత్రుల మెడకు
**ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు**



3 లో

# బాండ్ల వివరాలివ్వం

- ఆర్టీఐ కింద ఇచ్చేందుకు ఎస్‌బిఐ నిరాకరణ
- ఇప్పటికే వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పణ
- మార్చి 14న వెబ్‌సైట్‌లో ప్రచురించిన ఈసీ




6 లో

ఎన్నికల బాండ్లకు సంబంధించి ఎన్నికల కమిషన్కు ఇచ్చిన వివరాలను సమాచార హక్కు చట్టం ) కింద ఇచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరాకరించింది. ఇప్పటికే ఎన్నికల సంఘం వెబ్సైట్లో వివరాలు అందుబాటులో ఉండగా.. విశ్వసనీయ సమాచారం అంటూ కారణం చూపి సమాచార హక్కు చట్టం కింద దాఖలైన దరఖాస్తును తిరస్కరించింది. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. బాండ్ల వివరాలను ఎన్నికల సంఘం వెబ్సైట్లో అందుబాటులో ఉంచాలని ఎస్బీఐని ఆదేశించింది. దీంతో బ్యాంక్ సమర్పించిన వివరాలను ఈసీ మార్చి 14న తన వెబ్సైట్లో ప్రచురించింది. ఈనేపథ్యంలో ఆర్టీఐ కార్యకర్త కమోండోర్ (రిటైర్డ్) లోకేశ్ బాత్రా ఎస్బీఐకి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నారు.

# మీకు చేతకాకపోతే చెప్పండి

- పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్
- సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నారంటూ దాయాది దేశంపై నిప్పులు
- ముష్కర మూకలతో భారత్‌ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిక
- ఉగ్రవాదాన్ని అరికట్టడంలో పాకిస్థాన్ విఫలం
- కట్టడికి మా సహకారం అందించేందుకు సిద్ధం



6 లో

సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది పాకిస్థాన్‌పై రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ మరోసారి విరుచుకుపడ్డారు. ముష్కర మూకలతో భారత్ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో దాయాది అసమర్థతను ఎద్దేవా చేశారు. అది తమకు చేతకాదని పాక్ భావిస్తే.. ఆ దేశానికి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్రమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ నాటి రోజులను గుర్తుచేసుకుంటూ ప్రతిపక్ష కాంగ్రెస్పై ఆయన విమర్శలు గుప్పించారు. ఎమర్జెన్సీ సమయంలో మా తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు నాకు పెరోల్ కూడా ఇవ్వలేదు. అలాంటిది ఇప్పుడు వారు (కాంగ్రెస్) మమ్మల్ని నియంతలుగా పేర్కొంటున్నారు అని రాజ్నాథ్ దుయ్యబట్టారు.

## కవితకు మరో షాక్

- తీహార్ జైల్లో కవిత అరెస్ట్
- ఈ సారి సీబీఐ వంతు
- ఇప్పటికే లిక్కర్ స్కాం కేసులో జైల్లో ఉన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ
- తమ కస్టడీకి ఇవ్వాలంటూ సిబిఐ పిటీషన్
- ప్రశ్నించేందుకు అనుమతించిన ధర్మాసనం



6 లో

## మద్యం అక్రమ నిల్వలపై దృష్టి పెట్టండి

- వెబ్ క్యాస్టింగ్, జీపీఎస్ ద్వారా మద్యం సరఫరాపై నియంత్రణ
- మద్యం అక్రమ నిల్వలు, అమ్మకం, పంపిణీ నిరోధించాలి
- రూ.100 కోట్ల విలువ పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్ జప్తు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్



- ఎన్నికల్లో కూటమిదే విజయం
- దుర్మార్గమైన పాలనను తరిమి కొట్టేందుకే ఈ పొత్తులు
- ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలి
- కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

ఎన్నికలు లాంఛనమే కూటమే గెలుస్తుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కోన సీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట లో గురువారం నిర్వహించిన ప్రజాగళం సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్తో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని స్పష్టం చేశారు. రాష్ట్ర నికి ఇది చాలా కీలక సమయం. ఐదేళ్ల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు చెక్ పెట్టే సమయం వచ్చిం దన్నారు. చట్టబద్ధంగా కులగణన చేపడతాం. బీసీల కు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా. సబ్ ప్లాన్ ద్వారా బీసీలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు తీసుకొస్తాం. ఆదరణ పథకం కింద రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం. వరికి గిట్టుబాటు ధర కల్పిస్తాం, కొబ్బరి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం.



7 లో

# గాడి తప్పితే దండన తప్పదు

- రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకునేది లేదు
- సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక
- ధాన్యం కొనుగోలుపై సర్కారుది సానుకూల దృక్పథమే అంటూ ప్రకటన

వ్యాపారులు ధాన్యం కొనుగోళ్లలో రైతులకు నష్టం కలిగిస్తే సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్లో అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై తక్కువ ధరలు నిర్ణయించారన్న పత్రిక కథనాలపై 'ఎక్స్'(ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం స్పందించారు. ఈ ఏడాది యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని సీఎం రేవంత్ హెచ్చరించారు.



3 లో

## స్టే ఆర్డర్ కాపీ తెచ్చేలోగానే ఇల్లు కూల్చేశారు

- యువనేత ఎదుట చేనేత ప్రముఖుడి ఆవేదన
- తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ భేటీ



7 లో

## అంతా ఇంతే!



ఈ టైంలో మనం ఆడాల్సింది పొలిటికల్ గేమ్ సార్



# స్టార్ క్యాంపెయినర్లను ప్రకటించిన జనసేన

- పిఠాపురం చేరుకున్న హైపర్ ఆది
- పిఠాపురంలో పవన్ కు అపూర్వ స్పందన వస్తోందని వెల్లడి
- పవన్ లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా

జనసేన పార్టీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లుగా నాగబాబు, పృథ్వీ, అంబటి రాయుడు, హైపర్ ఆది, జానీ మాస్టర్, గెటప్ శ్రీను, మొగలిరేకులు సాగర్ లను నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, హైపర్ ఆది నేడు పిఠాపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు అయిపోయే వరకు ఇక్కడే ఉంటామని, జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేసే 21 నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తామని వెల్లడించారు. షూటింగులన్నీ ముందే పూర్తి చేసుకుని వచ్చామని తెలిపారు. పిఠాపురంలో ఇప్పటికే పవన్ కల్యాణ్ కోసం నాగబాబు ప్రచారం చేస్తున్నారని, ఇవాళ ఆయనతో పాటు తాము కూడా ప్రచారంలో పాల్గొంటున్నామని హైపర్ ఆది వెల్లడించారు. తాము ఏ ఇంటికి వెళ్లినా అపూర్వ స్పందన వస్తోందని, తాము అడగకముందే, పవన్ కల్యాణ్ కే ఓటేస్తామని వారే చెబుతున్నారని వివరించారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ కు లక్షకు పైగా మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4న ఆ రిజల్ట్ అందరూ చూడబోతున్నారని హైపర్ ఆది స్పష్టం చేశారు.



# మద్యం అక్రమ నిల్వలపై దృష్టి పెట్టండి

- వెబ్ క్యాస్టింగ్, జీపీఎస్ ద్వారా మద్యం సరఫరాపై నియంత్రణ
- మద్యం అక్రమ నిల్వలు, అమ్మకం, పంపిణీ నిరోధించాలి
- రూ.100 కోట్ల విలువ పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్ జప్తు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమ నిల్వలు, అమ్మకం, పంపిణీ నిరోధించాలని, వెబ్ క్యాస్టింగ్, జీపీఎస్ ద్వారా మద్యం సరఫరాను నియంత్రించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రంలో అక్రమ మద్యం సరఫరాను అరికట్టేందుకు వెబ్ క్యాస్టింగ్, జీపీఎస్ సాంకేతికత ద్వారా నిఘా పెంచేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ను ఆదేశించారు. రాష్ట్రంలోని డిస్టిలరీలు-బ్రెవరీలు (మద్యం తయారీ సంస్థలు), మద్యం గోడౌన్లలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, మద్యం తయారీ-నిల్వ చేసే స్థలాల వంటి కీలక స్థానాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా సంస్థలు, గోడౌన్లకు వచ్చి వెళ్లే వాహనాలు, మద్యం తరలించే వాహనాలకు జీపీఎస్ కనెక్టివిటీని ఏర్పాటు చేయాలన్నారు.

**మద్యం సరఫరాపై నియంత్రణ :** మద్యం తయారీ సంస్థల నుండి మద్యం షాపులు, బార్లు , ఇతర సంస్థలకు సరఫరా చేస్తున్న వాహనాలపై జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా నిఘా ఉంచాలన్నారు. ఈ ప్రక్రియను అంతా వెబ్ క్యాస్టింగ్ ద్వారా గమనించేలా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాలకు అనుసం , దానం చేయాలన్నారు. ఈ నెల 15 లోగా వెబ్ క్యాస్టింగ్, మద్యం సరఫరా చేసే వాహనా ల జీపీఎస్ ట్రాకింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు అన్నింటినీ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడం ద్వారా మద్యం అక్రమ నిల్వలు, అమ్మకం, పంపిణీని నిరోధించాలని, తనిఖీలను ముమ్మరం చేయాలని అబ్కారీ శాఖ కమిషనర్ కు, స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో కమిషనర్ కు ఆదేశాలు జారీచేశారు. మద్యాన్ని దుర్వినియోగ పర్చడం ద్వారా ఓటర్లను ప్రలోభపర్చేందుకు ఏమాత్రం అవకాశం లేకుండా అన్ని మార్గాలను మూసివేయాలని ఆదేశించారు. ఈ విషయంలో భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం జారీచేసిన మార్గదర్శకాలను పటిష్టంగా అమలు పర్చాలని ఆదేశించారు.

**రూ.100 కోట్ల విలువ పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్ జప్తు :** ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా రూ. 100 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను జప్తు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపర్చే నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఇతర వస్తువుల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాను ఉంచడం జరిగిందన్నారు. అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రంలోని పలు చెక్ పోస్టుల ద్వారాను మరియు పోలీస్, ఎక్సైజ్, ఇన్కమ్ ట్యాక్సు, ఫారెస్టు, ఇడి, ఎస్బీబి, ఆర్పిఎఫ్, కస్టమ్స్ తదితర 20 ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలకు పైబడి ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులపై నిరంతరం నిఘా కాస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫలితంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తదుపరి నుండి రాష్ట్రవ్యాప్తంగా రూ. 100 కోట్ల విలువకు



పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను జప్తు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో కేవలం గత 24 గంటల్లోనే రూ. 197.66 లక్షల విలువైన వస్తువులను జప్తుచేయడం జరిగిందన్నారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన నాటి నుండి నేటి వరకూ రూ. 2,503.13 లక్షల నగదు, రూ. 1,249.68 లక్షల విలువైన 6,14,837.76 లీటర్ల లిక్కర్, రూ. 205.94 లక్షల విలువైన 68,73,891.25 గ్రాముల డ్రగ్స్ , రూ. 5,123.58 లక్షల విలువైన 11,54,618.90 గ్రాముల ప్రెషస్ మెటల్స్, రూ. 242.94 లక్షల విలువైన 4,71,020 ఫ్రీ బీస్ (ఉచితాలను), 704.66 లక్షల విలువైన 9,84,148.09 ఇతర వస్తువులను జప్తు చేయడం జరిగిందని తెలిపారు.

# ముస్లింల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- జగన్ పాలనలో మైనార్టీలపై దాడులు పెరిగాయి
- రాజకీయ లబ్ధి కోసం వైసీపీ మత విద్వేషాలు రెచ్చగొడుతోంది
- ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక దుల్హన్ పథకం కింద రూ.లక్ష ఆర్థిక సాయం
- నిడదవోలులో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు

నిడదవోలు నుంచి ప్రత్యేక ప్రతినిధి : ముస్లిం మైనార్టీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తూ.గో జిల్లా నిడదవోలులో గురువారం రంజాన్ వేడుకల్లో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. మత పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. పేదలకు ధానాలు చేస్తే మోక్షం లభిస్తుందని రంజాన్ సారాంశం చెబుతోంది. రంజాన్ మాసం అంతా కఠోర శ్రమతో ఉపవాస దీక్షలు చేశారు. ధర్మాన్ని కాపాడాలని అల్లాను నెలంతా ప్రార్థించారు. మీ ప్రార్థనల వల్ల రాష్ట్రానికి దేశానికి మంచి జరగాలి. అని ఆకాంక్షించారు. పార్టీ ముస్లిం మైనార్టీలకు న్యాయం చేసిందో ఆలోచన చేయాలి. టీడీపీ హయాంలో ప్రత్యేకంగా మైనార్టీ కార్పోరేషన్ ఏర్పాటు చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉర్దూను రెండవ బాషగా చేశాం. కర్నూలులో ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేసింది టీడీపీనే. 2 ఉర్దూ వర్సిటీలుంటే రెండూ టీడీపీనే ఏర్పాటు చేసింది. హైదరాబాద్లో హజ్ హౌస్ కట్టి ప్రత్యేక విమానాలు వేయించాం. కడప, విజయవాడలో హజ్ హౌస్ లు కట్టించాం. యాత్రకు వెళ్లేందుకు ఆర్థిక సాయం అందించాం. పేద ముస్లింలను ఆదుకునేందుకు రంజాన్ తోఫాతో పాటు సంక్రాంతి కానుకలు కూడా ఇచ్చాం. పెళ్లిళ్ల కోసం దుల్హన్ పథకం కింద రూ.50 వేలు చొప్పున ఇచ్చాం. దుల్హన్ పథకం కింద రూ. 1 లక్షా ఇస్తానని జగన్ అన్నారు, ఇచ్చారా? టీడీపీ అధికారంలోకి రాగానే దుల్హన్ పథకం కింద ఈసారి రూ.లక్ష చొప్పున అందిస్తాం. నా మైనార్టీలం టున్న జగన్ వారికి చేసిందేంటి? దుకాణ్ మకాణ్ వంటి వాటితో పాటు మౌజమ్, ఇమామ్ లకు దేశంలోనే మొదటి సారిగా వేతనాలిచ్చాం. నేడు ఆ వేతనాలు అందుతు న్నాయా? కడపలో హజ్హౌస్ 90 శాతం పూర్తిచేస్తే వీళ్లు 10 శాతం పూర్తిచేయలేకపోయారు. ఇదేనా వైసీపీకి మైనార్టీలపై ఉన్న ప్రేమ? విదేశీ విద్య కింద రూ.15 లక్షలు చొప్పున అందించాం. ప్రపంచంలో ఏ వర్సిటీలో చదువుతున్నా ఆర్థిక సాయం అందిం చాం. మైనార్టీలకు ఆర్థిక సాయం కోసం సబ్ ప్లాన్ తీసుకొచ్చాం. అని తెలిపారు.



**వైసీపీ పాలనలో మైనార్టీలపై దాడులు :** వైసీపీ పాలనలో మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయి. వేధింపులు తట్టుకోలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడింది. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. నిడదవోలు గ్రామానికి చెందిన మైనార్టీ వ్యక్తి మలేషియాలో చనిపోతే..ఆ డెడ్ బాడీని తీసుకురాలేని అసమర్థ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. టీడీపీ ఎన్ ఆర్ విభాగం ఆ డెడ్ బాడీని తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించింది. మైనార్టీల ఆస్తులు కొల్లగొట్టారు. రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేకుండా పోయింది. రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. రాష్ట్రం కోసమే మూడు పార్టీల పొత్తు. ఎన్డీయేతో రెండుసార్లు పొత్తు పెట్టుకున్నాం. ఏ నాడు మైనార్టీలకు అన్యాయం జరగలేదు. మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందించాం. మతం పేరుతో జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. మీ ఓట్లు కొల్లగొట్టి మీకే తీరని ద్రోహం చేశాడు. ముస్లింల 4 శాతం రిజర్వేషన్ బిల్లు సుప్రీంకోర్టులో ఉన్న సమయంలో న్యాయవాదులను పెట్టి కాపాడాం. భవిష్యత్ లోనూ కాపాడుతాం. సీఏఏ చట్టానికి పార్లమెంట్ లో మద్దతు తెలిపింది వైసీపీ కాదా? వైసీపీ పాలనలో ఒక్క మైనార్టీకైనా న్యాయం జరిగిందా? టీడీపీ అధికారంలోకి వస్తేనే ముస్లింలకు మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం పెట్టుకున్న ఎన్డీయే పొత్తును ప్రజలు ఆశీర్వదించాలని చంద్రబాబు నాయుడు అన్నారు.

## మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్

★టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ★ ఇందిరాగాంధీ స్టేడియంలో రంజాన్ పర్వదిన ప్రార్ధనలు

★ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనల్లో పాల్గొన్న శివనాథ్

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముస్లిం సోదరులందరూ అల్లాకు దగ్గరయ్యే మాసం రంజాన్ పండుగ. రంజాన్ మాసంలో నెల రోజులపాటు చేసే ఉపవాస దీక్షల వల్ల క్రమశిక్షణ తో పాటు దైవభక్తి పరిఢవిల్లుతోందని బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ఇందిరా గాంధీ స్టేడియంలో ముస్లిం ఈద్గా కమిటీ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివనాథ్ ముస్లిం సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేయడంతో పాటు ముస్లిం సోదరుల ఇంట సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అన్నారు. అల్లా అనుగ్రహం ఎల్లవేళలా ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా, టిడిపి ముస్లిం నాయకులు ఇర్ఫాన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# మైనారిటీలకు అండగా ఉంటా



విజ్యాడ్ పశ్చిమ, సూర్య బ్యూరో ప్రతినిధి : పశ్చిమ నియోజకవర్గం ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. రంజాన్ సందర్భంగా గురువారం టీడిపి సీనియర్ నాయకుడు ఎంఎస్ బేగ్ నివాసంలో ఆయన విందుకు హాజరయ్యారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు తోఫా ఇవ్వలేని స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని, ఈ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. ఐదేళ్లుగా పశ్చిమ నియోజకవర్గాన్ని వెల్లంపల్లి అభివృద్ధి చేయకపోగా అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారారని విమర్శించారు. తనతోపాటు, ఎంపీ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ ని గెలిపించాలని సుజనా చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ-బీజేపీ-జనసేన నాయకులు పాల్గొన్నారు.

**చిట్టినగర్ ఈద్గా మసీదులో ప్రార్థనలు :** ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి సుజనా చౌదరి చెప్పారు. రంజాన్ సందర్భంగా చిట్టినగర్ ఈద్గా మసీదులో విజయవాడ లోక్ సభ ఎన్డీఏ అభ్యర్థి కేశినేని శివనాథ్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మైనారిటీలకు జగన్ పాలనలో అన్యాయం జరిగిందని, మైనారిటీల సంక్షేమం కోసం చంద్రబాబు అమలు చేసిన పథకాలన్నింటినీ వైసీపీ ప్రభుత్వం రద్దుచేసి అన్యాయం చేసిందన్నారు . టీడీపీ హయాంలో లక్షల కుటుంబాలకు రంజాన్ తోఫా అందించారని, ఈ పథకాన్ని జగన్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గం ముస్లిం మైనారిటీలకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

**మైనారిటీల భద్రతపై రాజీపడం :** మైనారిటీ హక్కుల పరిరక్షణ కోసం, ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబులాంటి విజనరీ ఉన్న నాయకుడు అవసరమని కేశినేని చిన్ని అన్నారు. గత టీడీపీ హయాంలో ముస్లిం మైనారిటీలు సంతోషంగా ఉన్నారన్నారు. ముస్లింలకు రక్షణ కల్పించే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్డీఏ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం సీనియర్ నాయకులు గన్నేప్రసాద్ అన్నా, ఎమ్మెస్ బేగ్, బీజేపీ-జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను గెలిపిస్తాం

- జనసేన ఆత్మీయ సమావేశంలో సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో తెలుగుదేశం జనసేన బలపరిచిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వై సుజనా చౌదరిని, టిడిపి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ని మంచి మెజారిటీతో గెలిపిస్తామని జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ అన్నారు. విద్యాధరపురం లోని ఎన్ కన్వెన్షన్ లో జరిగిన జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ వెంటే తామంతా ఉంటామని ప్రకటించారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిన పోతిన మహేష్ వెంట జన సైనికులు ఎవరు వెళ్లలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని, బిజెపి పశ్చిమ అభ్యర్థి వై సుజనా చౌదరి మాట్లాడుతూ కూటమిలో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజెపి అందరూ ఒక తాటిమీద పనిచేసే తమను గెలిపించాలని కోరారు. మాజీ శాసన సభ్యులు జలీల్ ఖాన్, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాసుద్దీన్ (ఐజా), జనసేన నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్, కృష్ణ పెన్నా మహిళా రీజనల్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి, బీసీ నాయకులు ఠాగూర్ అజయ్ వర్మ, ఎన్నికల ప్రచార కమిటీ కార్యదర్శి తిరుపతి సురేష్, జనసేన డివిజన్ ల అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ స్థానాలకు ఎన్నికల సమన్వయకర్తల నియామకం

★అమలాపురానికి కొత్తపల్లి సుబ్బారాయుడు

★ విజయవాడకు అమ్మిశెట్టి వాసు

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అమలాపురం, విజయవాడ పార్లమెంటు స్థానాల పరిధిలో జనసేన పార్టీ తరవున ఎన్నికల సమన్వయం కోసం సమన్వయకర్తలను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారు. అమలాపురానికి మాజీ మంత్రి, సీనియర్ నాయకులు కొత్తపల్లి సుబ్బారాయుడు, విజయవాడకు అమ్మిశెట్టి వాసు సమన్వయకర్తలు గా నియమితులయ్యారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

- తూర్పు గోదావరి జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పట్ల రాష్ట్ర జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా సంతృప్తి
- కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం పరిశీలన అధికారులు, సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం
- స్వీప్ ఫోటో ప్రదర్శన తిలకించిన రామ్ మోహన్ మిశ్రా

రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ రూపొందించిన మార్గదర్శకాలు మేరకు వివిధ విభాగాల్లో నిర్వహిస్తున్న పనితీరు, రికార్డుల నిర్వహణ పట్ల రాష్ట్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా రాష్ట్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా కలక్టరేట్ లో ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత , ఎస్పి జగదీష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రామ్ మోహన్ మిశ్రా సువిధ, తదితర విభాగాల్లో నిర్వహిస్తున్న రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతికూల వార్తలు, సంఘటనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన నేపథ్యంలో అధికారులు చేపడుతున్న కార్యకలాపాల పై సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. ఆయా విభాగాల్లో పని చేస్తున్న సిబ్బంది,అధికారులతో మిశ్రా సంభాషించి రికార్డుల నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకుని వారికి ఉన్న అవగాహన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సి విజిల్, ఎన్నికల ప్రవర్తన నియమావళి కి సంబంధించి తీసుకున్న చర్యల గురించి పరిశీలకులకు కలెక్టర్ మాధవీలత వివరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడం జరిగిందని తెలిపారు. తొలుత కలెక్టరేటులో ఏర్పాటు చేసిన సువిధ సెల్ ను పరిశీలించి , నామినేషన్ల నమూనా ఫారం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ రిజిస్టర్ ను పరిశీలించారు. వివిధ అనుమతుల కోసం వచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం వివరాలు తెలుసుకున్నారు. ఏ ఏ అనుమతులు జారీ చేయడం జరుగుతుంది, అందుకు అనుగుణంగా అక్కడ ఏర్పాటు చేసిన నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం స్వీప్ కార్యక్రమం, ఓటర్ అవేర్నెస్ నేపథ్యంలో తీసుకున్న ఫొటో గ్యాలరీ, సమీకృత కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సి విజిల్, ఎమ్ సి సి, ఎక్సపెండిచర్ సెల్, సువిధ కంట్రోల్ కేంద్రం, జిల్లా స్థాయి ప్రధాన కంట్రోల్ రూం, 1890 425 2540 టోల్ ఫ్రీ, 1950 కాల్ సెంటర్, ఎన్ జి ఎస్పి సెల్, ఫిర్యాదుల పర్యవేక్షణ విభాగం, వెబ్ కాస్టింగ్, జిపిఎస్ ట్రాకింగ్, మీడియా పర్యవేక్షణ విభాగాలను పరిశీలించడం జరిగింది. మీడియాలో ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత వివరాలను తెలియజేస్తూ ప్రచారం కోసం వాహనాల అనుమతులను 48 గంటల్లో ఇస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్, ఎమ్ సి ఎం సి , కంప్లైంట్ పై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. మీడియా లో వచ్చే ప్రతికూల వార్తలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులకు వివరాలు, జిల్లా ఎన్నికల అధికారి, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఎప్పటి కప్పుడు పంపించి వివరణలు తెలుసుకోవడం, ఆ సమాచారం రాజకీయ పార్టీల కు తెలియ చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే కథనాలు, అంశాలపై తీసుకుంటున్న రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా కి సమగ్ర సమాచారం వివరించారు. ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, మాధ్యమాలలో వచ్చే రాజకీయపరమైన ప్రకటనలు, సంబంధిత అంశాలను పరిశీలించి వాటిని సంబంధిత రిటర్నింగు అధికారులకు పంపడం ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు వివరించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో వస్తున్న ఫిర్యాదుల విషయంలో తీసుకున్న చర్యల వివరాలు ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో అందచేస్తున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలిపారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీం లు, ఫ్లైయింగ్ సర్వేలెన్స్ టీం లు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబంధించి ఆయా వాహనాలకు అమర్చిన జి. పి ఎస్. విధానం ద్వారా ఆయా వాహనాలు ఎక్కడ ఉన్నది, ఆయా నిఘా బృందాల కదలికలను పరిశీలించడం జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నిర్వహణా తీరు, వెబ్ కాస్టింగ్ వివరాలను కలెక్టర్ వివరించారు. ప్రతి రోజు వివిధ నోడల్ అధికారులు నిర్వర్తించే అంశాలకు సంబంధించిన ఎన్నికల కమిషన్ కు రోజు వారీ నివేదికలు పంపే విభాగాలను , ఆయా రిజిస్టర్ల ను పరిశీలించారు. జిల్లాలో ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లను స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా కు కలెక్టర్ మాధవీలత వివరించారు. ఈ సందర్భంలో ఎస్పి పి .జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కే. దినేష్ కుమార్, అదనపు ఎస్పీ పి. అనీల్ కుమార్, డి ఆర్వో జీ. నరసింహులు ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.



నేడు ఏటుకూరు బైపాస్ లో

# మేమంతా సిద్ధం బస్సు యాత్ర



పల్నాడు జిల్లా: జననేత వైఎస్ జగన్మోహన్రెడ్డి బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మండుటెండను లెక్క చేయకుండా అభిమాన నేత చూసేందుకు రోడ్లపైకి వస్తూ గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. తమ నేతను చూసి, అయ్యా నువ్వే మళ్లీ సీఎం కావాలయ్యా అంటూ దీవెనలు అందిస్తున్నారు. బుధవారం 12వ రోజు.. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం గంటావారిపాలెం నుంచి బయలుదేరి బస్సు యాత్ర పిడుగురాళ్ల వరకు అక్కడ నుంచి ధూళిపాళ్ల వరకు దిగ్విజయంగా కొనసాగింది.

**మేమంతా సిద్ధం 13వ రోజు శుక్రవారం షెడ్యూల్ ...** మేమంతా సిద్ధం 13వ రోజు శుక్రవారం (ఏప్రిల్ 12) షెడ్యూల్ను వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం గురువారం విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఉదయం 9 గంటలకు ధూళిపాళ్ల రాత్రి బస నుంచి బయలుదేరుతారు. సత్తెనపల్లి, కోర్రపాడు, మేడికొండూరు, పేరేచర్ల జంక్షన్, నల్లపాడు మీదుగా హౌసింగ్ బోర్డు వద్దకు చేరుకుని భోజన విరామం తీసుకుంటారు. అనంతరం చుట్టుగుంట సర్కిల్, వీఐపీ రోడ్ మీదుగా సాయంత్రం 3.30 గంటలకు ఏటుకూరు బైపాస్ సభ ప్రాంగణంకు చేరుకుని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ అనంతరం తక్కెలపాడు బైపాస్, పెదకాకాని బైపాస్, వెంగళ్ రావు నగర్, నంబూరు క్రాస్ మీదుగా నంబూరు బైపాస్ దగ్గర రాత్రి బస శిబిరానికి చేరుకుంటారు.

# ఒంగోలు ఘర్షణపై ఆగ్రహం

ఘటనపై ఈసీ ఆరా

. గొడవకు కారణమైన వారిపై కఠిన చర్యలు



ఒంగోలు... ఒంగోలులో బుధవారం అర్థరాత్రి టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ ఘటనపై సీఈవో ముకేష్ కుమార్ మీనా స్పందించారు. దీనికి సంబంధించి రాత్రి నుంచి కలెక్టర్, ఎస్పీ తమతో టచ్ లో ఉన్నారని.. ఈ వివాదంపై పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో విచారణ చేపడతామని.. గొడవకు కారణమైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల వేళ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని.. చర్యలు తప్పవని అన్నారు. కాగా, ప్రకాశం జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా బుధవారం రాత్రి టీడీపీ, వైసీపీ కార్యకర్తల ఘర్షణలతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సీన్ లోకి ఎంటర్ కావడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఒంగోలులోని సమతానగర్ లో బుధవారం రాత్రి వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు కావ్యరెడ్డి ప్రచారం నిర్వహిస్తుండగా.. ఓ అపార్ట్ మెంట్ లోని మహిళలు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలకు మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు తీవ్రంగా దాడులు చేసుకోగా.. కొందరికి గాయాలయ్యాయి. రంగంలోకి దిగిన పోలీసులు ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ కు తరలించారు. అటు, ఒంగోలు టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీడీపీ కార్యకర్తపై దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం, రిమ్స్ వద్దకు బాధితులను పరామర్శించేందుకు ఇరు పార్టీల నేతలు వెళ్లగా.. అక్కడ కూడా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు నేతలను అక్కడి నుంచి పంపించేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

అందమైన కోనసీమను

# కలహాల సీమగా మార్చాలనుకున్న జగన్

జనసేన అధినేత పవన్ కల్యాణ్



అంబాజీపేట: అందమైన కోనసీమను కలహాల సీమ చేయాలని జగన్ చూస్తే.. తాము ప్రేమ సీమగా మార్చేందుకు ప్రయత్నించామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో తెదేపా అధినేత చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ఐదు కోట్ల మంది ప్రజలను కాపాడేందుకే ఎన్డీయే కూటమి ఏర్పడిందన్నారు. త్రివేణి సంగమంలా తెదేపా, భాజపా, జనసేన పనిచేస్తాయన్నారు. కొబ్బరి, వరి రైతులకు కూటమి నేతలు అండగా ఉంటారన్నారు. రైతు భరోసా కేంద్రాలు కాకినాడ మాఫియా డాన్ చేతుల్లోకి వెళ్లాయని, వాటిని రైతులకు మేలు చేసే విధంగా మారుస్తామన్నారు. కోనసీమకు కొబ్బరి అనుబంధ పరిశ్రమలు తీసుకొస్తామని ప్రకటించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని పవన్ హామీ ఇచ్చారు. ఉపాధి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పిస్తాని తెలిపారు.

# చంద్రబాబు ఎమ్మెల్యే కూడా కాలేరు

నిన్నటి దాకా వాలంటీర్లపై నీచమైన అపవాదులు వేశారన్న అంబటి

ఇప్పుడు వాలంటీర్ల జీతం రూ. 10 వేలకు పెంచుతామంటున్నారని విమర్శ



టీడీపీ అధినేత చంద్రబాబుపై ఏపీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. నిన్నటి దాకా వాలంటీర్ల వ్యవస్థను చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు తిట్టారని... వాలంటీర్లపై నీచమైన అపవాదులు వేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం వస్తే వాలంటీర్ల జీతం రూ. 10 వేలకు పెంచుతామని ఇప్పుడు చంద్రబాబు అంటున్నారని చెప్పారు. ఇది మాయ మాటలు చెప్పడం కాదా? ఇది ఎన్నికల స్టంట్ కాదా? అని ప్రశ్నించారు. వాలంటీర్ల విషయంలో జనసేనాని పవన్ కల్యాణ్ కూడా ఒక్క రోజులో నాలుక మడతేశారని ఎద్దేవా చేశారు.

ఇక పల్నాడు జిల్లాలో 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఏ పేదవాడిని అడిగినా ముఖ్యమంత్రి జగనే అని చెవుతున్నారని... చరిత్రలో నిలిచిపోయే సీఎంగా జగన్ పని చేశారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాదు కదా... ఎమ్మెల్యే కూడా కాలేరని చెప్పారు. చంద్రబాబు ప్రజా నాయకుడు కాదని అన్నారు.

## మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి : ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి భారత ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతగానో అభివృవృద్ధి చెందిందని మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నా, 22 సంవత్సరాలుగా రాజకీయంగా మీకందరికీ దగ్గరగా ఉన్నాను. హెల్త్ మినిస్టర్గా ఉన్న కాలంలో కరోనా విలయతాండవం చేస్తోంది. అప్పట్లో కరోనా పేషంట్ వద్దకు వెళ్లిన మొదటి మంత్రిని నేనే కావచ్చు. అప్పట్లో ప్రజలు అనుభవించిన వేదనను ప్రత్యక్షంగా చూసాను. మనం సాధారణంగా రాష్ట్రప్రభుత్వమే అంతా చేస్తోందనుకుంటాం. కానీ కేంద్రప్రభుత్వం తెలంగాణలో 2 లక్షల ఇళ్లను శాంక్షన్ చేసింది. కానీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. కేంద్రప్రభుత్వం నాలుగు కోట్ల ఇళ్లను కట్టించింది. అప్పట్లో కేంద్రప్రభుత్వం తెలంగాణాకు ఎంత సపోర్టు చేసిందో మంత్రిగా ఉన్న నాకు తెలుసు. దేశంలో 80 కోట్ల మందికి కరోనా సమయంలో నుండి పేదలకు మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నారు. దేశంలో పేదలకు కూడా బ్యాంకు ఎకౌంట్లు ఉండాలనే ఉద్దేశంతో ధన్ జన్ ఖాతాల ద్వారా అందరికీ ఎకౌంట్లను తెరిపించారు. పేదలకు కార్పొరేషన్ వైద్యాన్ని కూడా అందుబాటులోకి తెచ్చి ఐదులక్షల వరకూ ఆయుష్మాన్ భారత్ పథకం కింద కేటాయించారు. చనిపోతే ఇన్సూరెన్స్ పాలసీలను కూడా ఏర్పాటు చేశారు. ప్రమాద వశాత్తూ చనిపోతే 4 లక్షల రూపాయలు, సాధారణ మరణానికి 2 లక్షల రూపాయలు ఇస్తున్నారు. మన దేశంలో దేవాలయాలకు ఎంత ప్రాముఖ్యత ఇస్తారో తెలుసు. దేవాలయాలను మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా చెప్పుకుంటాం. అలాంటి దేవాలయాలను విదేశీ పాలకుల క్రూరచర్యల వల్ల దేవాలయాలను ధ్వంసం చేశారు. రామాయణ ఇతిహాసంలో శ్రీరామచంద్రుని జన్మభూమిగా చెప్పుకునే అయోధ్య దేవాలయాన్ని మొఘల్ పాలకుల కాలంలో ధ్వంసం చేశారు. అప్పటి నుండి మనకు స్వతంత్ర్యం వచ్చాక కూడా కాంగ్రెస్ పాలకులు గుడి కట్టే ధైర్యం చేయలేకపోయారు.

# గాడి తప్పితే దండన తప్పదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::వ్యాపారులు ధాన్యం కొనుగోళ్లలో రైతులకు నష్టం కలిగిస్తే సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్లో అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై తక్కువ ధరలు నిర్ణయించారన్న పత్రిక కథనాలపై 'ఎక్స్'(ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం

- రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకునేది లేదు
- సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక
- ధాన్యం కొనుగోలుపై సర్కారుది సానుకూల దృక్పథమే అంటూ ప్రకటన

స్పందించారు.

ఈ ఏడాది యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని సీఎం రేవంత్ హెచ్చరించారు. జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఘటనపై సకాలంలో స్పందించి, రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ను సీఎం అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాజాగా సాగుతున్న యాసంగి ధాన్యం కొనుగోలు విషయమ్మై ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ స్పందించారు. ఇది ఇలావుండగా, తాగు నీరు, ధాన్యం కొనుగోళ్లు, వేసవి చర్యలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ శాంతి కుమారి మరోవైవు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనగోలు కేంద్రాల్లో తాగు నీరు, ఓఆర్ఎస్ను అందుబాటులో ఉంచాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు ఉన్నాయని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి తెలిపారు. వర్షాకాలం వచ్చేంత వరకు తాగు నీటి సరఫరాను రోజూ పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదు. జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటన పై సకాలంలో స్పందించి రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై చర్యలకు ఆదేశించారు. మరోవైవు, 'మన ఊరు – మన బడి' పనులు చేపట్టేందుకు ఎన్నికల సంఘం అనుమతిచ్చిందని సీఎస్ కలెక్టర్లతో తెలిపారు. నిధులు, అనుమతులు మంజూరైనందున పాఠశాలల్లో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రజలకు, సిబ్బందికి దీనిపై అవగాహన పెంచాలని సీఎస్సూచించారు.

**విరుచుకుపడుతున్న విపక్ష**

ఇదిలా ఉండగా మరోవైవు రైతులకు గిట్టుబాటు ధరకు సంబంధించి మరియు ధాన్యం కొనుగోలు విషయమై ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఏరుకొని పెట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. ధర్నాలు ,రాస్తారోకోలు, క్షేత్రస్థాయి సందర్శన వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అధికార యంత్రాంగానికి దిశ నిర్దేశం చేశారు. ఎక్కడ లోటుపాట్లు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిప్పి కొట్టారు.

## పదేళ్లు సీఎంగా రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్‌లో గ్రూపులు లేవు
- సీఎంగా రేవంత్ పదవీ కాలంపై మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. బీఆర్ఎస్ ను పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో వీడుతున్నారు. బీజేపీ పట్టు పెంచుకొనే ప్రయత్నం చేస్తోంది. ఇటు రేవంతడ్డి 14 సీట్లలో గెలువు లక్ష్యంగా వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో రేవంత్ ముఖ్యమంత్రిగా కొనసాగటం పైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం కీలక వ్యాఖ్యలు చేసారు.అయిదేళ్లే కాదు మరో పదేళ్లు రేవంత్ రెడ్డి సీఎంగా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్లో ఏక్నాథ్ షిండేలు లేరని స్పష్టం చేశారు. తమ పార్టీలో గ్రూవులు లేవని అన్నారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తున్నామని చెప్పారు. ఏక్నాథ్ షిండేలను సృష్టించిందే బీజేపీ పార్టీ అని మండిపడ్డారు. కుల, మతాల మధ్య బీజేపీ చిచ్చు పెట్టాలని చూస్తుందని విమర్శించారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదువులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్చాట్లు బంద్ చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో మహేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు. దళితున్ని ప్రతిపక్ష నేతగా సహించని పార్టీ బీఆర్ఎస్ అని దుయ్యబటారు. ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో తెలీదన్న హరీర్రావు మాటల్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్లో అయిదు గ్రూవులు ఉన్నాయని బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అనడం తప్పని అన్నారు. 'ప్రతిసారి మహేశ్వర్ రెడ్డి నా పేరు ప్రస్తావన తీసుకొస్తున్నారన్నారు. బండి సంజయ్ను దింపి కిషన్ రెడ్డిని ఎందుకు సీట్లో కూర్చోబెట్టారో మహేశ్వర్ రెడ్డికి తెలుసా అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

## కాంగ్రెస్ గెలిస్తే మతకల్లోలాలు, కర్ఫ్యూలే ఉంటాయి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కనుక దేశవ్యాప్తంగా మతకల్లోలాలు, కర్ఫ్యూలే ఉంటాయని కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని వర్గాల ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు... ఇలా అందరినీ బెదిరించి ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. గురువారం ఆయన సికింద్రాబాద్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ నుంచి ఢిల్లీకి వందల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అన్నారు. అలాంటి కాంగ్రెస్ తెలంగాణలో తెచ్చిన మార్పు ఇదేనా? అని నిలదీశారు. ఇండియా కూటమిలో ఐకమత్యం లేదన్నారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే మూడు నెలలకు ఓ ప్రధానమంత్రి మారడం ఖాయమని ఎద్దేవా చేశారు. కలగూర గంపతో కూడిన పార్టీలు అధికారంలోకి వస్తే దేశ ఆర్థిక వ్యవస్థ, దేశ భవిష్యత్తు దెబ్బతింటాయని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరోసారి మోదీ నాయకత్వంలో బీజేపీ గెలవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయో చెప్పాలన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే మరోసారి కుటుంబ పాలన వస్తుందన్నారు.

# నాటి మంత్రుల మెడకు ఫోన్ టాపింగ్ ఉచ్చు

- ముమ్మరంగా సాగుతున్న దర్యాప్తు
- త్వరలో రాజకీయ నాయకుల ప్రమేయంపై కీలక ప్రకటన చేసే అవకాశం
- విభిన్న కోణాల్లో కొనసాగుతున్న దర్యాప్తు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::తెలంగాణ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తీగ లాగితే డొంకంతా కదులుతుంది. ఈ కేసులో ఇప్పటికే పోలీసుల అదువులో ఉన్న వారిని దర్యాప్తు చేస్తున్న క్రమంలో అనేక షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిందని, ఇప్పటివరకు 7 చోట్ల వార్ రూమ్ లను ఏర్పాటు చేసి ట్యాపింగ్ కు పాల్పడినట్టు గుర్తించారు.

దీని ద్వారా రాజకీయ ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేయడమే కాకుండా, బడా పారిశ్రామికవేత్తలను, వ్యాపార వర్గాలను కూడా టార్గెట్ చేసి, బెదిరింవులకు పాల్పడినట్టు, కోట్లాది రూపాయలు వసూలు చేసినట్టు వెలుగులోకి వచ్చింది. ఇక ఈ కేసులో రాష్ట్రవ్యాప్తంగా వార్ రూమ్ లను ఏర్పాటుచేసిన జిల్లాలలో పోలీసుల పాత్ర పైన కూడా దర్యాప్తు కొనసాగుతుంది.

తెలంగాణ రాష్ట్రాన్ని షేక్ చేస్తున్న ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన మంత్రుల పాత్ర కూడా ఉందన్నది చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వానికి ఇదంతా తెలిసే జరిగిందన్న ఆరోపణలు కూడా వెల్లువగా మారాయి. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసు, మునుగోడు ఉపఎన్నికల సమయంలో ఎమ్మెల్యేలకు ఎర అంశం, అంతేకాదు గత ఎన్నికల్లో పట్టుబడిన ప్రతిపక్ష పార్టీల డబ్బులు కూడా ఫోన్ ట్యాపింగ్ తోనే దొరికినట్టు తెలుస్తుంది.

ఇదిలా ఉంటే ఇదే సమయంలో ఈ వ్యవహారంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తొలిసారిగా స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పారదర్శకంగా కొనసాగుతోందని ఆయన తెలిపారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇక రాజకీయ నాయకులకు నోటీసులు ఇచ్చే విషయంపై కూడా త్వరలోనే విషయాన్ని వెల్లడిస్తామని సిపి కొత్తకోట శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే గత




నెలరోజులుగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకంగా పనిచేసిన ప్రభాకర్ రావు, మాజీ డిఎస్పీ ప్రణీత్ రావు, రాధా కిషన్ రావు లతో పాటు మరికొందరు పోలీసులపై దర్యాప్తు కొనసాగుతుంది.

# దమ్మున్న నాయకుడు కేసీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: మహాత్మ జ్యోతిబా వూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్ లో జ్యోతిబా వూలే జయంతి వేడుకలను నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహాత్మ జ్యోతిబా వూలే ఎంచుకున్న మార్గం, ఆయన చేసిన బోధనలు అందరికీ ఆచరణీయమని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

ఆ బాధ్యత ప్రభుత్వాలపై ఉంది సమాజంలోని అన్ని వర్గాల వారు జ్యోతిబావూలే వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలని కేటీఆర్ పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందని

- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ భవన్‌లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

కేటీఆర్ వ్యాఖ్యానించారు. మనం ఏ కులంలో వుట్టినా, ఏ మతంలో వుట్టినా ఉపాధి కల్పన విషయంలో అందరం సమానమేనని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు.

**దళిత బంధు, బిసి బందు పథకాలతో రిస్క్ తీసుకున్న కేసీఆర్**

ఇదే సమయంలో రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తూ బాధ్యతను నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఇక్కడ రాష్ట్రంలో దళిత బంధు, బిసి బందు వంటి పథకాలను ప్రవేశపెట్టి కెసిఆర్ ఎంతో రిస్క్ తీసుకున్న దమ్మున్న నాయకుడని, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎవరికీ భయపడకుండా కీలక నిర్ణయాలు తీసుకున్నారని కేటీఆర్ అన్నారు.

బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్

అసెంబ్లీలో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్లో ఐదు రిజర్వేషన్ సీట్లు పోతే మిగతా 12 సీట్లలోనూ 50 శాతం కంటే ఎక్కువ బడుగు బలహీన వర్గాలకే అవకాశం కల్పించారని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు.

**కాంగ్రెస్ వెంటనే ఆ పనులు చెయ్యాలి**

ఎన్నికల ముందు బీసీల ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ఇచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారని తక్షణం ఆ పని చేయాలన్నారు. రానున్న బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయలు బీసీలకు కేటాయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి బాగా పని చేస్తున్నారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు కితాబునిచ్చారు. ఆయన బాగా పని చేస్తున్నారన్నట్లు చెప్పారు. గురువారం ఏబీఎన్ ఛానల్తో మాట్లాడుతూ తాను సీఎంకు మద్దతుగా ఉండటం కొందరికి నచ్చడం లేదన్నారు. కానీ ఆయన బాగా పని చేస్తున్నాడు కాబట్టే మద్దతును ఇస్తున్నానని తెలిపారు. తనకు పార్టీ అధిష్ఠానం ఖమ్మం లోక్ సభ టిక్కెట్ ఇస్తే తన కోసం పని చేస్తానని రేవంత్ రెడ్డి చెబుతున్నారని పేర్కొన్నారు. తనది కాంగ్రెస్ పార్టీ రక్తమని, ఖమ్మం ఎంపీ టికెట్ కోసం కాంగ్రెస్ అధిష్ఠానాన్ని అడిగినట్లు చెప్పారు. తనకు టికెట్ ఇవ్వకపోయినా తాను తిరుగుబాటు చేయబోనన్నారు. 2019లో ఖమ్మం నుంచి పోటీకి ప్రయత్నించినట్లు చెప్పారు. ఖమ్మం నుంచి పోటీ చేయడం కోసం అక్కడ గ్రౌండ్ వర్క్ కూడా చేసినట్లు చెప్పారు. తనకు ఖమ్మం టిక్కెట్ ఇస్తే గెలిచినట్లేనని ధీమా వ్యక్తం చేశారు.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తనను ఖమ్మంలో పోటీ చేయమని మొదట చెప్పి ఇప్పుడు తన భార్యకు టిక్కెట్ కావాలని అడుగుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అధిష్ఠానం ఎవరికి టిక్కెట్ ఇస్తే వారికి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# సర్కారు కసరత్తు

- వాలంటీర్ల నియామకంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకేతాలు
- పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే 36వేల మంది నియామకం?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: ఎన్నికల వేళ తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఏపీలో అసెంబ్లీ సమరం ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. అటు తెలంగాణలో సీఎం ,పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డికి మెజార్టీ సీట్లు సాధించటం సమర్ధతకు పరీక్షగా నిలుస్తోంది. ఈ సమయంలో ఏపీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు తెలంగాణ పైన ప్రభావం చూవుతున్నాయి. తాజాగా రేవంత్ రెడ్డి తెలంగాణలోనూ ఏపీ సీఎం జగన్ ఫార్ములా అమలుకు సిద్ధమయ్యారు.వాలంటీర్ల వ్యవస్థ ఏపీలో వాలంటీర్ల వ్యవస్థ ఎన్నికల ప్రచారంలో కీలకంగా మారింది. ఎన్నికల సంఘం వాలంటీర్లను పెన్షన్ల పంపిణీ నుంచి తప్పించటంతో రాజకీయ దుమారం చెలరేగింది. వాలంటీర్లకు సంబంధించి సీఎం జగన్ ,టీడీపీ అధినేత చంద్రబాబు హామీలు గుప్పిస్తున్నారు. ప్రజలకు చేరువ అయిన వాలంటీర్లను ఓట్ల ద్వారా సొమ్ము చేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో, ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి వాలంటీర్ వ్యవస్థను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా అవుతున్నట్లు తెలుస్తుంది. పార్లమెంటు ఎన్నికల తర్వాత దాదావు 36,000 మంది వాలంటీర్లను నియమించబోతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి తాజాగా సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలతో తన ప్రణాళికలను పంచుకున్నట్లు తెలుస్తోంది.

వాలంటీర్ల నియామకంలో ఏపీ తరహాలో కాకుండా కొంత మార్పుతో అమలు చేయాలని భావిస్తున్నారు. వీరిని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలను ప్రచారం చేయడమే కాకుండా లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లు, ఇతర సంక్షేమ ప్రయోజనాలను పంపిణీ చేయడం వంటి బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ వాలంటీర్లకు గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లించనుంది. లోక్సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ సన్నద్ధతపై చర్చించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ లో ఎన్నికల వ్యూహాల గురించి చర్చించారు. వాలంటీర్ల విషయం కూడా ఈ భేటీలో చర్చకు వచ్చినట్టు సమాచారం.

భువనగిరి నుంచి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి ఈ టిక్కెట్టును బలంగా ఆశించారు, అయితే ముఖ్యమంత్రికి సన్నిహితుడైన కిరణ్ కుమార్ రెడ్డికి టిక్కెట్



ఇచ్చారు. ఈ సమయంలో రేవంత్ కీలక ప్రతిపాదన చేసారు. ప్రతిభావంతులైన పార్టీ కార్యకర్తలను గుర్తించి, వారికి వాలంటీర్ ఉద్యోగాన్ని అప్పగించడం ద్వారా, ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృవృద్ధి కార్యక్రమాలను అట్టడుగు స్థాయికి సులభంగా చేరవేయవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయిందని తెలుస్తోంది. సామాజిక భద్రతా పింఛన్లు మరియు ప్రజలకు వచ్చే ఇతర ప్రయోజనాలను పంపిణీ చేయడానికి వీలుగా వీరి సేవలను వినియోగించుకొనే విధంగా పూర్తి స్థాయిలో విధి విధానాలు – కార్యాచరణ సిద్ధం చేయాలని డిసైడ్ అయినట్లు సమాచారం.

## కాంగ్రెస్ అంటేనే అవినీతి పార్టీ

- రేవంత్ రెడ్డి రేట్ ఎవరు ఫిక్స్ చేస్తున్నారో తెలియదు
- రేవంతూ, అంటే నా వంతు ఏంటి? అని అంటున్నాడని విమర్శ
- పాలనను గాలికి వదిలేసి వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపాటు
- కానీ రాష్ట్రమంతా సెటిల్‌మెంట్లు
- బీజేఎల్‌పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేటెంత రెడ్డి రేట్ ఎవరు ఫిక్స్ చేస్తున్నారో తెలియదు... కానీ ఎక్కడ పడితే అక్కడ ఈ రాష్ట్రంలో సెటిల్మెంట్లు జరుగుతున్నాయని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ రేవంతూ, అంటే నా వంతు ఏంటి? అని అంటున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి దగ్గరకి పోయినవాళ్లు నీ వంతుకు రేటెంత రెడ్డి అని అడుగుతున్నారన్నారు. రేటెంత రెడ్డి రేట్ ఎవరు ఫిక్స్ చేస్తున్నారో తెలియదన్నారు. రాష్ట్రంలో ప్రతిచోట సెటిల్మెంట్లు జరుగుతున్నాయని ఆరోపించారు. పాలనను గాలికి వదిలేసి వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడానికి కొత్తగా 'బీ' ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే తెలంగాణలో 'ఆర్' ట్యాక్స్ అమల్లో ఉందని ఇప్పుడు ఓ మంత్రి 'బీ' ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్ల నుంచి బిల్లుల్లో 8 నుంచి 9 శాతం కమీషన్గా తీసుకుంటున్నారన్నారు. ఈ విషయాన్ని కొందరు కాంట్రాక్టర్లు తమతో చెప్పారని వెల్లడించారు. 'బీ' ట్యాక్స్ అంటే భట్టి ట్యాక్స్ కాదని ఏ ట్యాక్సో తనకు మాత్రం తెలియదన్నారు. కానీ ఈ ట్యాక్స్ మాత్రం కొత్తగా వచ్చిందన్నారు. మంత్రులపై ముఖ్యమంత్రికి ఎంత పట్టు ఉందో తనకు అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.

# ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా పూలే జయంతి వేడుకలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: గురువారం ఎన్టిఆర్ భవన్లో మహాత్మా జ్యోతిరావు వూలే జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి సతీష్ అధ్యక్షత వహించారు. జ్యోతిరావు వూలే చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు వుష్పాలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ... వూలే గారు విద్య కోసం పోరాటం చేశారని అన్నారు. తనను పాఠశాలకు రానీయకుండా బహిష్కరించగా తన తండ్రిని ఒప్పించి స్కూలుకు వెళ్లి చదువుకున్నారని అన్నారు. సరస్వతి వుత్రులు అని పిలువబడే బ్రాహ్మణులకన్నా గొప్పగా జ్యోతిరావు వూలే చదువుకున్నారు. వితంతువులకు గుండు కొట్టడం వంటి సామాజిక రుగ్మతలను జ్యోతిరావువూలే ఆనాడే వ్యతిరేకించి విప్లవకారునిగా పేరొందారని అన్నారు.రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి, సూర్యదేవర లత మాట్లాడుతూ.. బాల్య వివాహాలను వూలే వ్యతిరేకించారు. వితంతువుల సమస్యలపై పోరాడారని అన్నారు. ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని ఎంతో కృషి చేశారు. జ్యోతిరావు వూలే స్ఫూర్తితోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చదువుకున్నారని అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు వూలే ఒక ఆశాజ్యోతి. ప్రతి కులానికి జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని అప్పటి బ్రిటీష్ ప్రభుత్వానికి వూలే ఆనాడే ప్రతిపాదించారని అన్నారు. బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి సతీష్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని వూనె సమీపంలో ఒక కుగ్రామంలో సామాన్యునిగా జన్మించిన జ్యోతిరావు వూలే సామాజిక సమస్యలపై పోరాటం చేశారని అన్నారు. మహాత్మాగాంధీ చేతనే మహాత్ముడని ప్రశంసలు అందుకున్న మహనీయుడు జ్యోతిరావువూలే. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేశారు. జ్యోతిరావు వూలే ఆశయాలకు అనుగుణంగా ఎన్టిఆర్ బడుగు, బలహీన వర్గాలకు, చదువుకున్న యువతకు రాజకీయ అవకాశాలను కల్పించి ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేశారని అన్నారు. దీనిని చంద్రబాబు గారు కొనసాగిస్తున్నారని అన్నారు. జ్యోతిరావు వూలే ఆశయాల సాధన కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేసిందని, ఇక ముందు ఈ కృషి కొనసాగిస్తూ ముందుకెళ్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోలంపల్లి అశోక్, ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు టి.హరికృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడెపు రాఘవులు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎబిఆర్ మోహన్రావు, టీడీపీ నాయకులు బాలకృష్ణ తదితరలు పాల్గొన్నారు.

సూర్య
సంపాదకీయం
editpage@suryaa.com
విజయవాడ
శుక్రవారం
12 ఏప్రిల్ 2024


సరిగ్గా ఆరు నెలల క్రితం గాజాలో జరిగిన అత్యంత రక్తపాత యుద్ధం మానవాళిని అతలాకుతలం చేసింది. అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయెలుపై దాడి చేసి 1200 మందిని చంపి 250 మందికి పైగా బందీలను పట్టుకుని నేటికి ఆరు నెలలు. గాజాలో ఇప్పటికీ 130 మంది బందీలుగా ఉన్నారని, కనీసం 34 మందిచనిపోయారని ఇజ్రాయెల్ తెలిపింది. యుద్ధ ప్రారంభం నుండి గాజాలో ఇజ్రాయెల్ సైన్యం కనీసం 33,137 మంది పాలస్తీనియన్లను పొట్టన పెట్టుకుంది. సుమారు 75,815 మంది (ప్రతి 100 మందిలో నలుగురు) గాయపడ్డారు. ఇందులో 70 శాతం మహిళలు పిల్లలు. 1.7 మిలియన్ల మంది నిరాశ్రయు లయ్యారు. ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది ప్రజలు తమ ఇళ్లను కోల్పోయారు.

గాజాలో క్లిష్టమైన మౌలిక సదుపాయాలకు వాటిల్లిన నష్టం విలువ సుమారు 18.5 బిలియన్ల అమెరికన్ డాలర్లు. ఇది 2022లో వెస్ట్ బ్యాంక్, గాజా సంయుక్త జి.డి.పిలో 97 శాతానికి సమానం. గాజాలోని మొత్తం ఇళ్లలో 62 శాతం దెబ్బతిన్నాయి. ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది నిరాశ్రులయ్యారు. భవనాల నష్టం ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. 72 శాతం గృహాలు,19 శాతం మౌలిక సదుపాయాల భవనాలు, 9 శాతం వాణిజ్య పారిశ్రామిక భవనాలకు నష్టం వాటిల్లింది. కూలిపోయిన భవనాలు శిథిలాల కింద ఇంకా వేలాది

## గాజా నరమేధానికి అర్ధ సంవత్సరం

మంది చనిపోయినట్లు భావిస్తున్నారు. విధ్వంసం నేపథ్యంలో ఏర్పడిన 26 మిలియన్ టన్నుల శిథిలాలు తొలగించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. అభమూ శుభమూ ఎరుగని కనీసం 17,000 మంది పాలస్తీనా పిల్లలు ప్రస్తుతం గాజాలో వారి తల్లిదండ్రులకు దూరంగా ఉన్నారని, ప్రతి పది పాఠశాలల్లో ఎనిమిది దెబ్బతిన్నాయని, దాదాపు 6,25,000 మంది విద్యార్థులకు విద్య అందుబాటులో లేదని, ఉత్తర గాజాలో రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ముగ్గురు పిల్లలలో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని యునిసెఫ్, ఈ వారంలో గాజాలో దాదాపు 1,000 మంది పిల్లలు ఒకటి లేదా రెండు కాళ్లను కోల్పోయారని పాలస్తీనా రెడ్ క్రెసెంట్ సొసైటీ, 13,800 కంటే ఎక్కువ మంది పిల్లలు చంపబడ్డారని సేవ్ ద చిల్డ్రన్,13,800 కంటే ఎక్కువ మంది పిల్లలు చంపబడ్డారని సేవ్ ద చిల్డ్రన్ తెలిపాయి.

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా కరువును అనుభవిస్తున్న వారిలో 80 శాతం మంది గాజాలోనే ఉన్నారు. గాజాలో సగానికి పైగా ప్రాంతం కరువు అంచున ఉంది.నీరు, ఇంధనం తగినంత అందుబాటులో లేదు. గాజాలో చిక్కుకున్న దాదాపు 2.3 మిలియన్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు, మే నెల నాటికి గాజాలోని వివిధ ప్రాంతాల్లో కరువు ఏర్పడుతుందని యుయన్ పేర్కొంది.

84 శాతం ఆరోగ్య సౌకర్యాల భవనాలు ధ్వంసమవ్వడమో దెబ్బతినడమే జరిగాయి. దీని కారణాన్న మందులు, అంబులెన్స్లు, ప్రాథమిక ప్రాణాలను రక్షించే చికిత్సలు,నీరు విద్యుత్ అందుబాటులో లేవు. విద్యావ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. పిల్లలందరూ బడి మానేశారు. చాలా పాఠశాల భవనాలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులకు ఆశ్రయంగా ఉపయోగించబడుతున్నాయి. ఉత్తర గాజా అత్యంత ఘోరంగా దెబ్బతింది. ఉత్తర గాజాలో నిర్జలీకరణం పోషకాహార లోపం కారణంగా చిన్నపిల్లలు మరణించారు. ఇజ్రాయెల్ ఇప్పటికీ అనేక మానవతా కార్యకలాపాలను అడ్డుకుంటుంది. గత వారం ఇజ్రాయెల్ దళాలు 2.3 కి.మీ విస్తీర్ణంలో కార్ల కాన్వాయ్పై మూడు వరుస దాడులలో ఏడుగురు విదేశీ సహాయ కార్మికులను ఉద్దేశపూర్వకంగా చంపాయి. కొన్ని సహాయ సంస్థలను సేవలను నిలిపి వేయమని ప్రేరేపించాయి. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్లో నష్టం చాలా విస్తృతంగా ఉంది. ఇక్కడ ఇజ్రాయెల్ నేల వైమానిక దాడులు వేలాది గృహాలు, మౌలిక సదుపాయాలను నాశనం చేశాయి. ఆసుపత్రులపై అంతర్జాతీయ చట్టంలో రక్షణ ఉన్నప్పటికీ వాటిపై దాడులు జరుగుతున్నాయి. 36 ఆసుపత్రులలో 10 మాత్రమే పాక్షికంగా పని చేస్తున్నాయి.గాజాలో అతిపెద్దదైన అల్ షిఫా హాస్పిటల్పై దాడులు కారణంగా 400 మంది చనిపోయారు. ఔషధాల తీవ్ర కొరత వలన అనేక ఆపరేషన్లు, అవయవాల తొలగింపు మత్తుమందు లేకుండా చేస్తున్నారు. గాజాలోని పౌరులకు ప్రాథమిక సేవలు అవసరమైన మానవతా సహాయం అందేలా చూడాలని జనవరిలో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికీ ఇజ్రాయెల్ పదేపదే ఆహారంతో సహా సహాయ సామాగ్రి పంపిణీని నిరోధిస్తుంది. విద్యుత్ నెట్వర్క్లు, సౌర ఉత్పత్తి వ్యవస్థలపై యుద్ధ ప్రభావం ఉంది. 92 శాతం రోడ్లు ధ్వంసమై దెబ్బతిన్నాయి. కమ్యూనికేషన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ తీవ్రంగా దెబ్బతినడంతో, ప్రజలకు ప్రాథమిక మానవతా సహాయం అందించడం చాలా కష్టంగా మారింది.

# మేనిఫెస్టో ప్రకటనలు వాయిదాల మీద వాయిదాలు

■ మినీ మేనిఫెస్టోతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తున్న టీడీపీ ■ రుణమాఫీ పేరుతో వైసీపీ లీకులు - మేనిఫెస్టో ప్రకటన ఆలస్యం ■ ఇప్పుడు రిలీజ్ చేసినా ప్రజల్లోకి చర్చ జరగడం కష్టమే ■ ఎన్నికలు అంటే.. ఉచిత పథకాల క్రియేటివిటీ చూపించడమా? ■ 'భవిష్యత్కు గ్యారెంటీ' పేరుతో టిడిపి సూపర్ సిక్స్ అంటూ తొలిదశ మేనిఫెస్టో ■ నవరత్నాలకు తోడు మరిన్ని హామీలుంటాయంటున్న వైసిపి

బి.వి.రమణ
94407 40015

ఏపీలో ఎన్నికల హడావిడి ఊపందుకుంది. ఇటీవలే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో నేతలంతా ప్రచారానికి సిద్ధమవు తున్నారు. మరో పక్క, సీటు దక్కని అసమ్మతి, వారిని బుజ్జగించేందుకు అధిష్టానం పడుతున్న తిప్పలు వెరసి ఏపీ రాజకీయం రసవత్తరంగా మారింది. అసలు ఎన్నికలు అంటే రాజకీయ పార్టీలు ఖచ్చితంగా మేనిపెస్టోలు విడుదల చేస్తాయి. ఇటీవలి కాలంలో నియోజకవర్గ స్థాయి మేనిఫెస్టోలు కూడా అభ్యర్థులు విడుదల చేస్తున్నారు. అలాంటిది రాష్ట్ర స్థాయి మేనిఫెస్టో అంటే ఇంకా ఎన్నో అంచనాలు ఉంటాయి. పైగా ఎన్నికలు అంటే.. ఉచిత పథకాల క్రియేటివిటీ చూపించడం అన్నట్లుగా మారిపోవడంతో.. ప్రజలు కూడా ఎవరు ఏ హామీలు ఇస్తారన్నదానిపై ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. ఏపీలో రెండు ప్రధాన పార్టీలు ఇంత వరకూ మేనిఫెస్టోను విడుదల చేయలేదు. ఎన్డీఏ కూటమి ఉమ్మడి మేనిఫెస్టోపై కసరత్తు చేస్తోంది. వైసీపీ కూడా అదే పని చేస్తోంది. కానీ ఎప్పుడు ప్రకటిస్తారో స్పష్టత లేకుండా పోయింది.

ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల మేనిఫెస్టో విడుదలపై ప్రధాన పార్టీలు వాయిదాల పర్వం కొనసాగిస్తున్నాయి. రేపోమాపు అంటున్నాయే తప్ప ఎప్పుడు విడుదల చేస్తాయో చెప్పడం లేదు. ఎవరు ముందు ప్రకటిస్తే వారినిచూసి కాపీ కొట్టే ఆలోచనలో ఇరు పార్టీలు ఉన్నాయన్న ట్లుగా సాగదీసుకుంటున్నారు. 2019 ఎన్నికల సమయంలోనూ టీడీపీ, వైసీపీ ఎన్నికలకు ఐదు రోజులు ముందు ఒకే రోజు మేనిఫెస్టోను ప్రకటించాయి. ఏప్రిల్ 6వ తేదీ ఉగాది రోజు ఆయా పార్టీల అధినేతలు చంద్రబాబు, జగన్ విడుదల చేశారు. అప్పటి వరకు రూ.2 వేలుగా ఉన్న సామాజిక పింఛన్ను రూ.3 వేలకు పెంచుతామని హామీ ఇచ్చాయి. వీటితో పాటు ప్రతి యేటా ఉద్యోగాల భర్తీ, రైతులకు వడ్డీ లేని రుణాలు, వ్యవసాయానికి పగటి పూట ఉచిత విద్యుత్, ధరల స్థిరీకరణ నిధి వంటి హామీలను రెండు పార్టీలూ ఇచ్చాయి. ఆ ఎన్నికల్లో వైసీపీకి ఘన విజయం లభించింది. అప్పటిదాకా టీడీపీ అధికారంలో ఉండంతో...ఆ పార్టీ ఇచ్చిన హామీలపై పెద్దగా చర్చ జరగలేదు.

ప్రస్తుతం మేనిఫెస్టో అంశంపై ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ ముందుందని చెప్పుకోవచ్చు. 'భవిష్యత్కు గ్యారెంటీ' పేరుతో సూపర్ సిక్స్ పథకాలతో తొలిదశ మేనిఫెస్టోను ఆ పార్టీ విడుదల చేసింది. రాజమండ్రిలో నిర్వహించిన ఆ పార్టీ మహానాడులో సూపర్ సిక్స్ ను చంద్రబాబు ప్రకటించారు. 'తల్లికి వందనం' ప్రస్తుతం అమలు చేస్తున్న అమ్మ ఒడి పథకానికి, శ్రీనిధి పథకం వైఎస్ఆర్ చేయూతకు కాపీ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతకుముందు పూర్తిస్థాయి మేనిఫెస్టోను దసరాకు విడుదల చేస్తామని చంద్రబాబు వెల్లడించినప్పటికీ ఆ సమయానికి 'స్కిల్' కేసులో ఆయన అరెస్టయ్యారు. తర్వాత జనసేనతో కలిసి సంక్రాంతి నాటికి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తాయని ప్రకటించినా విడుదల చేయలేదు. మరలా ఈ రెండు పార్టీలతో బిజెపి జతకలిసింది. మార్చి 17న చిలకలూరిపేటలో జరిగిన టిడిపి - జనసేన - బీజేపీ కూటమి సభకు ముఖ్యఅతిథిగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ హాజరయ్యారు. అయితే మేనిఫెస్టో ప్రస్తావన తీసుకు రాలేదు. ఉమ్మడి మేనిఫెస్టో విడుదల కూడా ఆలస్యంఅవుతుంది. ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనతో పాటు ఉమ్మడి మేనిఫెస్టో విడుదలకూడా ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటివరకూటీడీపీ-జనసేన కలిసిమేనిఫెస్టోను రూపొందించాయి. కాగా ఈ నెలాఖరులోగా ఉమ్మడిమేనిఫెస్టో కూడా విడుదలయ్యే అవకాశం ఉందంటున్నారు

అధికార వైసీపీ మ్యానిఫెస్టో ప్రకటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మేనిఫెస్టో ప్రకటన ఇప్పుడు, అప్పుడు అంటూ వైసీపీ ఊరిస్తున్న నేపథ్యంలో అందరిలో ఉత్కంఠ నెలకొంది. చివరి సిద్ధం సభలో జగన్ మేనిఫెస్టో ప్రకటిస్తారని ఆ పార్టీ నేతలు చెప్పారు. ప్రకటించలేదు. తర్వాత ఉగాదికి ప్రకటిస్తారన్నారు. కానీ మేనిఫెస్టో ఊసు లేదు. అయితే రుణమాఫీ హామీ ఉంటుందన్న లీకులు మాత్రం వచ్చాయి. పాత మేనిఫెస్టోలో వరత్నాలు ఉన్నాయో వాటితో పాటు కొత్త పథకాలను మేనిఫెస్టోలో చేర్చాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ.. చాలా కీలకమైన రైతులు, మహిళలు.. వీరికి ఉపయోగపడే విధంగా కొత్త స్కీమ్ లను మ్యానిఫెస్టోలో చేర్చాలని సీఎం జగన్ యోచిస్తున్నారని వైసీపీ వర్గాలు లీకులు ఇచ్చాయి. మేనిఫెస్టోలో ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలతో పాటు పింఛన్ల పెంపు, డ్వాక్రా రుణాల మాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం




వంటి ప్రజాకర్షక పథకాలు ఉంటాయని తెలుస్తోంది. 2019 ఎన్నికల నాటికి ఇచ్చిన హామీల్లో దాదాపు 95శాతం అమలు చేశామని ఆ పార్టీ చెబుతోంది. కనీసం పదిశాతం కూడా అమలు చేయలేదని విపక్షాలంటున్నాయి. సాధారణంగా అధికార పార్టీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం చాలా కష్టం .

2019 ఎన్నికలకు సుమారు ఏడాదిన్నర ముందే నవరత్నాలు పేరుతో వైసిపి కొన్ని హామీలను ప్రకటించింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆ పార్టీ మేనిఫెస్టో విడుదలలో వెనుకబడింది. ఇప్పుడు సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ ఆకర్షణీయ పథకాలతో ప్రచారంలో ముందుంది. పూర్తి స్థాయి మేనిఫెస్టోలు రిలీజ్ చేసినా వాటిలోని అంశాలపై పెద్దగా ప్రజల్లో చర్చ జరగకపోవచ్చు. ఇప్పటికే ప్రచారంలో ఉన్న సూపర్ సిక్స్ హామీలే ఓటర్లను ఎక్కువగా ప్రభావితం చేసే అవకాశం ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

**పార్టీలు మేనిఫెస్టోలు ఎలా తయారు చేస్తారు?**

సాధారణ భాషలో అర్థం చేసుకుంటే, మ్యానిఫెస్టో అనేది ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలు జారీ చేసే పత్రం. దీని ద్వారా రాజకీయ పార్టీలు అధికారంలోకి వస్తే ఏం చేస్తాయో చెబుతాయి. ప్రభుత్వాన్ని ఎలా నడపాలి? ప్రజా ప్రయోజనం ఎంత? ఈ విధంగా, మేనిఫెస్టోలో హామీలు ఉంటాయి. వాటి ద్వారానే అన్ని పార్టీలు ఓట్లు కోరుతున్నాయి. అయితే అవి ఎంత వరకు పూర్తి చేశాయన్నది వేరే విషయం. దీన్ని సిద్ధం చేసేందుకు రాజకీయ పార్టీలు పెద్ద బృందాన్ని ఏర్పాటు చేశాయి. పార్టీ విధానం, సమస్యలు, దేశ అవసరాలు, ఇతర పార్టీల బలహీనతలను అర్థం చేసుకునేందుకు ఈ టీం పనిచేస్తోంది. వీటన్నింటిపై నిఘా ఉంచి, ఓటర్లను ప్రలోభపెట్టి, ప్రతిపక్ష పార్టీలను ముంచెత్తేటువంటి ప్రకటనల ప్యాకేజీని సిద్ధం చేస్తుంది. ఇందులో ఏయే అంశాలను చేర్చాలనే దానిపై పార్టీల్లో పలు దఫాలుగా సమావేశాలు జరుగుతున్నాయి. అధికారుల అంగీకారం తర్వాత వీటిని జారీ చేస్తారు.

# సీమ కూటమిలో నివురుగప్పిన నిప్పులా అసమ్మతి

■ దశాబ్ధాల తరబడి పార్టీ జండా మోస్తూ టికెట్ లేని వైనం ■ ప్రకటించిన అభ్యర్థులపై కేడర్లో నిరసన సెగలు ■ బుజ్జగింపులు ఎన్ని చేసినా వెరవని పార్టీలలో అసమ్మతి నేతలు ■ స్వతంత్రులుగా బరిలోకి దిగేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న కొందరు ■ పార్టీలకు రాజీనామాలు చేసి అధికార వైసిపిలో చేరిపోతున్న ఇంకొందరు ■ ఇలా అయితే జగన్ మోహన్ రెడ్డి కంచుకోటను బద్దలు కొట్టడం సాధ్యమా?

కైలసాని శివప్రసాద్
9440203999

రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలలో ఉన్న 52 శాసనసభా స్థానాలలో 2019 ఎన్నికల్లో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ 49 స్థానాలలో విజయం సాధించగా తెలుగుదేశం పార్టీ కేవలం మూడు స్థానాలలో మాత్రం గెలుపొందింది. ఈ ఫలితాల ప్రామాణికంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రాయలసీమ కంచుకోటగా భావించే పరిస్తితి ఏర్పడింది. జగన్ మోహన్ రెడ్డి కంచుకోటను బద్దలు కొట్టి రాయలసీమలో పాగావేసి అత్యధిక స్థానాలు సాధిస్తేనే తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీల కూటమికి రాబోయే 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం దక్కుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ కూటమిలో ఉన్న లుకలుకలు క్షుణ్ణంగా పరిశీలిస్తే అందుకు పూర్తి వైవిధ్యమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. త్వరలో జరగబోయే ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను సీమ నుండి కూటమి తరపున టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు ప్రకటించిన వైనం మరియు అభ్యర్థులే దానికి ప్రధాన కారణం. నియోజక వర్గ ఇంచార్జీలుగా అప్పటి వరకు భాధ్యతలు నిర్వహిస్తున్న వారికి మరియు దశాబ్ధాల తరబడి పార్టీ జండా మోస్తూ టికెట్ ఆశిస్తున్న వారికి కనీసం నామమాత్రంగా కూడా సమాచారం ఇవ్వకుండా అభ్యర్థులను ప్రకటించడం మరియు పార్టీ కష్టకాలంలో కష్ట పడ్డ వారిని కాదని వలస వాదులకు, ఆర్థికపుష్టి కలిగిన వారికి కూటమి మూడు పార్టీలుటికెట్లు కేటాయించడంతో కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు మరియు టికెట్లు ఆశపడిన నియోజకవర్గ ఇన్చార్జీలు టిడిపి,బిజెపి,జనసేన పార్టీల అధిష్టానాలపై కుత కుత లాడుతున్నట్లు బలంగా వార్తలు షికారు చేస్తున్నాయి. ఇంతకాలం పార్టీకి నిబద్ధతో పని చేసిన వారికే టికెట్లు కేటాయిస్తామని చెపుతూ కూటమిలోని మూడు పార్టీలూ బహిరంగంగా చెపుతూ వచ్చాయి.ఈ విషయాన్ని విస్మరించి డబ్బే ప్రామాణికంగా మూడు పార్టీలు టికెట్లు కేటాయించడంతో కూటమిలో అసమ్మతి నివురుగప్పిన నిప్పులా ఏర్పడినట్లు ఆయా పార్టీల నేతలే బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. కూటమిలోని మూడు పార్టీలలో నెలకొన్న అసమ్మతి ఎటుదారి తీస్తుందో అంతుచిక్కని అంశంగా మారింది.ఈ విధమైన అసమ్మతి సుమారు నలభైకి పైగా నియోజకవర్గాలలో ఉన్నట్లు తెలుస్తూంది. అసమ్మతి అత్యధికంగా ఉన్న నియోజకవర్గాలను పరిశీలిస్తే ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తంబళపల్లి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ టికేట్ ను మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ జి.శంకర యాదవ్, బిజెపి నుండి సీనియర్ నాయకులు చల్లపల్లి నరిసింహారెడ్డి, జనసేన పార్టీ నుండి రాందాస్ చౌదరిలు, తిరుపతి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి మాజీ శాసనసభ్య రాలు,ప్రస్తుత టిడిపి ఇంచార్జీ సుగుణమ్మ,జనసేన పార్టీ నుండి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,కిరణ్ రాయల్ , బిజెపి నుండి టిటిడి బోర్డ్ మాజీ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి లు టికెట్ కొరకు ప్రయత్నం చేసిన వారిలో ఉన్నారు.పొత్తులో భాగంగా తమ పార్టీకి లభించిన టికెట్ ను వై. యస్. ఆర్ పార్టీకి చెందిన స్థానికేతరులైన చిత్తూరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులుకు జనసేన కేటాయించింది. ఈ చర్యను జీర్ణించుకోలేని టిడిపి,జనసేన పార్టీ శ్రేణులు



జనసేన పార్టీ అధినేత నిర్ణయానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా సమావేశాలు అనేకం నిర్వహించి స్థానికులకే టికెట్ కేటాయించాలంటూ డిమాండ్ చేశారు.సత్యవేడు యస్.సి నియోజకవర్గం వై.సి.పి నుంచి వలస వచ్చిన కోనేటి ఆదిమూలంకు తెలుగుదేశం పార్టీ కేటాయించింది.ఈ పరిణామంతో ఖంగుతిన్న ఆరు మండలాలలోని ముఖ్య నాయకులు తిరుపతిలో సమావేశమై తమ అసంతృప్తిని పార్టీ అధిష్టానానికి బహిరంగంగా తెలియచేసారు.శ్రీకాళహస్తి నియోజక వర్గం నుండి బొజ్జల సుధీర్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ టికెట్ కేటాయించింది.బొజ్జల సుధీర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని మాజీ శాసనసభ్యులు యస్.సి.వి. నాయుడు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని రైల్వే కోడూరు యస్.సి నియోజకవర్గంలో 2009 నుంచి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కమ్మ సామాజికవర్గానికి చెందిన కస్తూరి విశ్వనాధ నాయుడును ఇటీవల కోడూరు ఇన్చార్జిగా తొలగించి వై.సి.పి నుంచి ఇటీవల టిడిపి లో చేరిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముక్కా రూపానంద రెడ్డిని కోడూరు నియోజకవర్గ ఇన్చార్జిగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది. అదేవిధం గా ముక్కా రూపానంద రెడ్డి తన అనుచరుడైన శ్రీధర్కు జనసేన పార్టీ టికెట్ ఇప్పించుకున్నారు. ఈ పరిణామంతో నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జీతో పాటూ టికెట్ కూడా ఒకే వర్గానికి కేటాయిస్తూ తమను నిర్లక్ష్యం చేయడంతో నియోజకవర్గంలోని కమ్మ సామాజిక వర్గం తమకు తీవ్ర అవమానం జరిగినట్లుగా భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పొంది అప్పటి నుంచి నుంచి గత అయిదు సంవత్సరాలుగా భత్యాల చెంగల్ రాయులు రాజంపేట నియోజక వర్గ టిడిపి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు.కానీ ఇటీవల చెంగల్ రాయులు ను కాదని రాయచోటికి చెందిన సుగవాసి బాలసుబ్రమణ్యం కు టిడిపి టికెట్ కేటాయించింది.దీంతో ఖంగుతిన్న భత్యాల అధిష్టాన నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ అధిష్టానాన్ని ఎలాగైనా ఒప్పించి తాను టికెట్టు దక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఇదే నియోజక వర్గానికి చెందిన మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య గారి తనయులు ప్రదీప్ కుమార్, పవన్ కుమారులు అధిష్టానం తమను నిర్లక్ష్యం చేస్తోందని భావించి పార్టీ మారేందుకు వై.యస్.ఆర్.సి.పి అధిష్టానం తో ఇటీవల మంతనాలు చేశారు. కొన్ని వ్యక్తిగత కారణాల వలన వారి నిర్ణయాన్ని మార్చుకుని ప్రస్తుతానికి తటస్థంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాజంపేట టికెట్ ఆశించి భంగపడ్డ గంటా నరహరి ఇప్పటికే వై.యస్.ఆర్.సి.పి తీర్థం పుచ్చుకున్నారు .రాయచోటి నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు,ప్రస్తుత టిడిపి ఇంచార్జీ రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డిని కాదని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ ఎన్నికల రంగంలో నిలిపింది. టిడిపి అధిష్టాన నిర్ణయాన్ని వ్యతిరేకించిన రమేష్ రెడ్డి ఇప్పుడే వై.యస్.ఆర్.సి.పి తీర్థం పుచ్చు కున్నారు.

టికెట్ ఆశించిన మరో మాజీ శాసనసభ్యులు గడికోట ద్వారకానాధ రెడ్డి స్తబ్దుగా ఉన్నారు. కడప నియోజకవర్గంలో పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీని వాసుల రెడ్డి శ్రీమతి అయిన మాదవీ రెడ్డికి టిడిపి టికెట్ కేటాయించింది. దీంతో టికెట్ కొరకు తీవ్రంగా ప్రయత్నించిన విఫలమయిన ఇంచార్జీ అమీర్ బాబు, ఆలంఖాన్ పల్లి లక్ష్మీ రెడ్డి, బి.హరిప్రసాద్లు అసమ్మతి గళం వినిపిస్తుండడం గమనార్హం.మైదుకూరు నియో ¯జకవర్గానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు రెద్య%శీ% వెంకట సుబ్బా రెడ్డి అక్కడి ఇన్చార్జీతో సరిపోక ఇప్పటికే వై.సి.పిలో చేరారు. ప్రొద్దుటూరు నియాజక వర్గం మాజీ శాసనసభ్య లు నంద్యాల వరదరాజుల రెడ్డికి టికెట్ కేటాయించడంతో టికెట్ కొరకు ప్రయత్నించిన ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు మాజీ శాసన సభ్యులు మల్లెల లింగా రెడ్డిలు టిడిపి అధిష్టాన నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కమలాపురం టికెట్ కొరకు ప్రయత్నించిన మాజీ శాసనసభ్యులు వీరశివా రెడ్డి టికెట్ దక్కక పోవడంతో నిశ్శబ్దాన్ని పాటిస్తున్నారు. పులివెందుల నియోజక వర్గానికి చెందిన మాజీ శాసనమండలి ఉప సభాపతి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఇటీవల నారా చంద్రబాబు నాయుడు వైఖరిని బహిరంగంగా దుయ్యబట్టి వై.సి.పి లో చెరిపోయారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరపున ఇరిగెల రాంపుల్లా రెడ్డి టికెట్టుకు తీవ్రంగా ప్రయత్నించి భంగపడ్డారు.భూమా అఖిలప్రియ కు టీడీపీ టికెట్ దక్కడంతో ఇరిగెల మరియు భూమా కుటుంబాల మద్య ఉన్న ధీర్ఘకాలీక ఫ్యాక్షన్ గొడవల కారణంగా ఆ రెండుకుటుంబాలు కలవడం అసాధ్యంగానే కనిపిస్తూంది. దశాబ్దకాలం పైగా నంద్యాల నియోజక వర్గ రాజకీయాలకు దూరంగా ఉన్నమాజీ మంత్రి ఫరూఖ్ కు టికెట్ కేటాయించడంతో టికెట్ కొరకు విశ్వప్రయత్నాలు చేసిన మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి మరియు ఏ.వి.సుబ్బా రెడ్డిలు అధిష్టానం నిర్ణయాన్ని జీర్ణించుకోలేకున్నారు.

డోన్ నియోజక వర్గాన్ని టిడిపి అకస్మాత్తుగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి కేటాయించడంతో కోట్లను ప్రస్తుత ఇంచార్జీ సుబ్బారెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పత్తికొండ నియోజక వర్గం నుండి కె.ఇ.శ్యాం బాబు అభ్యర్థిత్వాన్ని కె.ఇ. ప్రభాకర్ ఆమోదించడం లేదు. ప్రభాకర్ రేపో మాపో వై.సి.పి తీర్థం పుచ్చుకో నున్నట్లు బలంగా వార్తలు వస్తున్నాయి. మంత్రాలయం, ఆదోని,ఆలూరు నియోజక వర్గాల నుండి టికెట్ కొరకు ప్రయత్నించి విఫలమైన తిక్కా రెడ్డి, మీనాక్షీ నాయుడు, వైకుంటం మల్లిఖార్జున రావు, మసాలా పద్మజలు కూడా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. రాజకీయాలలో కొత్తగా ట్రాన్సఫర్ల పద్దతి ప్రవేశపెట్టిందని వై.సి.పి.ని ఘాటుగా విమర్శించిన నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాకు చెందిన వై. సి. పి మంత్రి గుమ్మనూరు జయరాంకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు టికెట్ కేటాయించడం ఆశ్చర్యకరం. టిడిపి తరపున గుంతకల్లు టికెట్టు ఆశించిన జితేంద్ర గౌడ్,అనంతపురం అర్బన్ టికెట్ ఆశించిన ప్రభాకర చౌదరీ,కదిరి టికెట్ ఆశించిన చాంద్ భాషాలు మరియు కదిరి నుండి బిజెపి టికెట్ ఆశించిన సీనియర్ నేత విష్ణు వర్ధన్ రెడ్డి,ధర్మవరం నుంచి బిజెపి టికెట్ ఆశించిన సూర్యనారాయణ మరియు హిందూపురం నుండి బిజెపి ద్వారా పార్లమెంటు సీటు ఆశించిన స్వామి పరిపూర్ణానంద లు టికెట్లు దక్కక పోవడంతో వారంతా మౌనవ్రతం పాటిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి లోని మూడు పార్టీలను దహించే అసమ్మతి పతాక స్థాయిలో ఉన్నా ఆ అసమ్మతిని చల్లార్చే ప్రయత్నాలు మూడు పార్టీల అధిష్టానాలు ఇంతవరకు చేపట్టకపోవడం ఆశ్చర్యకరం.

# ఒప్పందాలను గౌరవించే భారత్

మాల్దీవులతో , భారత్ సంబంధాలు దెబ్బతినడంతో దీవి ఆత్మరక్షణలో పడింది. మాల్దీవ్ అధ్యక్షుడు మయూజ్జు చైనాతో అంటకాగుతూ భారత్ ను విస్మరించాడు. డ్రాగన్ జిమ్మిక్కులు తెలుసుకోకపోవటం దీవి కే నష్టం.

భారత్ తో మాల్దీవి ఎంతో సహాయం పొందింది. ఇంతకు ముందు అధ్యక్షులు అందరూ భారత్ తో స్నేహాన్ని, దౌత్య బంధాన్ని పెంచుకున్న వారు. భారత్ నుంచి ఇప్పటికీ కొన్ని నిత్యావసర వస్తువులు మాల్దీవులకు దిగుమతి అవుతున్నాయి. భారత్ తో, మాల్దీవు ఘర్షణ పడినా చేసుకున్న ఒప్పందాన్ని భారత్ మరువలేదు. భారత్ అంటేనే మాట మీద నిలబడే దేశం. ఆ దీవి సాధకభాదకాలు, పౌరుల సంక్షేమం, అభివృద్ధి, భారత్ కు తెలుసు. మాల్దీవుల సైనిక సిబ్బందికి సాంకేతిక సహాయాన్ని కూడ అందించింది. మరి మయిజ్జు ఎందుకు భారత్ తో సంబంధాలు తెంచుకున్నాడో అర్థం కాని విషయం. ఈ నాటికీ వారు భుజించే బియ్యం, గోధుమ పిండి, పంచదార, ఉల్లి, బంగాళ దుంపలు భారత్ వే. మయిజ్జు కూడ వాటినే స్వీకరిస్తున్నాడు. వారి విపణి వీధిలో భారత్ వస్తువులే మిక్కుటం. చైనా వస్తువులు ఏవి వస్తున్నాయో స్పష్టంగా తెలియరావడం లేదు. అంతేకాక భవన నిర్మాణానికి అవసర మయ్యే ఇసుక, కంకర కూడ భారత్ మాల్దీవు లకు చేరవేస్తోంది. ఇదంతా ఒప్పందం లో భాగంగానే సాగుతోంది. చైనాతో స్నేహాన్ని నెరపుతున్న మాల్దీవుల అధ్యక్షుడు భారత్ సహాయాన్ని గౌరవించాడు. కాని చైనా అంటేనే అతను మక్కువ చూపుతున్నాడు. అధికారంలో ఉన్నది ఎవరూ, ఆ వ్యక్తుల ప్రవర్తన ఎట్లున్నది భారత్ చూడదు చేసుకున్న ఒప్పందాలను అందించటమే భారత్ నైతికత. 2024 2025 సంవత్సరానికి మాల్దివులకు ఏప్రిల్ 1 నుంచి భారత్ వస్తువులు ఎగుమతి అవుతున్నాయి. భారత్, మాల్దీవుల మధ్య ఉద్రిక్తతలు ఉన్న భారత్ ఒప్పందాన్ని ఉల్లంగించ లేదు. అది మయిజ్జు గ్రహిస్తే చాలు. ఒక దేశంతో ఒప్పందాలు చేసుకుని, ఆ దేశాల మధ్య సంబంధాలు బెడిసి కొడితే భారత్ తన సహాయాన్ని ఆపదు. భారత్ కు ఉన్న మంచి బుద్ధి ఇదే. ఒకవేళ మాల్దీవులతో చైనా సంబంధాలు బెడిసి కొడితే మాత్రం అది భారత్ పంచన చేరక తప్పదు.

... కనుమ ఎల్లారెడ్డి, 93915 23027

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఏప్రిల్ 22 నుండి సోనీ లైవ్‌లో మాస్టర్‌చెఫ్

సోనీ లైవ్ సగర్వంగా మాస్టర్‌చెఫ్ తమిళం మరియు తెలుగుని అందజేస్తున్నందున ప్రాంతీయ వంటకాల యొక్క అద్భుతమైన ప్రపంచంలో మునిగిపోవడానికి సిద్ధంగా ఉండండి! మాస్టర్‌చెఫ్ ఇండియా అద్భుతమైన విజయాన్ని పెంపొందిస్తూ, ఈ ప్రాంతీయ అనుసరణలు వీక్షకులను మునుపెన్నడూ లేని విధంగా పాక ప్రయాణంలో తీసుకువెళతాయని వాగ్దానం చేస్తున్నాయి. మాస్టర్‌చెఫ్ తమిళం మరియు తెలుగు కేవలం వంట ప్రదర్శనలు మాత్రమే కాదు; అవి తమిళం మరియు తెలుగు వంటకాల యొక్క సంక్లిష్టమైన మరియు వైవిధ్యమైన అభిరుచులకు మారుపేరుగా నిలుస్తాయి. తమిళ ఎడిషన్‌లో చెఫ్ కౌశిక్ శంకర్, చెఫ్ శ్రేయ అద్కా, చెఫ్ రాకేష్ రఘునాథన్ మరియు తెలుగు ఎడిషన్‌లో చెఫ్ సంజయ్ తుమ్మా, చెఫ్ నికితా ఉమేష్ మరియు చెఫ్ చలపతి రావు నేతృత్వంలో, ఈ పాక అనుభవాలు ప్రేక్షకులను భారతదేశ సాంస్కృతిక వారసత్వంలో లీనమయ్యేలా ఆహ్వానిస్తాయి.







## సోషల్ మీడియాలో సంతోషకరమైన రంజాన్

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది హృదయాలలో లోతుగా ప్రతిధ్వనించే ఆలోచన , ఉపవాసం మరియు సమాజం యొక్క పవిత్రమైన నెల, రంజాన్. భారతదేశంలో, ఇది ఉపవాసం, ప్రార్థన మరియు సమాజ బంధం యొక్క భావనతో గుర్తించబడిన కాలం, ఇక్కడ ప్రజలు ప్రియమైనవారితో ఆనంద క్షణాలను పంచుకోవడానికి కలిసి వస్తారు. నేడు, భారతీయులు ఈ వేడుక స్ఫూర్తి ని ఆన్లైన్లో స్వీకరిస్తున్నారు, ఇతరులతో కనెక్ట్ అవ్వడానికి సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు. వారికి ఇష్టమైన స్థానిక రంజాన్ గమ్యస్థానాలలో రుచికరమైన ఆహారం నుండి పవిత్ర మాసంలో కుటుంబంతో గడపడం వరకు రంజాన్లో తమకు ఇష్టమైన అంశాల గురించి సంభాషణలు జరుపుతున్నారు. స్ప్రింక్లర్ ఇన్సైట్ల యొక్క సామాజిక శ్రవణ సామర్థ్యాలను ఉపయోగించి, రంజాన్ వేడుకల సారాంశాన్ని సంగ్రహించడానికి మేము సోషల్ మీడియా ల్యాండ్స్కేప్ను పరిశోధించాము. భారతదేశంలోని బహుళ నగరాలు మరియు ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ల వ్యాప్తంగా , మా విశ్లేషణ దేశవ్యాప్తంగా రంజాన్ చుట్టూ ఉన్న ట్రెండ్లు మరియు సెంటిమెంట్ల యొక్క సమగ్ర పరిజ్ఞానాన్ని అందిస్తుంది.వ్యాపారాలు మరియు సంస్థలు తమ బ్రాండ్లు, ఉత్పత్తులు లేదా ఆసక్తి ఉన్న అంశాలకు సంబంధించిన సోషల్ మీడియా సంభాషణలు మరియు ప్రస్తావనలను పర్యవేక్షించడానికి, ట్రాక్ చేయడానికి మరియు విశ్లేషించడానికి స్ప్రింక్లర్ పరిజ్ఞానం అనుమతిస్తుంది.

**అత్యంత ప్రజాదరణ పొందిన ప్రాంతాలు:**

ఈ నెలలో ఆసియా అంతటా 48.5 మిలియన్ల సోషల్ మీడియా ప్రస్తావనలలో రంజాన్ గురించి ప్రస్తావన కనిపించింది, భారతదేశం 595వేలు ప్రస్తావనలతో గణనీయమైన సహకారాన్ని చూపింది , ఇది దేశంలో పండుగల పట్ల వున్న విస్తృతమైన ఉత్సాహాన్ని నొక్కి చెబుతుంది. రాజధాని నగరం, ఢిల్లీ, భారతదేశంలో రంజాన్ వేడుకల కేంద్రంగా 47.4వేలు సంభాషణలతో ఉద్భవించింది. దీనిని అనుసరించి ముంబై (37.4వేలు) మరియు హైదరాబాద్ (22.09వేలు), భారతదేశంలోని రంజాన్ వేడుకల సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించాయి.

**అత్యంత ప్రజాదరణ పొందిన సంభాషణలు:**

సోషల్ మీడియాలో డైనమిక్ సెలబ్రేషన్స్తో కూడిన అనేక పండుగ సంభాషణల మధ్య, అరబిక్ మరియు ఇంగ్లీషులో చర్చలలో రంజాన్ వేడుకలకు సంబంధించిన ప్రస్తావనలు వరుసగా 27.37ఎం+ మరియు 10.49 ఎం+ లతో ఆధిపత్యం చూపాయి. ముఖ్యంగా, ఆన్లైన్ రంజాన్ ప్రసంగం యొక్క సజీవ సంబంధాన్ని నొక్కిచెప్పి, రంజాన్టాప్ 5 సంబంధిత హ్యాష్ట్యాగ్లలో రెండవ స్థానాన్ని పొందింది.

## లక్షద్వీప్ – కవరత్తి ద్వీపంలో శాఖను ప్రారంభించిన హెచ్డీఎఫ్సీ బ్యాంక్




కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్లోని కవరత్తి ద్వీపంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ తన శాఖను ప్రారంభించింది. యూనియన్ టెరిటరీలో శాఖను కలిగి ఉన్న ఏకైక ప్రైవేట్ రంగ బ్యాంకుగా హెచ్డిఎఫ్సి నిలిచింది. ఈ శాఖను ఇండియన్ నేవీ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ లవ్కేష్ ఠాకూర్ మరియు స్థానిక ప్రముఖుడు డాక్టర్ కె పి ముత్తుకోయ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సీ బ్యాంక్ గ్రూప్ హెడ్–రిటైల్ బ్రాంచ్ బ్యాంకింగ్ ఎస్ సంపత్కుమార్, తమిళనాడు, కేరళ మరియు పుదుచ్చేరి బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ సంజీవ్ కుమార్, ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. రిటైలర్లకు క్యూఆర్ ఆధారిత లావాదేవీతో సహా అనుకూలీకరించిన డిజిటల్ పరిష్కారాలను కలిగి ఉన్న వ్యక్తిగత బ్యాంకింగ్, డిజిటల్ బ్యాంకింగ్పై దృష్టి సారించి విస్తృత శ్రేణి సేవలను అందించడం ద్వారా కేంద్ర పాలిత ప్రాంతంలో బ్యాంకింగ్ మౌలిక సదుపాయాలను అప్గ్రేడ్ చేయాలని ఈ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. నూతన శాఖను ప్రారంభించిన సందర్భంలో హెచ్డిఎఫ్సీ బ్యాంక్ గ్రూప్ హెడ్–రిటైల్ బ్రాంచ్ బ్యాంకింగ్ ఎస్ సంపత్కుమార్ మాట్లాడుతూ, హెచ్డిఎఫ్సి బ్యాంక్ కాశ్మీర్లోని శీతల వాతావరణం, దక్షిణ కొనకన్యాకుమారిలో, ఇప్పుడు లక్షద్వీప్ ద్వీపంలో శాఖలను కలిగి ఉంది. వినియోగదారులు ఎక్కడున్నా వారికి అత్యంత అనుకూలమైన రీతిలో సేవలు అందించాలనే మా నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుంది. లక్షద్వీప్లోని వ్యక్తులు, కుటుంబాలు మరియు వ్యాపారాల ఆర్థిక అవసరాలను తీర్చేందుకు, వారి ఆర్థిక ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వామిగా మారడానికి మరియు ద్వీపం మొత్తం అభివృద్ధికి తోడ్పడేందుకు మేము ఎదురుచూస్తున్నాము అని తెలిపారు.

## ఎలక్ట్రిక్ స్కూటర్లపై ఒకాయ ఆఫర్ల వర్షం




ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం రోజురోజుకు విపరీతంగా పెరుగుతుంది. కంపెనీలు కూడా ఈవీల తయారీపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నాయి. ఈ క్రమంలో ఒకాయ తన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలపై భారీ ఆఫర్లను అందిస్తోంది. ఫాస్టర్ అడాప్షన్, ఎలక్ట్రిక్ వెహికల్స్ తయారీ ఫేమ్ 2 తర్వాత కూడా ఒకాయ తన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల పాత ధరలను కొనసాగించబోతోంది. ఒకాయన ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.69,950 నుంచి ప్రారంభమవుతుంది. ఈ కంపెనీ స్కూటర్లు 160 కిలోమీటర్ల పరిధిని అందిస్తాయి. ఎక్కువ మంది కస్టమర్లను పొందాలను ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఒకాయ ఈవీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అశుల్ గుప్తా మాట్లాడుతూ.. తమ కస్టమర్ల అవసరాలను తీర్చే విధంగా వాహనాలను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. కస్టమర్ల అవసరాలు, ఆందోళనలను మేము అన్నింటికీ ముందు చూసుకుంటామని వెల్లడించారు. అదే సమయంలో భవిష్యత్తు కోసం ఎలక్ట్రిక్ మొబిలిటీని కేంద్రంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ స్కూటర్ల ధరను సరసమైన పరిధిలో ఉంచడానికి కూడా ప్రయత్నిస్తామని అన్నారు. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు వీలైనంత ఎక్కువ మందికి అందుబాటులో ఉండాలని మేము కోరుకుంటున్నామని తెలిపారు. దీని కోసంఫేమ్ 2 ప్రవేశపెట్టిన తర్వాత కూడా పాత ధరలకు అందుబాటులో ఉంచామని అన్నారు.

ఫ్రీడమ్ ధర రూ.75,899. ఈ స్కూటర్ ధర రూ.69,950కి తగ్గింది.
ఫాస్ట్ ఎఫ్2ఎఫ్ ధర రూ.93,999. ఈ స్కూటర్ ధర రూ.89,950కి తగ్గింది.
ఫాస్ట్ ఎఫ్3 ధర రూ.1,44,946. ఈ స్కూటర్ ధర రూ.1,09,990కి తగ్గించబడింది.

## మేడ్-ఇన్-ఇండియా ఈవిఎస్‌లు
# ఇక అంతర్జాతీయ మార్కెట్‌కు



చెన్నై : ప్రపంచానికి స్థానికంగా స్థిరమైన ఎలక్ట్రిక్ వాహనాలను (ఈ వి లు) ఉత్పత్తి చేయాలనే భారతదేశ దృష్టితో ఒక చారిత్రాత్మక చర్యలో, ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ సిట్రోయెన్ అంతర్జాతీయ మార్కెట్లకు స్థానికంగా తయారు చేయబడిన ఈ సీ3 ఎగుమతులను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ మైలురాయి భారతదేశంలోని మొట్ట మొదటి బహుళజాతి కార్ల తయారీ సంస్థగా సిట్రోయెన్‌ను గుర్తించింది. ఇది ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం మేక్ ఇన్ ఇండియా చొరవకు దాని అంకిత భావాన్ని నొక్కి చెబుతుంది. ఈ చర్య స్థిరమైన మరియు మెరుగైన రవాణా పద్ధతులను స్వీకరించడానికి ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రజాస్వామ్యీకరించే సిట్రోయెన్ ప్రపంచ ఆశయాలకు అనుగుణంగా ఉంది. ఈ సందర్భంగా స్టెల్లాంటిస్ సీ ఈ వొ మరియు ఎం డి ఆదిత్య జైరాజ్ మాట్లాడుతూ భారత దేశం ఒక వ్యూహాత్మక మార్కెట్ మాత్రమే కాదు, స్టెల్లాంటిస్ గ్రూప్‌లోని వాహనాలు, భాగాలు మరియు మొబిలిటీ టెక్నాలజీలకు ప్రధాన సోర్సింగ్ హబ్ కూడా. అంతర్జాతీయ వినియోగదారులకు బహుముఖ 'మేడ్–ఇన్–ఇండియా సిట్రోయెన్ ఈ–సి3' ఎలక్ట్రిక్ వాహనం ఎగుమతి ప్రారంభించడం మా ఇంజనీరింగ్ మరియు అభివృద్ధి సామర్థ్యాలకు గర్వకారణం. మేము భారతదేశంలో ఎదగడానికి కట్టుబడి ఉన్నాము మరియు ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క తయారీ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ స్థిరమైన చలనశీలతను ప్రోత్సహించాము.

అని అన్నారు.మొదటి 500 యూనిట్ల సిట్రియోన్ ఈ– సి 3 ని ఇండోనేషియా కి పంపిస్తూ లిసే టల్బోట్, పుదుచేరీ మరియు చెన్నై లో ఫ్రాన్స్ యొక్క కన్సుల్ జెనెరల్ ఈ మేక్ ఇన్ ఇండియా సిట్రియోన్ ఈ సి 3 భారతదేశం–ఫ్రెంచ్ పారిశ్రామిక సహకారం యొక్క బలాన్ని మరియు ప్రపంచ స్థాయిలో శుభ్రమైన మొబిలిటీని సాధించడంలో మా పరస్పర నిబద్ధతను సూచిస్తుంది. నిజానికి, సిట్రియోన్ ఈ సి 3 ప్రయాణం మన రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం యొక్క ప్రధాన ఆశయాన్ని సాకారం చేస్తుంది. ఎందుకంటే జూలైలో ఫ్రెంచ్ పర్యావరణ పరివర్తన మంత్రి జి 20 కోసం చెన్నైకి వచ్చినప్పుడు ఇది అప్పటికే హైలైట్ చేయబడింది. మరియు ఈ కారు గత సంవత్సరంలో కొన్ని వేల సంఖ్యలో విక్రయించబడి, భారతీయ మార్కెట్లో విజయవంతమైనట్లు కనిపిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. మేము ఇండోనేషియా కి మొదటి షిప్‌మెంట్‌ను పంపడాన్ని జరుపుకుంటున్నందున స్టెల్లాంటిస్ దాని మేక్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ వాహనాలను ఎగుమతి చేయడానికి ప్రధానంగా ఆసియాన్ దేశాలను లక్ష్యంగా చేసుకున్నందుకు నేను సంతోషిస్తున్నాను. సరసమైన ధరలకు సరైన మొబిలిటీ పరిష్కారాలను అందించడానికి చేయి చేయి కలిపి పనిచేయడం అనేది ఇండో–ఫ్రెంచ్ రోడ్‌మ్యాప్‌లో ఇండో–ఫ్రెంచ్ రోడ్‌మ్యాప్‌లో హైలైట్ చేయబడిన బహిరంగ, కలుపుకోగలిగే మరియు స్థిరంగా అభివృద్ధి చెందిన ఇండో–పసిఫిక్ ప్రాంతం యొక్క ఆవిర్భావానికి ఇండో–ఫ్రెంచ్ సహకారం యొక్క ముఖ్యమైన కోణం. మా ప్రభుత్వాల మధ్య గత సంవత్సరం ఇండో పసిఫిక్ రోడ్ మ్యాప్ ఒకటి సంతకం చేయబడింది. అని అన్నారు.

## అబుదాబిలో దక్షిణ భారతీయ సినిమాటిక్ వైభవం ఐఐఎఫ్ఏ ఉత్సవం 2024

అబుదాబి, : దక్షిణ భారత సినిమా యొక్క అపారమైన ప్రతిభ, వైవిధ్యతను ప్రదర్శించడానికి ఐఐఎఫ్ఏ ఉత్సవం, తన ప్రపంచ పర్యటనను ప్రారంభించబోతోంది, ఈ సెప్టెంబర్ 2024 నుండి అబుదాబి లోని యాస్ ఐలాండ్ లో ఈ వేడుకలు ప్రారంభం కానున్నాయి. గౌరవనీయులైన షేక్ నహాయన్ మబారక్ అల్ నహ్యాన్ (టాలరెన్స్ కోఎక్సిస్టేన్స్ మంత్రి) ప్రోత్సాహంతో, ఐఐఎఫ్ఏ ఉత్సవం, ఈ సంవత్సరం సెప్టెంబర్ 6వ మరియు 7వ తేదీలలో జరగనుంది. అద్భుతమైన రెండు–రోజుల మహోత్సవం సందర్భంగా మహోన్నతమైన దక్షిణ భారతీయ సినిమా పవర్‌హౌస్‌లను యాస్ ఐలాండ్, అబుదాబికి తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. యాస్ ఐలాండ్ యొక్క అందమైన ప్రకృతి దృశ్యాలు మరియు ఉత్సాహభరితమైన వినోద సమర్పణల నేపథ్యానికి అనుగుణంగా సెట్ చేయబడిన ఐఐఎఫ్ఏ ఉత్సవం దాని అద్భుతమైన ప్రదర్శనలు, అవార్డులు మరియు సినిమాటిక్ అనుభవాలతో ప్రేక్షకులను అబ్బురపరిచేలా సిద్ధమైనది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐఐఎఫ్ఏ ఉత్సవం 2024 ను అబుదాబి సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మరియు అబుదాబిలో లీనమయ్యే గమ్యస్థానాలు మరియు అనుభవాలను సృష్టించిన ప్రముఖ సృష్టికర్త మిరల్ భాగస్వామ్యంతో నిర్వహించనున్నారు.

తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడ చలనచిత్ర పరిశ్రమలపై దృష్టి సారించి, దక్షిణ భారత సినిమా విజయాలు మరియు వైభవాలను వేడుక జరుపుకుంటూ, ఐఐఎఫ్ఏ ఉత్సవం నాలుగు ప్రధాన పరిశ్రమలను ఒకచోట చేర్చి, వారి గొప్ప ప్రతిభ, సృజనాత్మకత మరియు కథనాలను ప్రపంచ ప్రేక్షకుల ముందు ప్రదర్శిస్తుంది. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమ తారల నుండి అంతర్జాతీయ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ఔత్సాహికుల వరకు అందరినీ ఒక చోట చేర్చి , ఐఐఎఫ్ఏ ఉత్సవం 2024 అర్థవంతమైన కనెక్షన్‌లు మరియు భాగస్వామ్యాలను పెంపొందించడం, నెట్‌వర్కింగ్ కోసం సహకారం మరియు ప్రపంచవ్యాప్తంగా వినోదం కు అందమైన ఆకృతి అందించిన




ప్రముఖుల మధ్య వేడుకలను నిర్వహించటానికి లక్ష్యంగా పెట్టుకుంది. వ్యవస్థాపకుడు/దర్శకుడు ఆంద్రీ టిమ్మిన్స్ మాట్లాడుతూ హిజ్ ఎక్సెలెన్సీ షేక్ నహాయన్ మబారక్ అల్ నహ్యాన్ ( టాలరెన్స్ కోఎక్సిస్టేన్స్ మంత్రి) ప్రోత్సాహంతో ఐఐఎఫ్ఏ ఉత్సవం అబుదాబిలోని యాస్ ఐలాండ్ కు తిరిగి రావడం ఆనందంగా ఉంది. న్నారు.

## కాయిన్ స్విచ్ అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ లీగ్




కాయిన్ స్విచ్ ద్వారా నిర్వహించబడుతున్న అతిపెద్ద మల్టీ ఎక్చేంజ్ క్రిప్టో ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ కాయిన్ స్విచ్ ప్రో. ఇప్పటికే ఎంతోమంది వినియోగదారుల ను కలిగి ఉన్న కాయిన్ స్విచ్ ప్రో... ఇప్పుడు తాజాగా అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ లీగ్ ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ట్రేడింగ్ లో అద్భుతమైన అనుభవం కలిగిన వ్యాపారులు ఇందులో పాల్గొనవచ్చు. బంపర్ ప్రైజ్ గా రూ.1 కోటి రూపాయల్ని వారు గెల్చుకోవచ్చు. అంతేకాకుండా వారు తమ ర్యాంకింగ్‌ను పెంచుకునేందుకు తమ నైపుణ్యాన్ని ఇక్కడ ఉపయోగించుకోవచ్చు. తద్వారా అత్యధిక నైపుణ్యం కలిగిన వాళ్లు విజేతలుగా నిలుస్తారు.

ఈ పోటీలో గెలిచేందుకు కచ్చితంగా కొన్ని పాటించాలి. ఈ పోటీలో పాల్గొనేవారు తప్పనిసరిగా కాయిన్ స్విచ్ ప్రో ప్లాట్‌ఫారమ్‌లో చురుకుగా వ్యాపారం చేసి ఉండాలి. ఇందులో గెలిచిన టాప్ ట్రేడర్.. దావోస్, స్విట్జర్లాండ్, దుబాయ్ మరియు సింగపూర్‌లకు క్రిప్టో వరల్డ్ టూర్ వెళ్లే అవకాశం లభిస్తుంది. ఇందుకు అయ్యే ఖర్చులు అన్నీ చెల్లించే ప్రయాణంతో రివార్డ్ అందించబడుతుంది. ఇక రెండో స్థానంలో నిలిచిన విజేతకు కవాసకి నింజా జెడ్ఎక్స్ –10 ఆర్ సూపర్ బైక్‌ను బహుమతిగా అందుకుంటారు. మూడో స్థానంలో ఉన్న ట్రేడర్ కు రూ. 10 లక్షల విలువైన బిట్‌కాయిన్‌అం దించబడుతుంది. కాయిన్ స్విచ్ ప్రో అనేది భారతదేశపు అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ అయినటువంటి కాయిన్ స్విచ్ ద్వారా ప్రారంభించబడిన మల్టీ–ఎక్స్ ఛేంజ్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్. వినియోగదారులు ఒకే లాగిన్‌ని ఉపయోగించి బహుళ ఎక్స్ఛేంజీలలో క్రిప్టో ఆస్తులను భారతీయ రూపాయలలో వర్తకం చేయడానికి ఇది అనుమతిస్తుంది.

కాయిన్ స్విచ్ యాప్ రిటైల్ ఇన్వెస్టర్లను అందిస్తుంది. కాయిన్‌స్విచ్ అధునాతన వ్యాపారుల కోసం రూపొందించబడింది. గత కొన్నేళ్లుగా, కాయిన్ స్విచ్ ప్రో మార్కెట్ వాటాలో 350% వృద్ధిని సాధించింది. కంపెనీ ప్లాట్‌ఫారమ్‌కు మరింత శక్తివంతమైన మొబైల్ వెర్షన్‌తో సహా అనేక ఇతర ముఖ్యమైన మెరుగుదలలను అందించింది. అంతేకాకుండా ఆర్బిట్రేజ్ ఫైండర్, ఏపిఐ ట్రేడింగ్ ఆప్షన్, ఆల్గో ట్రేడింగ్ లాంటి మరిన్ని వాణిజ్య అనుకూలమైన ఫీచర్‌లు ఇందులో ఉన్నాయి.

## మెర్సిడెస్ -బెంజ్ సరికొత్త ఏఎంజి స్పీడ్ సిటీ

భారతదేశంలో 30 సంవత్సరాల మెర్సిడెస్ – బెంజ్ భారతీయ కార్యకలాపాలలో ఒక నెల, త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరంలో అత్యధిక అమ్మకాలు జరిగాయి.

తమ వినియోగదారుల పనితీరు ని మెరుగుపరచడానికి మరియు కారు ని నడపే నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఏ ఎం జి స్పీడ్ సిటీ ని ఆధునికంగా తయారు చేస్తుంది. అది నిపుణుల పర్యవేక్షణ లో ఆధునిక ఏ ఎం జి లను పరీక్షిస్తుంది మరియు ఏ ఎం జి బ్రాండ్ యొక్క అనుభవాన్ని చక్కగా ఆస్వాదించేలా చేస్తుంది. ప్రపంచ–స్థాయి ఎం ఏ ఆర్ 20 ఎక్స్ లగ్జరీ డీలర్‌షిప్‌లు న్యూ ఢిల్లీ మరియు ముంబైలలో అత్యాధునిక సేవా సౌకర్యంతో అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో అరంగేట్రం అంతర్జాతీయ ఎం ఏ ఆర్ 20 ఎక్స్ ప్రమాణాలుగా మార్చడానికి ఇప్పటికే ఉన్న 25 సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

మా ఉత్పత్తులు మరియు సేవలపై వినియోగదారుల నిరంతర విశ్వాసానికి ధన్యవాదాలు, మేము భారతదేశంలో అత్యుత్తమ నెల, అత్యధిక త్రైమాసికం మరియు అత్యుత్తమ ఆర్థిక సంవత్సరాన్ని సాధించాము. ఈ నమ్మకం భారతదేశంలో మెర్సిడెస్–బెంజ్ కి అసమానమైన అభిరుచిని ప్రతిబింబిస్తుంది, ఫలితంగా అధిక కస్టమర్ స్పందన వస్తుంది.

మా దృష్టి తాజా లగ్జరీ ప్రమాణాలతో మా నెట్‌వర్క్ ఫుట్‌ప్రింట్‌ను పెంచడం ద్వారా కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడం, టీ ఈ వి లు మరియు బీ ఈ వి లపై పదునైన దృష్టితో ఉత్పత్తి



ప్రమాదకరాన్ని కొనసాగించడం జరుగుతుంది. మెర్సిడెస్ – బెంజ్ భారతీయ మార్కెట్‌కు కట్టుబడి ఉంది. ఇది సుదీర్ఘ చరిత్ర మరియు ఉత్పత్తి, కొనుగోలు మరియు విస్తృతమైన ఆర్ డి కార్యకలాపాల యొక్క వివిధ అంశాల నుండి బాగా స్థిరత్వాన్ని కలిగి ఉంది. అన్నారు సంతోష్ అయ్యర్ , మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీ ఈ వొ, మెర్సిడెస్ బెంజ్ ఇండియా.

## సాల్వ్ ఫర్ టుమారో సీజన్ 3ని ప్రారంభించిన సామ్‌సంగ్

న్యూఢిల్లీ భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్, ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ , ఐఐటీ దిల్లీ, ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, భారతదేశంలో ఐక్యరాజ్యసమితి కార్యాలయం వ్యూహాత్మక సహకారంతో తన ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ కార్యక్రమం – 'సాల్వ్ ఫర్ టుమారో' మూడో ఎడిషన్‌ను ప్రకటించింది. సాల్వ్ ఫర్ టుమారో తో, సామ్‌సంగ్ దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలు, సమస్యలను పరిష్కరించే సంస్కృతిని తీసుకు రావాలని




లక్ష్యంగా పెట్టుకుంది. సాల్వ్ ఫర్ టుమారో 2024ని సామ్ సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ సీఈఓ జేబీ పార్క్, డా. సందీప్ ఛటర్జీ, ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్, సైంటిస్ట్ 'జి', భారతదేశంలోని ఐక్యరాజ్యసమితి రెసిడెంట్ కోఆర్డినేటర్ షోంబీ ఇతర ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు.




## వోగ్ సిరీస్‌ను పరిచయం చేస్తున్న హయర్ ఇండియా

న్యూఢిల్లీ... దేశంలో నాణ్యమైన ఉత్పత్తులు అనగానే మనకు వెంటనే గుర్తుకు వచ్చేది హయర్ ఇండియా ఉత్పత్తులు. గత కొన్నేళ్లుగా భారతీయ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ అందరి ఆదరాభిమానాలను చూరగొంది హయర్ ఇండియా. ఇంకా చెప్పాలంటే గత 15 ఏళ్లుగా వరుసగా గ్లోబల్ మేజర్ అప్లయెన్సెస్ నెంబర్ 1 గా బ్రాండ్ గా ఉంది హెయిర్ అప్లయెన్సెస్ ఇండియా. అలాంటి హయర్ ఇండియా ఇవాళ తన సరికొత్త వోగ్ సిరీస్, గ్లాస్ డోర్ రిఫ్రిజిరేటర్ల రేంజ్ ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. హైయర్ ఇండియా యొక్క విస్తృతమైన ఉత్పత్తి శ్రేణికి ఈ ఉత్తేజకరమైన జోడింపు వినియోగదారులకు మరింత శక్తినిస్తుంది. అన్నింటికి మించి వారి వంటగదిని రంగురంగుల గ్లాస్ డోర్ రిఫ్రిజిరేటర్ల రేంజ్ తో మార్చుకునే అవకాశాన్ని అందిస్తుంది. సౌందర్యం, డిజైన్ మరియు బహుముఖ ప్రజ్ఞపై దృష్టి సారించి, ఈసారి సరికొత్త సిరీస్లో 2–డోర్ కన్వర్టిబుల్ సైడ్ బై సైడ్, 3–డోర్ కన్వర్టిబుల్ సైడ్–బై–సైడ్, టాప్ మరియు బాటమ్–మౌంటెడ్ రిఫ్రిజిరేటర్లతో సహా అనేక రకాల ఎంపికలు ఇప్పుడు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. హయర్ ఇండియా తన ఉత్పత్తులపై అద్భుతమైన పనితీరు మరియు విశ్వసనీయతను ఆస్వాదిస్తూ వారికి కావాల్సిన విధంగా ఉత్పత్తుల్ని అందించడం ద్వారా రిఫ్రిజిరేషన్ లో విప్లవాత్మక మార్పులు చేసింది. ఆ విప్లవాత్మక మార్పులు కొత్త వోగ్ సిరీస్ తో ఇప్పుడు సాధ్యమయ్యాయి. కొత్త సిరీస్ దాని విభిన్న శ్రేణి రంగులు మరియు డిజైన్లతో ప్రత్యేకంగా నిలుస్తుంది. వినియోగాదారులు వారి ప్రత్యేక ప్రాధాన్యతలకు సరైన మ్యాచ్ని ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ప్రీమియం రిఫ్రిజిరేటర్లు బ్లాక్ వైట్, గ్రే ఒనిక్స్, బ్లాక్ ఎల్లో, క్రీమ్ పింక్ మరియు ఎల్లో గ్రే, పీచ్ న్యాన్జా, పారోట్ గ్రీన్, రస్సెట్ గ్రే, రోజ్ బ్లూ మరియు మరెన్నో రంగుల ఎంపికలలో సొగసైన గ్లాస్ ముగింపును కలిగి ఉంటాయి. ఈ సిరీస్ గృహయజమానులు వారి వంటగది అలంకరణ మరియు గదిలో వాతావరణాన్ని పూర్తి చేసే రిఫ్రిజిరేటర్ను కనుగొనగలరని నిర్ధారిస్తుంది. సరికొత్త హయర్ వోగ్ సిరీస్ లాంచ్ పై హయిర్ అప్లయన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్.ఎస్. సతీష్ మాట్లాడుతూ... మార్కెట్ ట్రెండ్లకు అనుగుణంగా, మా వినియోగాదారుల జీవితాలను మరింత మెరుగుపరిచే వినూత్న పరిష్కారాలను ఎప్పటికప్పుడు అందించేందుకు హయర్ ఇండియా కట్టుబడి ఉంది. సరికొత్త ఆవిష్కరణలు మరియు సమర్థవంతమైన ఉత్పాదక సామర్థ్యాలతో నడిచే వర్గాలలో అత్యుత్తమ విభాగంలోని ఉత్పత్తులను తీసుకువచ్చేందుకు మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. అందుకే రెండు దశాబ్దాలుగా భారతీయ మార్కెట్లో మా ఉనికిని చాటుతూనే ఉన్నాం. ఇప్పుడు మా వోగ్ సిరీస్ పరిచయంతో, మేము వ్యక్తిగతీకరణను తీసుకువెళుతున్నాము. మా వినియోగదారులకు అనూహ్యమైన పనితీరును అందించే ఉత్పత్తులను అందించడమే కాకుండా వారి వ్యక్తిగత శైలిని ప్రతిబింబించే ఉపకరణాలను వారు కోరుకుంటున్నారని మేము అర్థం చేసుకున్నాము. అందువల్ల, ఫీచర్–ప్యాక్డ్ మరియు బహుముఖ సిరీస్ కస్టమర్లకు అత్యాధునికమైన వ్యక్తిగతీకరించిన రిఫ్రిజిరేటర్ అనుభవాన్ని అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. అని అన్నారు.

## 81 శాతం పెరిగిన జేఎల్ఆర్ ఇండియా రిటైల్ అమ్మకాలు



ముంబయి : మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి అద్భుతమైన పనితీరుని కనబర్చినట్లు ప్రకటించింది జేఎల్ఆర్. ఈ ఏడాది అమ్మకాలలో అద్భుతమైన ప్రగతిని అందుకున్నట్లు చెప్పింది. 4,436 యూనిట్ల రిటైల్ అమ్మకాలతో ఈ ఏడాదిలో 81% వృద్ధి నమోదు చేసినట్లు ప్రకటించింది. మార్కెట్లోని అత్యుత్తమ ప్రదర్శనలలో ఇది ఒకటి. 2009లో భారతదేశంలో ప్రారంభమైన ఈ కంపెనీ కార్యకలాపాలు రోజురోజుకి పెరుగుతున్నాయి. అన్నింటింకి మించి గత ఐదేళ్లలో ఈ ఏడాది నమోదు చేసిన వృద్ధే అత్యధిక అని కంపెనీ పేర్కొంది. రేంజ్ రోవర్ మరియు డిఫెండర్ రిటైల్ అమ్మకాలు వరుసగా 160% మరియు 120% పెరుగుదలను నమోదు చేశాయి. ఇక ఈ మధ్యే ప్రారంభమైన 2024 మోడల్ డిస్కవరీ స్పోర్ట్ మరియు రేంజ్ రోవర్ ఎవోక్ ఈ ఏడాదికి 50% మరియు 55% వృద్ధిని నమోదు చేశాయి. నాలుగో త్రైమాసికంలో మొత్తం రిటైల్ అమ్మకాలు 854 యూనిట్లుగా ఉన్నాయి. అంటే ఈ ఏడాదిలో ఇది 43% పెరిగినట్లుగా గుర్తించవచ్చు. ఈ సందర్భంగా జేఎల్ఆర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజన్ అంబ మాట్లాడుతూ, గతేడాదిలో, జేఎల్ఆర్ ఇండియా రిటైల్ అమ్మకాల్లో రికార్డులను సృష్టించింది. ఫలితంగా మార్చి 31, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి పూర్తి బలమైన స్థానం లభించింది. రాబోయే రోజుల్లో మా వ్యూహాలను పెంచుకుని వృద్ధిపై మరింత దృష్టి సారిస్తాం. మా ఉత్పత్తి విభాగాల్లో, ముఖ్యంగా రేంజ్ రోవర్ మరియు డిఫెండర్ బ్రాండ్లలో గత ఏడాది మేము సాధించిన సానుకూల లాభాలు భారతదేశంలో అధిక నాణ్యత గల ప్రీమియం లగ్జరీ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ను ప్రతిబింబిస్తున్నాయి. ప్రపంచంలో అత్యంత లగ్జరీ వాహనాలను అందిస్తున్నందున, వాటిని మా వినియోగదారులు ఆదరిస్తున్నందున, వారికి మరింత మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నాము.

## ఇన్వెస్కోతో ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ భాగస్వామ్యం



ముంబై జాయింట్ వెంచర్ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్ఎల్), ఇన్వెస్కో ప్రకటించాయి. అలాగే ఇన్వెస్కో అసెట్ మేనేజ్మెంట్ ఇండియా లమిటెడ్ (ఐఏఎంఐ)లో ఐఐహెచ్ఎల్ 60 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జేవీలో ఇన్వెస్కోకు 40 శాతం వాటా ఉంటుంది. ఐఐహెచ్ఎల్, ఇన్వెస్కో సంస్థలకు స్పాన్సర్ హోదా ఉంటుంది. మారిషస్ ఆధారిత ఐఐహెచ్ఎల్కు పలు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సంస్థల్లో పెట్టుబడులు ఉన్నాయి. దాదాపు 1.6 లక్షల కోట్ల డాలర్ల అసెట్స్ను నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ సంస్థ ఇన్వెస్కోకు భారత విభాగంగా ఐఏఎంఐ ఉంది. 2024 మార్చి 31 నాటికి రూ. 85,393 కోట్ల ఏయూఎం (నిర్వహణలోని అసెట్స్)తో ఇది అయిదో అతి పెద్ద ఫారిన్ అసెట్ మేనేజరుగా, 17వ అతి పెద్ద దేశీ అసెట్ మేనేజరుగా ఉంది. దేశవ్యాప్తంగా 40 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది.

## తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి లోకేశ్

అమరావతి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తమిళనాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. టీడీపీ ఎన్డీఏలో భాగస్వామి కావడంతో తమిళనాడుకు చెందిన బీజేపీ విభాగం.. అక్కడి తెలుగు వారి కోసం నారా లోకేశ్ ను ఆహ్వానించింది. తమిళనాడులో కాస్త ఎక్కువగా తెలుగు వారు ఉండడం వల్ల ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేశ్ తో బీజేపీ ప్రచారం నిర్వహిస్తోంది. అందుకోసం లోకేశ్ గురువారం (ఏప్రిల్ 11) మధ్యాహ్నం దాటాక కోయంబత్తూరుకు బయలుదేరి వెళ్లారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో లోకేశ్ కోయంబత్తూరుకు వెళ్లారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కోయంబత్తూరు ఎంపీ అభ్యర్థి అన్నామలైకి మద్దతుగా నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. కోయంబత్తూరులో తెలుగువారు ఎక్కువగా స్థిరపడిన వారు ఉన్నారు. ఆ ప్రాంతాల్లో నారా లోకేశ్ ప్రచారం చేయడం ద్వారా వారిని తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. అదీకాక కోయంబత్తూర్ సీటును ఎన్డీయే కూటమి చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే అన్నామలై తరవున దేశ వ్యాప్తంగా ఉన్న పేరెన్నికగన్న బీజేపీ నేతలు, ఎన్డీయే పక్షాల లీడర్లు వచ్చి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఆ క్రమంలోనే లోకేశ్ కూడా అన్నామలైకు మద్దతుగా ఏప్రిల్ 11, 12 తేదీల్లో కోయంబత్తూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

తొలి రోజు ఏప్రిల్ 11న రాత్రి 7 గంటలకు పీలమేడు ప్రాంతంలో తమిళనాడు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో నారా లోకేశ్ పాల్గొనబోతున్నారు. మరుసటి రోజు శుక్రవారం ఉదయం 8 గంటలకు సింగనల్లూర్ ఇందిరా గార్డెన్స్లో అక్కడి తెలుగు వ్యాపారులు, పారిశ్రామికవేత్తలతో లోకేశ్ సమావేశం కానున్నారు. అన్నామలైని గెలిపించాలని వారిని కోరనున్నారు. ఆ తర్వాత కోయంబత్తూరు నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. తర్వాత మామూలుగా మంగళగిరి నియోజకవర్గంలో తన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో నారా లోకేశ్ పాల్గొనబోతున్నారు.



# కవితకు మరో షాక్




● తీహార్ జైల్లో కవిత అరెస్ట్ ● ఈ సారి సీబీఐ వంతు ● ఇప్పటికే లిక్కర్ స్కాం కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ● తమ కస్టడీకి ఇవ్వాలంటూ సిబిఐ పిటీషన్ ● ప్రశ్నించేందుకు అనుమతించిన ధర్మాసనం

ఢిల్లీ... ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐ అరెస్ట్ చేసింది. కాగా, లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది.

వరుస షాక్ లు

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న (సోమవారం) దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

# మీకు చేతకాకపోతే చెప్పండి



● పాక్కు రాజ్నాథ్ సింగ్ కౌంటర్ ● సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నారంటూ దాయాది దేశంపై నిప్పులు ● ముష్కర మూకలతో భారత్ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిక ● ఉగ్రవాదాన్ని అరికట్టడంలో పాకిస్థాన్ విఫలం ● కట్టడికి మా సహకారం అందించేందుకు సిద్ధం

ఢిల్లీ: సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది పాకిస్థాన్ ()పై రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ మరోసారి విరుచుకుపడ్డారు. ముష్కర మూకలతో భారత్ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో దాయాది అసమర్థతను ఎద్దేవా చేశారు. అది తమకు చేతకాదని పాక్ భావిస్తే.. ఆ దేశానికి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్రమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ నాటి రోజులను గుర్తుచేసుకుంటూ ప్రతిపక్ష కాంగ్రెస్పై ఆయన విమర్శలు గుప్పించారు. ఎమర్జెన్సీ సమయంలో మా తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు నాకు పెరోల్ కూడా ఇవ్వలేదు. అలాంటిది ఇప్పుడు వారు (కాంగ్రెస్) మమ్మల్ని నియంతలుగా పేర్కొంటున్నారు అని రాజ్నాథ్ దుయ్యబట్టారు. కేంద్రమంత్రి పూర్తి ఇంటర్వ్యూ ఈ సాయంత్రం ప్రసారం కానుంది.

ప్రధాని దిగాలని.. విమానాన్ని దారి మళ్లించారు

ఉగ్రదాడులను ఉద్దేశిస్తూ రక్షణమంత్రి ఇటీవల పాకిస్థాన్కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. దేశంలో శాంతికి విఘాతం కలిగించేందుకు ఏ ఉగ్రవాది అయినా ప్రయత్నిస్తే.. తగిన సమాధానం చెప్తాం. ఒకవేళ వారు పాకిస్థాన్కు పారిపోయినా వదలం. అక్కడికి వెళ్లి మరీ మట్టుపెడతాం అని హెచ్చరించారు. పాకిస్థాన్ లో ఉగ్రవాదుల మిస్టరీ మరణాల వెనుక న్యూదిల్లీ హస్తం ఉందంటూ యూకే మీడియా రాసిన కథనంపై స్పందిస్తూ రాజ్నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయదని, వారి భూభాగాలను ఆక్రమించేందుకు యత్నించదని స్పష్టంగా చెప్పారు.

# బాండ్ల వివరాలివ్వం

● ఆర్టీఐ కింద ఇచ్చేందుకు ఎస్బిఐ నిరాకరణ ● ఇప్పటికే వివరాలను ఎన్నికల కమిషన్కు సమర్పణ ● మార్చి 14న వెబ్సైట్లో ప్రచురించిన ఈసీ




డిల్లీ: ఎన్నికల బాండ్లకు సంబంధించి ఎన్నికల కమిషన్కు ఇచ్చిన వివరాలను సమాచార హక్కు చట్టం ) కింద ఇచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరాకరించింది. ఇప్పటికే ఎన్నికల సంఘం వెబ్సైట్లో వివరాలు అందుబాటులో ఉండగా.. విశ్వసనీయ సమాచారం అంటూ కారణం చూపి సమాచార హక్కు చట్టం కింద దాఖలైన దరఖాస్తును తిరస్కరించింది.

ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. బాండ్ల వివరాలను ఎన్నికల సంఘం వెబ్సైట్లో అందుబాటులో ఉంచాలని ఎస్బీఐని ఆదేశించింది. దీంతో బ్యాంక్ సమర్పించిన వివరాలను ఈసీ మార్చి 14న తన వెబ్సైట్లో ప్రచురించింది. ఈనేపథ్యంలో ఆర్టీఐ కార్యకర్త కమోండోర్ (రిటైర్డ్) లోకేశ్ బాత్రా ఎస్బీఐకి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నారు. సుప్రీం ఆదేశాల ప్రకారం ఈసీకి సమర్పించిన ఎన్నికల బాండ్ల సమాచారాన్ని అందివ్వాలని మార్చి 13న ఆర్టీఐ కింద దరఖాస్తు చేసుకున్నారు.

బాత్రా దరఖాస్తును ఎస్బీఐ తిరస్కరించింది. సమాచారహక్కు చట్టంలోని రెండు క్లాజులను ప్రస్తావిస్తూ విశ్వసనీయ సమాచారం, వ్యక్తిగత వివరాలు ఉన్న కారణంగా తాము దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు ఎస్బీఐ పేర్కొంది. ఎన్నికల బాండ్ల విషయంలో ఎస్బీఐ తరఫున సుప్రీంకోర్టులో వాదించిన సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు ఫీజు రూపంలో ఎంత చెల్లించారన్న వివరాలనూ బాత్రా కోరాగా.. ఆ వివరాలనూ సమర్పించేందుకు ఎస్బీఐ నిరాకరించింది. ఈసీ వెబ్సైట్లో ఉన్న వివరాలను ఇవ్వడానికి ఎస్బీఐ తిరస్కరించడం విచిత్రంగా ఉందంటూ బాత్రా పేర్కొన్నారు. ప్రజల పన్నులతో ఫీజు చెల్లించి.. దానికి సంబంధించిన సమాచారం నిరాకరించడాన్ని తప్పుబట్టారు.

## షబ్బీర్ అలీ నివాసానికి ముఖ్యమంత్రి రాక

### రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుషబ్బీర్ అలీ నివాసానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం వచ్చారు.

షబ్బీర్ అలీతో పాటు కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ పర్వదినం సందర్భంగా షబ్బీర్ అలీని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం, కొద్దిసేపు అక్కడే గడిపారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిములు అక్కడే ముఖ్యమంత్రి కి రంజాన్ శుభాకాంక్షలు సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్కు రాష్ట్రంలో 14 సీట్లు రావడం ఖాయం



● మల్కాజ్గిరలో సైతం విజయం తథ్యం ● ఆరు పథకాలతో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపే ● టిఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదు ● మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి రెండున్నర దశాబ్దాలుగా ప్రజల్లో ఉన్నారు ● మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్లో సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యం ● సీనియర్ కాంగ్రెస్ నాయకులు హస్మతుల్లా ఖాద్రీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో 14 సీట్లు గెలుపొందడం ఖాయమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు హస్మతుల్లా ఖాద్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీల అమలతో తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి కనుమరుగైపోయిందని అన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పైన బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేక రైతులను రెచ్చగొడుతూ డబ్బులు ఇచ్చి పొలాలు ఎండబెట్టి ప్రదర్శనలు చేస్తూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తో సహా రాష్ట్ర మంత్రులు ప్రతిరోజు 18 గంటలు పని చేస్తూ రాష్ట్ర అభివృఎద్ధి కోసం నిరంతరం కృఎషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు అధికారాన్ని అనుభవించిన భారత రాష్ట్ర సమితి అవినీతిలో కూరుకుపోయిందని ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతితో పాటు ఫోన్ టాపింగ్ వ్యవహారంతోపాటు ధరణి ఇతర భూముల వ్యవహారాలతో లక్షల కోట్ల రూపాయలు సంపాదించుకొని తెలంగాణ ప్రజానీకాన్ని రక్తం తాగి పీల్చి పిప్పి చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు అధికారాన్ని అనుభవించిన భారత రాష్ట్ర సమితికి పోటీ చేసేందుకు అభ్యర్థులు లేక డమ్మీ అభ్యర్థులను నిలబెట్టి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్ హరీష్ రావులు రాష్ట్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి పై, మంత్రులపై ఇతర నాయకులపై అనవసరపు విమర్శలు చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి ఎంపీగా పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డి రెండున్నర దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటివరకు దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం నుండి సునీత మహేందర్ రెడ్డి భారీ ఆదిత్యంతో విజయదుందిబి మ్రోగిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పాలనలో మాలలకే అధిక ప్రాధాన్యత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ పాలనలో మాలలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృఎష్ణ మాదిగ మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు మాదిగ పల్లెలకు వస్తే తరిమికొడతామని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్పై మాదిగలు తీవ్ర అసంతృఎప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. మాదిగపల్లెలకు ప్రచారానికి రాకపోవడం కాంగ్రెస్కు మంచి చేయదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాలలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనేది అక్షర సత్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలకు మూడు పార్లమెంట్ టికెట్లు ఇవ్వకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకోవడానికి మాత్రమే దామోదర రాజనర్సింహకు పదవి ఇచ్చారని విమర్శించారు. బాబు జగ్జీవన్రామ్ భవన్ ఆవిష్కరణ ఆహ్వాన పత్రికలో దామోదర రాజనర్సింహ పేరు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్కు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ఆ పార్టీ నేతలు మాదిగ పల్లెలకు వచ్చి ఓట్లు ఎలా అడుగుతారో చూస్తామన్నారు.

## కలవపూడి శివ మజీద్లో ప్రార్థనలు



పశ్చిమగోదావరి: అన్ని మతాలను గౌరవిస్తూనే సమాజ అభివృఎద్ధి కృఎషి చేయాల్సిన అవసరం ఉందని ఉండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) ఉండి ప్రస్తుత ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి అన్నారు. రంజాన్ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆకివీడు రైల్వే స్టేషన్ రోడ్ నందు అన్వరి మసీద్ లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలవపూడి శివ మాట్లాడుతూ భారతదేశమంటేనే సర్వ సంఘమాల మేలవింపుకు ప్రతిరూపమని అన్నారు. గంగా జమున తహసిబ్ అన్నట్లు అన్ని మతాలను గౌరవిస్తూ ఎవరి మత అభివృఎద్ధికి వారు కృఎషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఉండి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరుణంలో ముస్లిం మతస్తులు తనకు మద్దతు తెలుపడం పట్ల ఆయన కృఎతజ్ఞతలు తెలిపారు. తనను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తే మైనార్టీల అభివృఎద్ధికి కృఎషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారి నెల రోజులు అవుతున్నప్పటికీ ఇప్పటి వరకు స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల డిస్క్వాలిఫికేషన్ తప్పదన్నారు. తాము అసెంబ్లీకి వెళ్లి పిటిషన్ ఇద్దామంటే సెక్రటరీ బాత్రూంలో దాక్కున్నారని ఎద్దేవా చేశారు.

# ఎడాపెడా ఏజెన్సీల దుర్వినియోగం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::ఈడి కేసులో అరెస్టై, తీహార్ జైలు లో జుడీషియల్ కస్టడీ లో ఉన్న కవిత ను గురువారం సిబిఐ అరెస్టు చేయడ విస్మయానికి, ఆశ్చర్యానికి గురి చేస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు మరియు ఎలక్షన్ కమిషన్ సమన్వయ కమిటీ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ పేర్కొన్నారు.ఇది బిజెపి విచ్ హంట్ అంటూ వ్యాఖ్యానించారు.

తప్పు చేసిన వారు శిక్షార్హులే, కాదన డము లేదు అని నిరంజన్ పేర్కొన్నారు.కానీ కవిత కుమారుడి పరీక్షల నేపథ్యంలో మానవతా దృఎక్పథంతో తాత్కాలిక బెయిల్ మంజూరు కోరినా ఇవ్వకపోవడ ప్రజలు హర్షించరు అని ఆయన చెప్పారు.ఢిల్లీ లిక్కర్ కేసు చార్జ్ షీట్ లో 15 డిసెంబర్ 2022 న కవిత పేరును చేర్చిన ఏజెన్సీలు , ఇన్ని రోజులు కాలయాపన చేసి తీరా సార్వత్రిక ఎన్నికల సమయంలో అరెస్టు చేసి అటు కేజ్రీవాల్, ఇటు కవిత కు బెయిల్ రాకుండా చేయడతో విచారణ సంస్థల నిబద్ధత ప్రశ్నార్థకంగా మారి, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ చెప్పు చేతుల్లో నడుస్తున్నాయని ఋజువు అవుతుందన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బద్ద శత్రువులు అని ,బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి పై అలుపెరుగని పోరాటం చేసి బహిర్గతం చేస్తామన్నారు.

ఈడి కేసులో అరెస్టై, తీహార్ జైలు లో జుడీషియల్ కస్టడీ లో ఉన్న కవిత ను సిబిఐ అరెస్టు చేయడము విస్మయానికి, ఆశ్చర్యానికి గురి చేస్తోందన్నారు.

# పూలేకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా గురువారం ఉదయం 11 గంటలకు మూసాపేట్ లోని తూము వినయ్ కుమార్ కార్యాలయం యందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు పట్నం రినీశ్ రెడ్డి. వారితోపాటు బీసీ, ఓ బి సి సోదర, సోదరీమణులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఇరువురు మాట్లాడుతూ జాతి ప్రగతికి నిత్య స్ఫూర్తి ప్రదాత బడుగు బలహీన వర్గాల కోసం జీవితమంతా ఒంటరిగా పోరాడిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబావూలే చేసిన సేవలను కొనియాడారు. అటువంటి మహనీయులను నిత్యం స్మరించుకుంటూ వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని వారు పిలువునిచ్చారు, ఒక యువకుడి క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి తల్లిదండ్రులకు టి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరియు పట్నం రినీష్ రెడ్డి కూడా వారికి ఆర్థిక సాయం అందజేస్తానని తెలియ జేశారు, అదేవిధంగా ఎంపీ ఎన్నికలు అయిపోయాక సీఎం రిలీఫ్ ఫండ్నీ కూడా వచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని పట్నం రినీష్ రెడ్డి తూము వినయ్ కుమార్ కి బాధితుడి కుటుంబానికి తెలియజేశారు.

## చేవెళ్లలో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాను విజయం సాధించడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని బిజెపి నేతలు పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి కంటెస్టెంట్ అభ్యర్థి ఎం రవి కమార్ యాదవ్, మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆమోదించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముచ్చటగా మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ కావడం ఖాయం అని ఆయన తెలిపారు. భారత స్వతంత్రం వచ్చినప్పటి నుంచి కూడా దేశంలో ఏ ప్రధానమంత్రి చేపట్టని ప్రయోగాత్మక కార్యక్రమాలు చేపట్టి దేశ ప్రజలకు ఎనలేని సేవలు అదించిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ డాక్టర్ నరేష్ కొరడాల, నాయకులు కేశవరావు, నర్సింగరావు మహిళా నాయకురాలు లలితా తదితరులు పాల్గొన్నారు.



## నిన్నటి వాలంటీర్లు నేడు మా కార్యకర్తలు

**రాజీనామాలపై స్పందించిన మంత్రి ధర్మాన**

శ్రీకాకుళం... ఏపీలో వాలంటీర్లపై రచ్చ కొనసాగుతోంది. ఈ వ్యవహారంపై అధికార– విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదిరిపాకాన పడింది. వాలంటీర్లను పార్టీ కార్యకలాపాలకు వైసీపీ వినియోగించుకుంటుందనేది టీడీపీ మొదటి నుంచి చెబుతున్నమాట. అధికార పార్టీకి చెందిన నేతల సమావేశాల్లో వాలంటీర్లను పూర్తిగా వినియోగించుకోవాలని, వారంతా పార్టీ కార్యకర్తలేనని చెప్పుకొచ్చారు. తాజాగా మంత్రి ధర్మాన ప్రసాదరావు కీలక వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్లు అందరూ రాజీనామా చేశారని, వారంతా పార్టీ నేతలు, కార్యకర్తలేనన్నారు. మంత్రి వ్యాఖ్యలతో వాలంటీర్ల లోగుట్టు బయటపడింది. శ్రీకాకుళం జిల్లా గార మండలం లింగాలవలస గ్రామానికి మంత్రి ధర్మాన ప్రసాదరావు వచ్చారు. రాజీనామా చేసిన వాలంటీర్లతో సభ జరిగింది. దీనికి మంత్రి ధర్మాన హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్లకు సమయం అయిపోయిందని, వారిని రెచ్చగొట్టి మరీ వైసీపీ రాజీనామాలు చేయిస్తోందని ఆరోపించారు టీడీపీ నేతలు. అంతేకాదు మరో అడుగు ముందుకేసిన టీడీపీ అధినేత చంద్రబాబు, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్ల వ్యవస్థను తొలగించదని క్లారిటీ ఇచ్చారు. అంతేకాదు జూన్ నుంచి నెలకు పది వేల రూపాయలు ఇస్తున్నట్లు ఉగాది రోజున ప్రకటించారు. దీంతో వాలంటీర్లు ఆలోచనలో పడ్డారు. మొత్తం వాలంటీర్ల వ్యవస్థలో ఒకవంతు కూడా రాజీనామా చేయలేదన్నది అసలు విషయం. ఇదే క్రమంలో రాజీనామా చేసిన వాలంటీర్లను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు మంత్రి ధర్మాన. వారంతా రాజీనామా చేశారని, మీరంతా తమ పార్టీ నేతలే అంటూ వాళ్లని మభ్యపెట్టడం మొదలుపెట్టారు.

# మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్

**● ఎన్నికల్లో కూటమిదే విజయం ● దుర్మార్గమైన పాలనను తరిమి కొట్టేందుకే ఈ పొత్తులు ● ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలి ● కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



అంబాజీపేట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికలు లాంఛనమే. కూటమే గెలుస్తుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో గురువారం నిర్వహించిన ప్రజాగళం సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్తో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇది చాలా కీలక సమయం. ఐదేళ్ల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు చెక్ పెట్టే సమయం వచ్చిందన్నారు. చట్టబద్ధంగా కులగణన చేపడతాం. బీసీలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా. సబ్ ప్లాన్ ద్వారా బీసీలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు తీసుకొస్తాం. ఆదరణ పథకం కింద రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం. వరికి గిట్టుబాటు ధర కల్పిస్తాం, కొబ్బరి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. వైకాపా పాలనలో ఏ ఒక్క కుటుంబానికి న్యాయం జరగలేదు. సిద్ధం.. సిద్ధం అంటున్న వారికి యుద్ధం ఇద్దామని పవన్ చెప్పారు. మూడు జెండాలు వేరైనా లక్ష్యం ఒక్కటే. రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ప్రజలు సహకరించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

**దుర్మార్గమైన పాలనను తరిమి కొట్టేందుకే ఈ పొత్తులు :** దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వం నుంచి ఏపీని కాపాడటానికే తెలుగుదేశం – జనసేన – బీజేపీ మూడు పార్టీలు కలిసి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం అంబాజీపేటలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలువునిచ్చారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు పెంచారని మండిపడ్డారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు. మంచి నీళ్లు అడిగితే కోనసీమ వాసులు కొబ్బరి నీళ్లు ఇచ్చే మంచి సంస్కారం ఇక్కడ ఉందని కానీ కోనసీమ జిల్లాలో ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. జగన్ ఒక్క డీఎస్సీ ఇవ్వలేదని, ఉద్యోగాలు ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అన్ని రంగాలను కోలుకోలేని దెబ్బతీశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులకు ఇవ్వాల్సిన నిధులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారని విరుచుకుపడ్డారు. దళితులకు విదేశీ విద్య రద్దు చేశారన్నారు. 6 వేల మంది దళితులపై కేసులు పెట్టారని వాపోయారు.

**మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్ :** 186 మంది దళితులను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కాపులకు న్యాయం చేస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరదల సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కొబ్బరి పరిశ్రమలు ఏర్పాటుచేసి పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**జగన్ మాఫియాను ఏపీ నుంచి తన్ని తరిమేస్తాం :** జగన్ మాఫియాను ఏపీ నుంచి తన్ని తరిమేస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం నాడు అంబాజీపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ మోహన్ రెడ్డి పై పై పవన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డొక్కా సీతమ్మ పుట్టిన నేల ఇదని చెప్పారు. ఈ సందర్భంగా పూలే జయంతి, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ సీమగా ఉన్న కోనసీమను జగన్ కలహాల, కొట్లాట సీమగా చేశారని మండిపడ్డారు. రాజకీయ దురందురుడు చంద్రబాబు అని కొనియాడారు. కోనసీమలో క్రాప్ హాలిడే రాకుండా చూసుకుంటామని మాటిచ్చారు. కోనసీమకు ఇచ్చిన హామీలను జగన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2022 జూలైలో జగన్ ఇక్కడ పర్యటించిన సమయంలో రూ. 30 కోట్లు హామీలిచ్చి ఒక్క రూపాయి కూడా ఎందుకు



విడుదల చేయలేదని నిలదీశారు. ఆడబిడ్డలకు రక్షణ కల్పించలేని వైసీపీ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి అవసరం లేదని పవన్ కళ్యాణ్ అన్నారు.

**కొబ్బరి పంటను కాపాడుతాం :** కోనసీమలో పెద్ద కొడుకుగా ఉండే కొబ్బరి చెట్టు దిగుమతి ఇప్పుడు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కొబ్బరి పంటను కాపాడుతామని హామీ ఇచ్చారు. గంగా భవానీ కొబ్బరి బొండాలు కోనసీమ రైతులకు అందిస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ విదేశీ విద్యను పునరుద్ధరిస్తామన్నారు. తన అన్న చిరంజీవి జనసేన కోసం ఐదు కోట్ల రూపాయలు విరాళం ఇచ్చారని గుర్తుచేశారు. చిరంజీవి తనకు స్కిల్ డైవలప్మెంట్లో శిక్షణ ఇవ్వటం వల్ల కోట్లాది ప్రజల ముందు నిలబడి మాట్లాడుతున్నానని అన్నారు. చంద్రబాబు తనకు పెద్దన్నలాగా వ్యవహరించి స్కిల్ డైవలప్మెంట్ శిక్షణ ఇవ్వాలని కోరారు. తమ సొంత డబ్బు కౌలు రైతులకు ఇచ్చామని గుర్తుచేశారు. కోనసీమలో రైలు వెళ్లేలా కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో జనసేన – తెలుగుదేశం – బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. జనసేన ఓట్లు టీడీపీ, బీజేపీ అభ్యర్థులకే వేయాలని పవన్ కళ్యాణ్ కోరారు.

# ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

**● వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజల బ్రతుకులు అంధకారం ● మహిళలకు ఎక్కడా రక్షణ లేదు ● ప్రజా ప్రభుత్వ స్థాపనే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి లక్ష్యం ● చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి**



తెనాలి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కోరారు. నిజం గెలవాలి తెనాలి నియోజకవర్గం కొలకలూరు గ్రామంలో పర్యటన సందర్భంగా తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, గ్రామస్తులతో భువనేశ్వరి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ వైసీపీ 5ఏళ్ల పాలనలో రాష్ట్ర పరువు గంగపాలైంది. దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ పరువును వైసీపీ నేతలు తీసేశారు. రాష్ట్ర సచివాలయాన్ని సైతం తాకట్టు పెట్టి వైసీపీ నేతలు తమ జేబులను నింపుకున్నారు. మరోసారి వారికి అధికారం వస్తే ఇంక ఏమేమి తాకట్టు పెడతారో చెప్పలేని పరిస్థితి. వైసీపీ పాలనలో రాష్ట్ర యువత భవిష్యత్తు సర్వనాశనమైంది. రాష్ట్రానికి ఒక్క కంపెనీని తీసుకురాలేదు. ఒక్క పెట్టుబడి కూడా రాలేదు. రాష్ట్ర యువతకు వైసీపీ నాయకులు గంజాయి, డ్రగ్స్ అలవాటు చేసి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం, మహిళలపై అకృత్యాల్లో వైసీపీ ప్రభుత్వం ఏపీని నంబర్ వన్ స్థానంలో నిలిపింది. మత్తు పదార్థాలకు బానిసలైన యువత, వైసీపీ నాయకులు మహిళలపై దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండాపోయింది. చంద్రబాబు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన అనంతరం ఏపీకి ముఖ్యమంత్రిగా సేవలందించిన కాలంలో అవిశ్రాంతంగా పనిచేశారు. రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశారు. వివిధ సామాజికవర్గాలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేసి అందరికీ న్యాయం చేశారు. ఏపీకి కంపెనీలు, పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించారు. పోలవరం ప్రాజెక్టును 72శాతం చంద్రబాబు పూర్తిచేస్తే వైసీపీ నాయకులు పోలవరాన్ని గోదావరిలో ముంచి నాశనం చేస్తున్నారు. ఒక్క పని కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తిచేయలేదు. చంద్రబాబు తెచ్చిన కంపెనీలను రాష్ట్రం నుండి తరిమేయడం, ప్రాజెక్టులను ధ్వంసం చేయడమే వైసీపీ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది. పోలవరాన్ని పూర్తిచేయకుండా రైతాంగాన్ని, రాష్ట్ర ప్రజలను వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వేధిస్తోంది. ఇలాంటి ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు.

# ప్రచారంలో పాల్గొంటున్న ఉద్యోగులు

**● ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహారాలు ● అభ్యర్థుల ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగులు ● ఇప్పటికే పలువురు ఉద్యోగులపై వేటు ● నిబంధనలు తెలిసి చేస్తున్నారునే ఆరోపణలు ● క్షుణ్ణంగా విచారణ చేస్తున్న ఈసీ ● అతిక్రమిస్తే వారిపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు**

రాష్ట్రంలో ఎన్నికలు వేడి ప్రారంభమైంది. ఇప్పటికే అన్ని పార్టీల నాయకులు వారి స్థాయిలో ప్రచారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పలువురు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఉద్యోగులు ప్రచారంలో పాల్గొని సస్పెండ్ అవుతున్నారు. రాజకీయం అనేది ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించదు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవరు ఎన్నికల ప్రచారంలో పాల్గొన రాదు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే వారి పై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంది. ఎన్నికల నియమావళి తెలిసి కొందరు నాయకులు నిబంధనలకు విరుద్ధంగా ఓ పార్టీ కి పని చేస్తున్నారు. పార్టీ ప్రచారంతో పాటు వారి పనులు వీరే భుజాన వేసుకుని చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ ప్రచారం, వారి సమాచారం గ్రూప్ లో పంపి ఇలా విచారణ ఎదుర్కొంటున్న వారు కొందరైతే.. సస్పెండ్ గురై ఇంట్లో ఉన్న వారు మరికొందరు. తెలిసి చేస్తున్న వారితో పాటు తెలియక జరిగి ఇబ్బందులు పడుతున్నారు వారు కూడా ఉన్నారు. రాజకీయ నాయకులు వారి అవసరం కోసం ప్రభుత్వ ఉద్యోగులను వాడుకుంటుంటే.. పదవులు వచ్చాక మీకు ఏం కాకుండా చేస్తామని హామీలు ఇచ్చిన వారు ఉన్నారు. పదవి రాకపోతే వారి పరిస్థితి ఏంటనేది గుర్తించడం లేదు ఉద్యోగులు. ప్రభుత్వ ఉద్యోగి, అనుబంధ శాఖల ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీ తరవున ప్రచారంలో పాల్గొన్న, పార్టీ కార్యక్రమాలలో ఉన్న, సామాజిక మాధ్యమాలతో పాటు వ్యక్తి గతంగా ప్రచారం చేసిన అందుకు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను ఎన్నికల కమిషన్ లేదా ఆయా జిల్లాల డీఈవో ( జిల్లా ఎన్నికల అధికారి) నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ దీనిపై విచారణ చేస్తుంది. సాక్షాదారాలు పరిశీలించిన తరువాత అది నిజమైతే జిల్లా ఎన్నికల అధికారికి లేదా స్థానిక ఆర్వో కు నివేదిక ఇస్తారు. ఇటీవల కాలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వచ్చే నాయకులు ఉద్యోగి ఇంటికి వచ్చి మాట్లాడిన, ప్రచారం చేసిన గిట్టని వారు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై విచారణ కమిటీ సభ్యులు పూర్తి స్థాయిలో విచారణ అనంతరం చర్యలు తీసుకుంటారు. ఉద్యోగి నుంచి సైతం వివరణ తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటికే చాలా విభాగాల ఉద్యోగులు సస్పెండ్ కు గురైయ్యారు. అప్రమత్తంగా వ్యవహరించకపోతే ఉద్యోగులే బలవ్వక తప్పదని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తున్నారు.

# స్టేఆర్డర్ కాపీ తెచ్చేలోగానే ఇల్లు కూల్చేశారు

**● యువనేత ఎదుట చేనేత ప్రముఖుడి ఆవేదన**
**● తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ భేటీ**

మంగళగిరి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.



మంగళగిరికి చెందిన తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ గురువారం భేటీ అయ్యారు. మంగళగిరి 4వవార్డులో నివసిస్తున్న జంజనం మల్లేశ్వరరావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారి కుటుంబసభ్యులు యువనేతకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలతోపాటు చేనేతలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. గతఏడాది అక్టోబర్ 5వతేదీన నిర్మాణంలో ఉన్న తమ భవనాన్ని ఎమ్మెల్యే ఆర్కే ప్రోద్బలంతో అధికారులు కూల్చివేశారని ఆవేదన చెందారు.

తమ ప్రాంత వాసులంతా దశాబ్దాలుగా ఎండోమెంట్స్ భూముల్లో నివాసం ఉంటున్నామని తెలిపారు. తాము ఇల్లు నిర్మించుంటుండగా నిలిపివేయాలని ఎండోమెంట్ అధికారులు నోటీసులు జారీచేశారు. వెంటనే తాము హైకోర్టుకు వెళ్లగా స్టే ఇచ్చింది. సంబంధిత కాపీని తెచ్చేలోపుగా అధికారులు నిర్మాణంలో ఉన్న భవనాన్ని కూల్చివేశారని వాపోయారు. లోకేష్ స్పందిస్తూ జగన్, ఆయన సామంతరాజులకు తెలిసింది కూల్చివేతలు మాత్రమేనని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఎండోమెంట్స్ వారికి ప్రత్యామ్నాయ భూమి చూపించి, దీర్ఘకాలంగా నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలిచ్చేలా తాము చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చేనేతల ఎదుర్కొంటున్న సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం చూపుతామని యువనేత హామీ ఇచ్చారు.

ముఖ్యంగా చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దుచేస్తామని, ముడిసరుకు సబ్సిడీతోపాటు చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అనంతరం 14వవార్డుకు చెందిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాండ్రు శ్రీనివాసరావును ఆయన కార్యాలయంలో యువనేత



కలుసుకున్నారు. లోకేష్ మాట్లాడుతూ మంగళగిరి చేనేతలపై తమకు ప్రత్యేకమైన ప్రేమ ఉందని, వారికి ఏ కష్టమొచ్చినా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని అన్నారు. అందులో భాగంగానే మంగళగిరిలో 25 అత్యాధునిక మగ్గాలతో వీవర్స్ శాలను ఏర్పాటుచేశామని, టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే తన సంకల్పమని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి మంచి మెజారిటీతో అసెంబ్లీకి పంపాలని లోకేష్ కోరారు.

# అందరికీ అన్ని సంక్షేమ పథకాలు

**64వ డివిజన్లో ఓట్లు అభ్యర్థించిన వెలంపల్లి, కేశినేని నాని పాల్గొన్న మల్లాది విష్ణు, సర్నాల తిరుపతిరావు**

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు,ఎంపీ అభ్యర్థి కేశినేని నాని గురువారం నియోజకవర్గంలో స్థానిక 64వ డివిజన్ కుందా వారి కండ్రిక తదితర ప్రాంతాలలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ, శ్రీరాములు, మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న హయాంలో చేకూరిన లబ్ధిని వివరిస్తూ కరపత్రం అందచేసి ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడితూ డివిజన్ పర్యటనలో భాగంగా 64వ డివిజన్ పరిధిలో పర్యటించడం జరిగిందన్నారు. వైస్సార్సీపీ హయాంలో డివిజన్ డివిజన్ అభివృద్ధి జరిగిందన్నారు. అందరం కలిసి ప్రజల వద్దకు వెళ్లడం జరిగిందన్నారు. కేశినేని నాని మాట్లాడుతూ ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని, వైస్సార్సీపీ అభ్యర్థులు గెలిపించాడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో



64వ డివిజన్ సీనియర్ నాయకులు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మేలు చేసిన ప్రభుత్వానికి అండగా నిలవండి

**● అభివృద్ధి, సంక్షేమ పాలనకు మద్దతునివ్వండి ● సారవకోట మండలం పెద్ద లంబ, గోవర్ధన పురం పంచాయతీల్లో నరసన్నపేట వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారం ● సంక్షేమ..అభివృద్ధి పాలనకు ఓటు వేయండి ● జలుమూరు మండలంలో ముమ్మరంగా వైసీపీ ఎన్నికల ప్రచారం**



సారవకోట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు అండగా నిలబడి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ పిలువునిచ్చారు. గురువారం సాయంత్రం సారవకోట మండలం పెద్ద లంబ, గోవర్ధన పురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల ముందు దొంగ హామీలతో మీ ముందుకు వస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని హితువు పలికారు. మీ కుటుంబానికి మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు మద్దతు తెలపాలని కోరారు. ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అలాగే ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను ఆశీర్వదించాలని వీరు కోరారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన ప్రజలు నుండి విశేష స్పందన లభించింది. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, వరుదు దేవీప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు , అసిరయ్య, సర్పంచ్ షణ్ముఖరావు సర్పంచులు ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**సంక్షేమ..అభివృద్ధి పాలనకు ఓటు వేయండి :** ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పాలనకు ఓటు వేయాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు, సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ లు పిలువునిచ్చారు. గురువారం జలుమూరు మండలం జోనంకి, దరివాడ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం విడిచి పారిపోయిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పదవీ దాహంతో ఇప్పుడు ప్రజలు గుర్తుకు వచ్చి అబద్ధపు మాటలు చెప్పి అధికారం రాబట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి మాటలు ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితులో లేరని వీరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఏ సిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు పాగోటి రాజప్పల నాయుడు ఏఎంసీ చైర్మన్ పెరుమళ్ళ తవిటి నాయుడు, పైడి విటల్ రావు, జె సి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ , దాము మన్మధరావు వెలమల అసిరినాయుడుతోపాటు స్థానిక సర్పంచ్, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి గురువిల్లి రమణి, ఎంపీటీసీ పొన్నాన విజయ్ కుమార్, సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీలో సంధ్యకు అవార్డు

**జేఎన్టి యు హెచ్ డాక్టోరల్ డిగ్రీ ప్రదానం**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జేఎన్టీయూ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్లో సందెల సంధ్య ప్రొఫెసర్ అర్చన గిరి పర్యవేక్షణలో బయోటెక్నాలజికల్ ఇంటర్వెన్షన్స్ ఫర్ ఎనాహాన్సడ్ ప్రొడక్షన్ ఆఫ్ కర్క్యుమనైడ్స్ ఫ్రమ్ హైరీ రూట్ కల్చర్స్ ఆఫ్ కర్కుమా లోంగా లిన్ అనే అంశంపై చేసిన పరిశోధన గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. బయోటెక్నాలజీ యొక్క సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పసువును దివ్య ఔషధంగా ఉపయోగించే కర్కుమానాయిడ్స్ ఉత్పత్తి మెరుగ్గా పొందడానికి తన పరిశోధన గ్రంథం ఉపయోగపడుతుందని తెలిపారు. తన ప్రాథమిక విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై పదవ తరగతి వరకు సూర్యాపేట గురుకుల పాఠశాల, ఇంటర్మీడియట్ నల్గొండలోని గురుకుల కళాశాలలో, ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాల స్టాన్ ఫోర్డ్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కాకతీయ కళాశాలలో పూర్తి చేసింది.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ యొక్క పరిశోధన గ్రాంట్స్ కు దరఖాస్తు చేయగా తన ప్రతిభను గుర్తించి అకాడమిక్ మెరిట్ ఆధారంగా రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్కు ఎంపికై జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో పరిశోధన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ మరియు సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ లను పూర్తిచేసి పలు జాతీయ అంతర్జాతీయ పబ్లికేషన్స్ మరియు కాన్ఫరెన్స్ లలో తమ పరిశోధన పత్రాలు సమర్పించారు. చిన్నప్పటి పట్టుదల, క్రమశిక్షణ, చదువుపై మక్కువతో అనుక్షణం కష్టపడి చదువుకుని తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో వెనకడుగు వేయకుండా డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో అతిథి అధ్యాపకులుగా విధులను నిర్వహిస్తున్నారు. డాక్టోరల్ డిగ్రీ పొందిన సందర్భంగా తమ కుటుంబ సభ్యులు, యూనివర్సిటీ ఆచార్యులు , అధికారులు, సహచర అధ్యాపకులు, విద్యార్థి నాయకులు, పరిశోధన విద్యార్థులు, మిత్రులు, మరియు పలువురు ఉద్యోగులు, విద్యార్థినివిద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి కన్వీనర్ల నియామకం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి కన్వీనర్ గా డాక్టర్ మల్లారెడ్డి నియమిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బిజెపి కార్యాలయ కార్యదర్శి ప్రకటన విడుదల చేశారు. మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి రాజీనామా చేసిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ అధిష్టానం మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి కన్వీనర్ గా డాక్టర్ మల్లారెడ్డి, కో కన్వీనర్లుగా యంజాల పద్మయ్య ప్రసన్న నాయుడు లను నియమించారు. గత మేడ్చల్ అర్బన్ జిల్లా కమిటీలో అధ్యక్షుడు మినహా మిగిలిన పదవుల్లో ఉన్న వారందరూ యధావిధిగా కొనసాగుతారని బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

సూర్య
features@suryaa.com

కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
శుక్రవారం
12 ఏప్రిల్ 2024





# లోక్‌సభ ఎన్నికల్లో

# ఫిల్మీ టచ్

## బరిలో సినీ, టీవీ నటీనటులు

## వివిధ పార్టీల నుంచి 20 మందికి పైగా పోటీ

**సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వారు చాలా మంది ఉంటారు. అందులో చాలా మంది పార్టీలు కూడా పెట్టగా.. మరికొందరు వివిధ పార్టీల్లో చేరి గెలుపోటములను చవిచూశారు. అయితే గెలిచిన వారు రాజకీయాల్లో కొనసాగుతుండగా.. ఓటమి పాలైన వారు కొందరు అలాగే రాజకీయాల్లో ఉండగా.. మరికొందరు మాత్రం వెండితెర వైపు వెళ్లారు. ఈ క్రమంలోనే ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నటీనటుల సంఖ్య భారీగానే ఉంది. ఇందులో కొందరు గతంలో కూడా ఎన్నికల్లో పోటీ చేయగా.. మరికొందరు మాత్రం ఈసారి ఎన్నికలతోనే తమ రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అయితే ఇందులో ఎక్కువ మంది అధికారంలో ఉన్న బీజేపీలోనే ఉండటం గమనార్హం.**

*లోక్‌సభ ఎన్నికల బరిలో సినీ, టీవీ నేపథ్యమున్న నటులు 20 మందికి పైగా వివిధ పార్టీల నుంచి పోటీ చేస్తున్నారు. ఇందులో ఎక్కువ మంది భాజపా తరపున రంగంలోకి దిగారు. ఇప్పటికే రాజకీయంగా అనుభవం సంపాదించి పార్లమెంటు ఎగువ, దిగువ సభలకు ప్రాతినిధ్యం వహించిన వారితోపాటు, తొలిసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నవారూ ఇందులో ఉన్నారు.*

### డ్రీమ్ గర్ల్ హేమమాలిని



తమిళనాడులో పుట్టి హిందీ చిత్రసీమను ఏలిన ఆమె భాజపా తరపున రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన తర్వాత 2014 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఇప్పుడు ఉత్తర్ ప్రదేశ్‌లోని మథుర నుంచి వరుస గా మూడోసారి పోటీ పడుతున్నారు

### స్మృతి ఇరానీ



. సినీ, టీవీ నటిగా, మోడల్‌గా గుర్తింపు పొంది రాజకీయాల్లోకి వచ్చిన స్మృతి ఇరానీ ఉత్తర్ ప్రదేశ్‌లోని అమేఠీ నుంచి మూడోసారి భాజపా తరఫున బరిలోకి దిగారు. 2014లో ఇదే నియోజకవర్గంలో రాహుల్ గాంధీ చేతిలో 1.07 లక్షల తేడాతో ఓడిపోయిన ఆమె 2019లో 54,731 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

### కంగనా రనౌత్



హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ తొలిసారి ఎన్నికల బరిలో దిగారు. ప్రధాని మోదీ మద్దతుదారుగా బలమైన ముద్ర పొందిన ఆమె ఆ పార్టీలో చేరక ముందే కమలం టికెట్ దక్కించుకున్నారు.

### టీవీ రాముడు అరుణ్ గోవిల్



మేరఠ్ నుంచి టీవీ రాముడు అరుణ్ గోవిల్ భాజపా తరఫున అదృష్టాన్ని పరీక్షించుకుం టున్నారు.

### రవికిషన్



రేసు గుర్రం సినిమాలో మద్దాలి శివారెడ్డి పాత్రతో తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన రవికిషన్ గోరఖ్‌పూర్ నుంచి వరుసగా రెండోసారి బరిలోకి దిగారు.

### నవనీత్ కౌర్ రాణా



యమదొంగ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి నాట్యం చేసిన పంజాబీ అమ్మాయి నవనీత్ కౌర్ రాణా మహారాష్ట్రలోని అమరావతి నుంచి వరుసగా రెండోసారి తలపడుతున్నారు.

### శతృఘ్న సిన్హా



తూటాలా పేలే డైలాగులతో షాట్‌గన్‌గా పేరు తెచ్చుకున్న సీనియర్ సినీ నటుడు, అసన్‌సోల్ సిట్టింగ్ ఎంపీ శతృఘ్న సిన్హా వరుసగా రెండో సారి తృణమూల్ కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగారు. ఆయనకు పోటీగా తొలుత భోజ్‌పురి గాయకుడు, సినీ నటుడు పవన్‌సింగ్‌ను భాజపా నిలిపింది. మహిళలను కించపరిచేలా పాటలు పాడారన్న ఆరోపణలతో ఆయనను తప్పించింది. బర్ధమాన్ దుర్గాపూర్ ఎంపీ ఎస్ఎస్ అహ్లూవాలియాకు ఇక్కడ టికెటిచ్చింది.

### రచనా బెనర్జీ



పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ నుంచి భాజపా తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సినీ నటి, సిట్టింగ్ ఎంపీ లాకెట్ ఛటర్జీకి పోటీగా టీఎంసీ ప్రముఖ నటీమణి రచనా బెనర్జీని రంగంలోకి దింపింది. ఈమె ఇదివరకు తెలుగులో ఈవివి సత్యనారాయణ దర్శకత్వం వహించినచాలా సినిమాలు చేశారు.

### మనోజ్ తివారీ



నార్త్ ఈస్ట్ దిల్లీ నుంచి భోజ్‌పురి నటుడు మనోజ్ తివారీ భాజపా అభ్యర్థిగా వరుసగా మూడోసారి తలపడుతున్నారు. పార్టీ నాయకత్వం దిల్లీలోని ఏడుగురు సిట్టింగ్ ఎంపీల్లో ఆరుగుర్ని మార్చినా ఆయనను కొనసాగిస్తోంది.

### కృష్ణ కుమార్

సినీ నటుడు కృష్ణ కుమార్ కొల్లంలో బిజేపి అభ్యర్థిగా బరిలో నిలచారు.

### మనోజ్ మిశ్ర

ఒడిశాలోని బొలంగీర్ నుంచి ప్రముఖ ఒడియా నటుడు మనోజ్ మిశ్ర కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచారు.

### నటి రాధిక



తమిళనాడులోని విరుదు నగర్ స్థానం నుంచి తెలుగు, తమిళ సీనియర్ నటి రాధిక భాజపా తరఫున బరిలోకి దిగారు

### దీపక్ అధికారి



ఘటల్ నుంచి తృణమూల్ సిట్టింగ్ ఎంపీ అయిన సినీ నటుడు దీపక్ అధికారి అలియాస్ దేవ్ మూడోసారి రంగంలోకి దిగారు.

### విజయ్ వసంత్

తమిళనాడులోని కన్యాకుమారి నుంచి కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ, తమిళ నటుడు విజయ్ వసంత్ వరుసగా రెండోసారి బరిలో దిగారు.

### హిరణ్మయి ఛటోపాధ్యాయ



దీపక్ అధికారి కి పోటీగా ఘటల్ నుంచి భాజపా ఖరగ్‌పూర్ టౌన్ సిట్టింగ్ ఎమ్మెల్యే సినీ నటుడు హిరణ్మయి ఛటోపాధ్యాయను బరిలోకి దింపింది.

### విజయ్ ప్రభాకర్



దివంగత నటుడు విజయకాంత్ కుమారుడు, నటుడు విజయ్ ప్రభాకర్ ఏఐఏడీఎంకే మద్దతుతో డీఎండీకే తరఫున నటి రాధికను విరుదు నగర్ స్థానం నుంచి ఎదుర్కొంటున్నారు.

### తంగర్ బచన్

కడలూర్ నుంచి భాజపా మిత్రపక్షం పీఎంకే తరఫున సినీ నటుడు, దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ తంగర్ బచన్ రంగంలోకి దిగారు.

### దినేష్‌లాల్ యాదవ్



ఉత్తర్ ప్రదేశ్‌లో మైనారిటీల ప్రాబల్యం అధికంగా ఉన్న ఆజంగఢ్ లోక్‌సభ స్థానం నుంచి భోజ్‌పురి స్టార్ దినేష్‌లాల్ యాదవ్ వరుసగా రెండోసారి భాజపా తరఫున రంగంలోకి దిగారు. 2019లో ఇదే నియోజకర్గం నుంచి ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌పై పోటీచేసి ఓడిపోయారు. అయితే అఖిలేశ్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాలకు మారడంతో 2022లో జరిగిన ఉప ఎన్నికలో దినేష్‌లాల్.. ఎస్పీ అభ్యర్థి ధర్మేంద్ర యాదవ్‌పై గెలుపొంది పార్లమెంటులో అడుగుపెట్టారు.

### సురేశ్ గోపి



కేరళలోని త్రిశ్శూర్ నుంచి రాజ్యసభ సభ్యుడు, పోలీస్ చిత్రాలకు మారుపేరైన సీనియర్ మలయాళ నటుడు సురేశ్ గోపి భాజపా తరఫున బరిలో నిలిచారు.

### శివరాజ్ కుమార్ సతీమణి గీతా శివరాజ్ కుమార్

కర్ణాటకలోని శివమొగ్గ నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్ సతీమణి గీతా శివరాజ్ కుమార్ పోటీ చేస్తున్నారు. ఆమె మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప కుమారుడు బీవై రాఘవేంద్రను ఢీకొంటున్నారు.

### నటుడు ఎం.ముఖేశ్



కొల్లం నుంచి యూడీఎఫ్ కూటమికి చెందిన సీనియర్ నేత ఎన్‌కే ప్రేమచంద్రన్, సీపీఎం నుంచి పోటీ చేస్తున్న సిటింగ్ ఎమ్మెల్యే, సినీ నటుడు ఎం.ముఖేశ్ తలపడుతున్నారు.

### కరంజీత్ అనుమోల్,

పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ ఎస్సీ రిజర్వుడు స్థానం నుంచి ఆప్ తరఫున నటుడు, కమెడియన్, గాయకుడు, నిర్మాత కరంజీత్ అనుమోల్ బరిలో నిలిచారు.

### హన్స్‌రాజ్ హన్స్

ఫరీద్‌కోట్ ఎస్సీ రిజర్వుడు స్థానం నుంచి భాజపా తరఫున వాయవ్య దిల్లీ సిట్టింగ్ ఎంపీ, పంజాబీ జానపద, సినీ నేపథ్య గాయకుడు హన్స్‌రాజ్ హన్స్ తలపడుతున్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
12 ఏప్రిల్ 2024




# అంపైర్‌తో శుభ్‌మన్ గిల్ వాగ్వాదం!

గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్మన్ గిల్ సహనం కోల్పోయాడు. అంపైర్ల ద్వంద వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో థర్డ్ అంపైర్ నిర్ణయంపై శుభ్మన్ గిల్ అసంతృాఎప్తి వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ 17వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది. మోహిత్ శర్మ వేసిన ఈ ఓవర్లో వైడ్ విషయంలో ఇరు జట్ల ఆటగాళ్లు పలుమార్లు అంపైర్ సమీక్షకు వెళ్లారు. ఈ వైడ్స్ విషయంలో థర్డ్ అంపైర్ తడబడ్డాడు. ముందు వైడ్ అని, తర్వాత కాదని అయోమయానికి గురి చేశాడు. ఈ ఓవర్ చివరి బంతిని మోహిత్ శర్మ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్గా వేయగా.. అంపైర్ వైడ్ ఇచ్చాడు. సంజూ శాంసన్ ముందుకు జరగడంతో వైడ్ కాదని గిల్ రివ్యూ తీసుకున్నాడు. థర్డ్ అంపైర్ కూడా సంజూ శాంసన్ పొజిషన్ను ప్రస్తావిస్తూ ఫెయిర్ డెలివరీని ప్రకటించాడు. ఆ వెంటనే తన మాటను సరిదిద్దుకొని వైడ్ బాల్ అని తెలిపాడు.

దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన గిల్.. ఫీల్డ్ అంపైర్లను నిలదీసాడు. గట్టిగా అరుస్తూ ఫీల్డ్ అంపైర్తో వాగ్వాదానికి దిగాడు. అంపైర్ అతన్ని కూల్ చేసే ప్రయత్నం చేసినా.. గిల్ వినిపించుకోలేదు.ఐపీఎల్ 2024 సీజన్లో అంపైర్లు వైడ్స్ విషయంలో తీవ్రంగా తడబడుతున్నారు. ఒక్కో మ్యాచ్లో ఒక్కోలా తమ నిర్ణయాలను ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా థర్డ్ అంపైర్స్ తమ నిర్ణయాల్లో నిలకడ చూపించడం లేదు. బ్యాట్స్మెన్ మూవ్ అయినప్పుడు వైడ్ కాదని ఒక మ్యాచ్లో ప్రకటిస్తే.. మరో మ్యాచ్లో అలాంటి బంతినే వైడ్గా ఇస్తున్నారు.థర్డ్ అంపైర్ల తీరుపై కామెంటేటర్స్, ఫ్యాన్స్ సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 196 పరుగులు చేసింది.

### ఐపీఎల్‌లో అదరగొడుతున్న ఆ యువ క్రికెటర్‌పై

# దృష్టిపెట్టిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ!



**● టీ20 వరల్డ్ కప్‌కు జట్టు ఎంపిక జరుగుతున్న వేళ రియాన్ పరాగ్‌పై సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు ● అతడిపై సెలక్షన్ కమిటీ దృష్టి పెట్టిందన్న మాజీ దిగ్గజం ● క్రికెటర్ ఆడుతూ ఉండడమే అతడు చేయాల్సిన పనని వ్యాఖ్య**

ఒక పక్క ఐపీఎల్ 2024 జరుగుతుండగా.. మరోపక్క టీ20 వరల్డ్ కప్కు జట్టు ఎంపిక ఆసక్తికరంగా మారింది. ఐసీసీ గడువు ప్రకారం మే 1 లోగా జట్టుని ప్రకటించాల్సి ఉండడంతో ఏప్రిల్ నెలాఖరులోగా బీసీసీఐ జట్టుని ఎంపిక చేసే అవకాశాలున్నాయి. జట్టులో ఎవరెవరికి చోటు దక్కనుందనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ఐపీఎల్లో అదరగొడుతున్న పలువురు యువ ఆటగాళ్లలో ఆశ్చర్యకరంగా ఎవరికైనా చోటు దక్కుతుందా అనేది చర్చనీయాంశంగా మారింది. మిగతా యువ క్రికెటర్ల ఆటగాళ్ల సంగతేమో గానీ ప్రస్తుత ఐపీఎల్లో దుమ్మురేపుతున్న యువ ఆటగాడు రియాన్ పరాగ్ పేరు గట్టిగానే వినిపిస్తోంది.

ఇందుకు బలం చేకూర్చుతూ టీమిండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సెలక్షన్ కమిటీ దృాఎష్టి పెట్టిన ఆటగాడు రియాన్ పరాగ్ అని, అతడు చేయాల్సిందల్లా ఆడుతూ ఉండడమేనని గవాస్కర్ అన్నారు. స్టార్ స్పోర్ట్స్ మిడ్-ఇన్నింగ్స్ డిబేట్లో ఈ వ్యాఖ్యలు చేశారు.

ఐపీఎల్ 2024లో రియాన్ పరాగ్ అదరగొడుతున్నాడు. రాజస్థాన్ రాయల్స్కు ఆడుతున్న ఈ యువ ఆటగాడు ప్రత్యర్థి జట్టు బౌలర్లను చితక్కొడుతున్నాడు. అద్భుత ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. ఐపీఎల్లో గత నాలుగు మ్యాచ్లో 3 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. ఇక చివరి 15 టీ20 మ్యాచ్లను పరిగణనలోకి తీసుకుంటే అందులో 10 అర్ధ సెంచరీలు ఉన్నాయి. మొత్తం 90 సగటుతో 771 పరుగులు చేశారు. స్ట్రయిక్ రేటు 170కి పైగానే ఉంది.

కాగా టీ20 వరల్డ్ కప్ 2024 జూన్ నెలలో ఆరంభం కానుంది. ఈసారి కప్కు అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి.

# గంభీర్ అలా చేసినందుకు జనాలు బాధపడ్డారు: విరాట్ కోహ్లీ

ప్రస్తుతం జనాలు ఆట కంటే మసాలను ఎక్కువ కోరుకుంటున్నారని, ఆటగాళ్ల గొడవలు, వాగ్వాదాలను ఎక్కువగా ఆస్వాదిస్తున్నారని టీమిండియా స్టార్ బ్యాటర్, ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అన్నాడు. ఐపీఎల్ కారణంగా నవీన్ ఉల్ హక్, గౌతమ్ గంభీర్తో తనకు జరిగిన చిన్నపాటి వాగ్వాదాన్ని జనాలు బాగా ఎంజాయ్ చేశారని తెలిపాడు.

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్తో మ్యాచ్ నేపథ్యంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నవీన్ ఉల్ హక్, గౌతమ్ గంభీర్తో గొడవకు ముగింపు పలకడంతో జనాలు తీవ్ర నిరాశకు గురయ్యారని అభిప్రాయపడ్డాడు.

వారికి అది నచ్చలేదు

'ఈ సీజన్లో నా ప్రవర్తనతో జనాలంతా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎందుకంటే నేను నవీన్ ఉల్ హక్ను హగ్ చేసుకున్నాను. ఆ తర్వాత గౌతీ భాయ్ నన్ను హగ్ చేసుకున్నాడు. దాంతో జనాలకు కావాల్సిన మసాలకు ముగింపు పడింది(నవ్వుతూ).'అని కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.

ఐపీఎల్ 2023 సీజన్లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో నవీన్ ఉల్ హక్తో విరాట్ కోహ్లీకి చిన్నపాటి వాగ్వాదం జరిగింది. కోహ్లీ పదే పదే పిచ్పై పరుగెడుతున్నాడని నవీన్ ఉల్ హక్ అంపైర్లకు ఫిర్యాదు చేశాడు. అయితే తాను పరుగెత్తలేదని, తన షూ మట్టిని కోహ్లీ చూపించాడు. ఈ చర్యలను గంభీర్, నవీన్ ఉల్ హక్తో పాటు జనాలంతా అపార్థం చేసుకున్నారు.



షూ చూపించడంతో..

నవీన్ ఉల్ హక్ తన కాలి మట్టితో సమానమని కోహ్లీ అన్నాడని భావించారు. దాంతో మ్యాచ్ ముగిసిన తర్వాత షేక్ హ్యాండ్ ఇచ్చే క్రమంలో నవీన్ ఉల్ హక్.. మరోసారి కోహ్లీతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ చెందిన ఆటగాడితో కోహ్లీ మాట్లాడుతుండగా.. గంభీర్ జోక్యం చేసుకొని అతనితో గొడవ పెట్టుకున్నాడు.

ఐపీఎల్ 2024 సీజన్లోనే ఇది అత్యంత వివాదాస్పదమైన ఘటనగా నిలిచిపోయింది. ఈ విషయాన్ని కోహ్లీ, గంభీర్ మరిచిపోయినా.. నవీన్ ఉల్ హక్ సోషల్ మీడియా వేదికగా కొనసాగించాడు. ఆర్సీబీ, కోహ్లీని నేరుగా ప్రస్తావించకుండా కవ్వించాడు. తీవ్రంగా పరిగణించిన కోహ్లీ ఫ్యాన్స్..నవీన్ ఉల్ హక్తో పాటు గంభీర్కు చుక్కలు చూపించారు. వాళ్లు కనబడ్డప్పుడల్లా కోహ్లీ కోహ్లీ.. అంటూ గేలి చేశారు.

నవీన్ ఉల్ హక్కు చుక్కలు..

వన్డే ప్రపంచకప్ సందర్భంగా భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్ మ్యాచ్లోనూ నవీన్ ఉల్ హక్ను కోహ్లీ ఫ్యాన్స్ గేలి చేశారు.

అయితే అలా చేయవద్దని సూచించిన కోహ్లీ.. నవీన్ ఉల్ హక్ను హగ్ చేసుకొని గొడవకు ముగింపు పలికాడు. ఈ గొడవ కారణంగా గంభీర్పై లక్నో వేటు వేయగా.. అతను కేకేఆర్ మెంటార్గా బాధ్యతలు చేపట్టాడు. తాజా సీజన్లో ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్ మధ్య జరిగిన మ్యాచ్లో గంభీర్.. కోహ్లీని హగ్ చేసుకొని తమ గొడవకు ముగింపు పలికాడు.

# శనిగాడు అంటూ ప్లేయర్‌ను అవమానించిన రవిచంద్రన్ అశ్విన్?

ఐపీఎల్ 2024 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తొలి పరాజయాన్ని చవి చూసింది. జైపూర్లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో బుధవారం రాత్ర జరిగిన మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ చేతిలో మట్టికరిచింది. ఈ సీజన్లో ఈ జట్టుకు ఇదే తొలి ఓటమి. సొంతగడ్డపై 196 పరుగుల భారీ స్కోర్ సాధించినా దాన్ని కాపాడుకోలేకపోయింది.తొలుత బ్యాటింగ్కు దిగిన రాజస్థాన్ రాయల్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో మూడు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. రియాన్ పరాగ్, కెప్టెన్ సంజు శాంసన్ ఈ మ్యాచ్లో కూడా హాఫ్ సెంచరీతో అదరగొట్టారు. 38 బంతుల్లో రెండు సిక్సర్లు, ఏడు ఫోర్లతో సంజు శాంసన్ 68, 48 బంతుల్లో అయిదు భారీ సిక్సర్లు, మూడు ఫోర్లతో రియాన్ పరాగ్ 76 పరుగులు చేశారు. చివరి ఓవర్లో షిమ్రన్ హెట్మెయిర్ మెరుపు ఇన్నింగ్ ఆడాడు. అయిదు బంతుల్లో ఒక సిక్సర్, ఒక ఫోర్తో 13 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్కు దిగిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లల్లో 199 పరుగులతో విజయఢంకా మోగించింది. ఈ క్రమంలో ఏడు వికెట్లను కోల్పోయింది.

తొలి వికెట్ భాగస్వామ్యానికి శుభ్మన్ గిల్, సాయి సుదర్శన్ ఏకంగా 64 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించి శుభారంభం చేసినప్పటికీ.. టాప్, మిడిలార్డర్ బ్యాటర్లు విఫలం కావడం వల్ల గుజరాత్ టైటాన్స్ ఓ దశలో ఓటమి కోరల్లో చిక్కుకున్నట్టు కనిపించింది. చివర్లో రషీద్ ఖాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 11 బంతుల్లో నాలుగు బుల్లెట్ల వంటి ఫోర్లతో 24 పరుగులతో జట్టును విజయతీరాలకు చేర్చాడు.

ఈ మ్యాచ్లో రవిచందర్న్ అశ్విన్ వివాదాస్పదంగా వ్యవహరించడం హాట్ టాపిక్గా మారింది. ఇన్నింగ్ 17వ ఓవర్ను వేశాడు అశ్విన్ ఆ ఓవర్ రెండో బంతి వేయడానికి ముందు- అశ్విన్ ఫీల్డింగ్ కొన్ని మార్పులు చేశాడు. ఆ సమయంలో షార్ట్ థర్డ్ మ్యాన్ దిశగా ఉన్న ఫీల్డర్ను వెనక్కి వెళ్లాలంటూ అసహనంగా మాట్లాడాడు.

ఆ శనిగాడిని వెనక్కి వెళ్లి నిలబడమని చెప్పు.. అంటూ సంజు శాంసన్కు గట్టిగా చెప్పాడు. దీనితో అతను వెంటనే ఆ ప్లేయర్ను వెనక్కి వెళ్లి నిల్చోరా రేయ్ అంటూ అరిచాడు. అశ్విన్ గట్టిగా మాట్లాడటం- నాన్ స్ట్రైకింగ్ ఎండ్ స్టంప్స్కు అమర్చిన మైక్లో రికార్డయింది. రాజస్థాన్ జట్టులో రవిచందర్న్ అశ్విన్, సంజు శాంసన్కు మాత్రమే తమిళం తెలుసు.

ఈ మ్యాచ్లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయిన విషయం తెలిసిందే. తన నాలుగు ఓవర్ల కోటాలో 40 పరుగులు ఇచ్చాడు.

అశ్విన్ వేసిన 17వ ఓవర్లో ఒక సిక్సర్, ఒక బౌండరీతో సహా 17 పరుగులను పిండుకున్నారు బ్యాటర్లు. గుజరాత్ టైటాన్స్ మ్యాచ్పై పట్టు సాధించడానికి ఈ ఓవరే కీలకంగా మారింది.



# ఆర్ఆర్‌కు దెబ్బ మీద దెబ్బ



ఐపీఎల్ 2024 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ ఎట్టకేలకు పరాజయాన్ని చవి చూసింది. జైపూర్లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో బుధవారం రాత్ర జరిగిన మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ చేతిలో మట్టకరిచింది. ఈ సీజన్లో ఈ జట్టుకు ఇదే తొలి ఓటమి. సొంతగడ్డపై 196 పరుగుల భారీ స్కోర్ సాధించినా దాన్ని కాపాడుకోలేకపోయింది.తొలుత బ్యాటింగ్కు దిగిన రాజస్థాన్ రాయల్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో మూడు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. రియాన్ పరాగ్, కెప్టెన్ సంజు శాంసన్ ఈ మ్యాచ్లో కూడా హాఫ్ సెంచరీతో అదరగొట్టారు. 38 బంతుల్లో రెండు సిక్సర్లు, ఏడు ఫోర్లతో సంజు శాంసన్ 68, 48 బంతుల్లో అయిదు భారీ సిక్సర్లు, మూడు ఫోర్లతో రియాన్ పరాగ్ 76 పరుగులు చేశారు. చివరి ఓవర్లో షిమ్రన్ హెట్మెయిర్ మెరుపు ఇన్నింగ్ ఆడాడు. అయిదు బంతుల్లో ఒక సిక్సర్, ఒక ఫోర్తో 13 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్కు దిగిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లల్లో 199 పరుగులతో విజయఢంకా మోగించింది. ఈ క్రమంలో ఏడు వికెట్లను కోల్పోయింది.తొలి వికెట్ భాగస్వామ్యానికి శుభ్మన్ గిల్, సాయి సుదర్శన్ ఏకంగా 64 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించి శుభారంభం చేసినప్పటికీ.. టాప్, మిడిలార్డర్ బ్యాటర్లు విఫలం కావడం వల్ల గుజరాత్ టైటాన్స్ ఓ దశలో ఓటమి కోరల్లో చిక్కుకున్నట్టు కనిపించింది. చివర్లో రషీద్ ఖాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.

# ఐపీఎల్ మధ్యలో అనూహ్య పరిణామం

### మ్యాచ్‌లు ఆడలేనని తేల్చేసిన స్టార్ ప్లేయర్

ఐపీఎల్ 2024 రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటివరకు 24 మ్యాచ్లు ముగిశాయి. మూడు జట్లు మిగిలినవన్నీ కూడా అయిదేసి చొప్పున మ్యాచ్లు ఆడాయి. నేడు వాంఖెడే స్టేడియంలో జరగబోయేది 25వ గేమ్. ముంబై ఇండియన్స్ను వాళ్ల సొంత గడ్డపై ఢీ కొట్టబోతోంది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది రాజస్థాన్ రాయల్స్. అయిదు మ్యాచ్లల్లో నాలుగింట్లో గెలిచింది. మొత్తం ఎనిమిది పాయింట్లతో టాప్లో కూర్చుంది. కోల్కత నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్, ఆ తరువాతి స్థానాల్లో నిలిచాయి. ఈ టేబుల్లో సన్రైజర్స్ హైదరాబాద్ది అయిదో స్థానం.



ఈ టోర్నమెంట్లో వరుస విజయాలతో దూసుకెళ్తోన్న రాజస్థాన్ రాయల్స్కు అనూహ్యంగా షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్ బౌలర్ ఆడమ్ జంపా అనూహ్య నిర్ణయాన్ని తీసుకున్నాడు. ఈ సీజన్ నుంచి తప్పుకొన్నట్లు ప్రకటించాడు. కొంత విశ్రాంతి తీసుకోవాలనకుంటోన్నానని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు.

ఐసీసీ వరల్డ్ కప్ 2023 కోసం గత ఏడాది కాలంగా నిరంతరాయంగా క్రికెట్ ఆడుతూనే వస్తాన్నానని ఆడమ్ జంపా గుర్తు చేశాడు. శరీరం పూర్తిగా అలసిపోయిందని, విశ్రాంతిని కోరుకుంటోందని పేర్కొన్నాడు. పైగా చాలాకాలంగా భారత్లోనే ఉంటోన్నాననీ చెప్పాడు. ఈ ఏడాది జరగబోయే ఐసీసీ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయని జంపా తెలిపాడు.

ప్రస్తుతం తనకు ఐపీఎల్ కంటే కూడా ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ముఖ్యమని, అందులో ఆడటానికి కొంత విశ్రాంతి అవసరమని భావించానని ఆడమ్ జంపా వివరించాడు. ఈ ఏడాది ఐపీఎల్ ఆడకపోవడానికి అనేక కారణాలున్నాయని వివరించాడు. ఈ ఏడాది మళ్లీ ఐపీఎల్ ఆడాలని భావించినప్పటికీ అది సాధ్యపడట్లేదని పేర్కొన్నాడు.రాజస్థాన్ రాయల్స్ సాధించే విజయాల్లో తనవంతు బాధ్యతను నిర్వర్తించలేనని భావిస్తోన్నానని వ్యాఖ్యానించాడు జంపా. అందుకే ఈ సీజన్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నానని, ఇక ఐసీసీ వరల్డ్ కప్ 2024 కోసం ఎదురు చూస్తున్నానని, తనకు అదే ముఖ్యమైన టోర్నమెంట్ అని స్పష్టం చేశాడు.

### కూతుర్ని క్రికెటర్‌ను

# చేయాలనుకుంటున్నాడా?



ఐపీఎల్ 2024 రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటివరకు 24 మ్యాచ్లు ముగిశాయి. మూడు జట్లు మిగిలినవన్నీ కూడా అయిదేసి చొప్పున మ్యాచ్లు ఆడాయి. నేడు వాంఖెడే స్టేడియంలో జరగబోయేది 25వ గేమ్. ముంబై ఇండియన్స్ను వాళ్ల సొంత గడ్డపై ఢీ కొట్టబోతోంది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది రాజస్థాన్ రాయల్స్. అయిదు మ్యాచ్లల్లో నాలుగింట్లో గెలిచింది. మొత్తం ఎనిమిది పాయింట్లతో టాప్లో కూర్చుంది. కోల్కత నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్, ఆ తరువాతి స్థానాల్లో నిలిచాయి. ఈ టేబుల్లో సన్రైజర్స్ హైదరాబాద్ది అయిదో స్థానం.

ఈ టేబుల్లో అట్టడుగు స్థానాల్లో అంటే- 9, 10లో ఉన్నాయి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ కేపిటల్స్. ఇప్పటివరకు ఆడిన అయిదు మ్యాచ్లల్లో ఈ రెండు జట్లు కూడా గెలిచింది ఒక్కటంటే ఒక్కటే. నాలుగింట్లో ఓడాయి. తొలి రెండు మ్యాచ్లల్లో ఓడి మూడో గేమ్లో గెలిచింది ఢిల్లీ కేపిటల్స్. మళ్లీ వరుసగా రెండింట్లో పరాజయాన్ని చవి చూసింది.

తొలి రెండు మ్యాచ్లల్లో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ చేతిలో మట్టికరిచింది ఢిల్లీ. తన హోమ్ గ్రౌండ్ విశాఖపట్నంలో జరిగిన మూడో మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్పై ఘన విజయం సాధించింది. ఈ జట్టు పట్టాలెక్కిందని ఆశించినప్పటికీ అది అత్యాశే అయింది. ఆ తరువాత ఆడిన రెండు గేమ్లు.. కోల్కత నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ చేతుల్లో మళ్లీ ఓడింది. పరాజయాల బాట పట్టింది.దీని దెబ్బకు పాయింట్ల పట్టికలో పదో స్థానానికి దిగజారింది ఢిల్లీ. అక్కడి నుంచి పైకి లేవాలంటే అన్ని మ్యాచ్లను కూడా గెలిచి తీరాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిణామాల మధ్య తన తదుపరి మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్తో తలపడబోతోంది. శుక్రవారం సాయంత్రం లక్నోలోని అటల్ బిహారీ వాజ్పేయి ఏక్నా స్టేడియం దీనికి వేదిక.ఇది గెలిచి తీరాల్సిన మ్యాచ్ కావడం వల్ల ఢిల్లీ కేపిటల్స్ ప్లేయర్లు నెట్ ప్రాక్టీస్లో చెమటోడ్చుతున్నారు. ఈ క్రమంలో- ఆ జట్టు డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ తన కూతురితో కలిసి ప్రాక్టీస్ సెషన్లో కనిపించారు. పెద్ద కూతురు ఇవి మే వార్నర్తో కలిసి ప్రాక్టీస్ సెషన్కు అటెండ్ అయ్యాడు. ఆ సమయంలో ఇవికి బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్లో.. మెలకువలను నేర్పించాడు. ఆమెకు బౌలింగ్ వేశాడు.

### కొంపముంచిన కుల్దీప్ సేన్

# ఆఖరి బంతికి గెలిచిన గుజరాత్



ఐపీఎల్ 2024 సీజన్లో గుజరాత్ టైటాన్స్ థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. రాజస్థాన్ రాయల్స్తో బుధవారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. రషీద్ ఖాన్ సంచలన బ్యాటింగ్తో చిరస్మరణీయ విజయాన్నందుకుంది. కుల్దీప్ సేన్ 19వ ఓవర్లో 20 పరుగులు ఇవ్వడం రాజస్థాన్ రాయల్స్ విజయవకాశాలను దెబ్బతీసింది.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 196 పరుగులు చేసింది. రియాన్ పరాగ్(48 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సతో 76 ), సంజూ శాంసన్(38 బంతుల్లో7 ఫోర్లు, 2 సిక్సతో 68 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో ఉమేశ్ యాదవ్, రషీద్ ఖాన్, మోహిత్ శర్మ తలో వికెట్ తీసారు.

శుభ్మన్ గిల్ హాఫ్ సెంచరీ..

అనంతరం లక్ష్యచేధనకు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 199 పరుగులు చేసింది. శుభ్మన్ గిల్(44 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సతో 72) హాఫ్ సెంచరీతో రాణించగా.. సాయి సుదర్శన్(29 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 35) పర్వాలేదనిపించాడు. చివర్లో రాహుల్ తెవాటియా(20 నాటౌట్), రషీద్ ఖాన్(24 నాటౌట్) మెరుపులు మెరిపించారు. ఈ సీజన్లో రాజస్థాన్ రాయల్స్కు ఇదే తొలి పరాజయం.

శుభారంభం..

197 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్కు ఓపెనర్లు గిల్, సాయి సుదర్శన్ శుభారంభాన్ని అందించారు. ఆచితూచి ఆడిన ఈ జోడీ.. వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. తొలి వికెట్కు 64 పరుగులు జోడించిన అనంతరం కుల్దీప్ సేన్ బౌలింగ్లో సాయి సుదర్శన్ వికెట్ల ముందు దొరికపోయాడు.

ఆ వెంటనే తన మరుసటి ఓవర్లో మాథ్యూ వేడ్(4), అభినవ్ మనోహర్(1)లను కుల్దీప్ సేన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విజయ్ శంకర్ సాయంతో గిల్ 35 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. విజయ్ శంకర్ను క్లీన్ బౌల్డ్ చేసిన చాహల్.. తన మరుసటి ఓవర్లో ధాటిగా ఆడిన గిల్ను స్టంపౌట్గా పెవిలియన్ చేర్చాడు.

కొంపముంచిన కుల్దీప్ సేన్..

ఈ పరిస్థితుల్లో ఇంపాక్ట్ ప్లేయర్గా వచ్చిన షారూఖ్ ఖాన్(14) ఫోర్, సిక్సర్తో ఆశలు రేకెత్తించినా.. ఆవేశ్ ఖాన్ బౌలింగ్లో ఎల్బీగా వెనుదిరిగాడు. దాంతో గుజరాత్ టైటాన్స్ విజయానికి చివరి 12 బంతుల్లో 35 పరుగులు అవసరమయ్యాయి. కుల్దీప్ సేన్ వేసిన 19వ ఓవర్లో రషీద్ ఖాన్ ఒకటి, తెవాటియా రెండు బౌండరీలు బాదడంతో 20 పరుగులు వచ్చాయి.

దాంతో గుజరాత్ విజయానికి చివరి ఓవర్లో 15 పరుగులు అవసరమవ్వగా.. ఆవేశ్ ఖాన్ బౌలింగ్లో రషీద్ ఖాన్ తొలి నాలుగు బంతుల్లో 11 పరుగులు చేయగా.. ఐదో బంతికి తెవాటియా మూడు పరుగులు తీసే క్రమంలో రనౌటయ్యాడు. చివరి బంతికి రషీద్ ఖాన్ బౌండరీ బాది గుజరాత్ టైటాన్స్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.

# రాజకీయ రంగుల తెర

సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి రావడం ఓ ట్రెండ్లా మారింది. సినీ ఇండస్ట్రీ నుంచి రాజకీయాల్లోకి వచ్చి సాధించిన వారు కొందరైతే అనుకున్నది కలిసిరాని సెలబ్రెటీలు ఎందరో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకప్పుడు పార్టీని స్థాపించి, అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ నుంచి మొదలుకుని.. రాజకీయాల్లోకి వచ్చినా.. ఒక్కసారి కూడా ఓటర్ల ఆదరణ దక్కని వారు కూడా ఎంతోమంది ఉన్నారు. తాజాగా దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు, తెలుగు రాష్ట్రమైన ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న వేళ.. తెలుగు మూలాలు ఉన్న ఆయా ప్రాంతాల్లో సినీ తారలు పోటీకి దిగారు. దీంతో సినీ పరిశ్రమ రాజకీయ రంగంలో సక్సెస్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

- చిత్ర పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి
- తెలుగు, తమిళ రాష్ట్రాల్లోనే ఎక్కువ
- కొందరు ఓడారు.. మరికొందరు గెలిచారు

పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ విషయం గుర్తుకు వచ్చేందుకు.. ఇటీవల తలపతి అని ముద్దుగా పిలుచుకునే విజయ్, ఫిబ్రవరి 2 తన రాజకీయ పార్టీ అయిన తమిళగ వెట్రి కజగంను ప్రారంభించారు. ఇటు తెలుగు, అటు తమిళనాట నటీనటులు, సినీ ప్రముఖులు రాజకీయాలలో తమ సత్తా చాటేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం తమిళనాడు రాజకీయాల్లో ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజ్హం (ఏఐఏడీఎంకే) అనే రెండు పార్టీలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వీటి కూటమిలు కలిసి 70 నుండి 80 శాతం ఓట్ షేర్ను ఆక్రమించాయి. అయితే మిగిలిన 20 నుంచి 30 శాతం ఓట్లు రాబట్టే అవకాశం ఉంది. విజయ్ టార్గెట్ చేయబోయేదీ ఇదే. అతని కంటే ముందు చాలా మంది సినీ ప్రముఖులు గత మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు.

**తమిళనాట ఎక్కువ...** 1996లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీకే మూపనార్ తమిళ్ మనీలా కాంగ్రెస్ (టీఎంసీ)ని ప్రారంభించారు. 2005లో కెప్టెన్ విజయకాంత్ దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే)ని ప్రారంభించారు. తనదైన సినిమా నటుడు, విజయ్ స్థాయికి ఎక్కడా దగ్గరగా లేకపోయినా, విజయకాంత్ రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్యమైన, స్వల్పకాలిక ముద్ర వేశారు. చిత్ర దర్శకుడు సీమాన్ 2009లో తన తమిళ జాతీయవాది నామ్ తమిళర్ కట్చి (ఎన్టీకే)తో రాజకీయాల్లోకి వచ్చారు. అతను రాష్ట్రంలో కొద్దిపాటి స్థిరమైన ఉనికిని కొనసాగిస్తున్నాడు. 2014 2016 సంవత్సరాల్లో, మాజీ కేంద్ర మంత్రి, పట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే) నాయకుడు అన్బుమణి రామదాస్ తనను తాను తదుపరి ముఖ్యమంత్రిగా అంచనా వేసుకున్నారు. నటుడు కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) 2018 లో అవినీతి డీఎంకే, ఏఐఏడీఎం కేలకు ప్రత్యామ్నాయంగా ప్రారంభించారు. అయితే, కమల్ హాసన్ ఎన్నికలలో ఎటువంటి ట్రాక్షన్ను సపష్టించడంలో విఫలమయ్యారు. ఇప్పుడు డీఎంకే– కాంగ్రెస్ కూటమిలో 2024 సార్వత్రిక ఎన్నికల కోసం కనీసం ఒక లోక్సభ స్థానాన్ని పొందేందుకు చర్చలు చేశారు. ఎంజీఆర్లాగే విజయ్కు కూడా రాజకీయాల్లోకి రావడానికి సూపర్స్టార్డమ్గా పెద్ద బలం అవుతుంది. అతను స్వయంగా క్రిస్టియన్ అయినప్పటికీ, వెనుకబడిన ఉడయార్ కమ్యూనిటీలో తన మూలాలు ఉన్నాయి. తమిళనాడులోని రాజకీయ పరిశీలకులు మాత్రం విజయ్ పంథా కులం, తరగతి, మతం, ప్రాంతాలకు కూడా అతీతంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.



ఇక, విజయకాంత్ గ్రామీణ ఓటర్లలో ఆకర్షించడంతో భాగంగా అధిక సంఖ్యలో ఉన్న విరుధాచలం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. కమల్ హాసన్ మాత్రం విద్యావంతులు, పట్టణ జనాభాను ఆకర్షించడంతో కోసం కోయంబత్తూర్ సౌత్ నుండి పోటీ చేశారు. అయితే విజయ్ అభిమానులు మాత్రం మల్టీప్లెక్సు, సి క్లాస్ సినిమా హాళ్లకు ఒక్కసారిగా పోటెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయనకు ఇప్పటికీ అధిక ప్రాధాన్యం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే తమిళనాడు రాజకీయాల్లో విజయం సాధించాలంటే జనాదరణ మాత్రమే సరిపోదు. ఒక పొందికైన భావజాలం కూడా ఉండాలి. విజయకాంత్ సాధించిన స్వల్పకాల విజయం, కమల్ హాసన్ పోరాటాలు ఈ వాస్తవానికి నిదర్శనం. ద్రావిడ ఉద్యమంలో లోతుగా పాతుకుపోయిన రాజకీయం ద్వారా సూపర్ స్టార్డమ్ను మెచ్చుకున్న దివంగత ఎంజీఆర్ విజయం కూడా అలాగే ఉంది.

తమిళ స్టార్ తలపతి విజయ్ 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీని ప్రారంభించారు. విజయ్ ఇప్పటికే కొంతమంది ప్రముఖ నేతలతో చర్చలు జరిపారు. వీరిలో 1991 బ్యాచ్కు చెందిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం.రవి, ఇటీవల తమిళనాడు డీజీపీగా రిటైర్డ్ అయిన సి.శైలేంద్రబాబు, మదురై మైనింగ్ స్కామ్లతో సహా పలు సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో వాదించిన నాన్సెన్స్ ఐఏఎస్ అధికారి యు.సగాయం ఉన్నారు.

**కొందరికి అగ్ర తాంబూళం...** సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన తారలకు తమిళ జనం అగ్రతాంబూలం అందిస్తారు. చిత్రసీమలో ఓ వెలుగు వెలిగి రాజకీయ అరగేట్రం చేసిన పలువురు నటీనటులు తమిళ రాజకీల్లోనూ సత్తా చాటారు. సినిమాల్లో తారలై మెరిసిన ఎందరో నటులు రాజకీయాల్లో నేతలుగానూ ఆదరణ పొందుతున్నారు. తమిళ రాజకీయాల్లో సినీ గ్లామర్ కొనసాగుతు న్నది. అగ్ర నటుడు జోసెఫ్ విజయ్ తమిళగ వెట్రి కజగం (తమిళనాడు విక్టరీ పార్టీ) పేరుతో రాజకీయ పార్టీ ప్రారంభించారు. దళపతి అని పిలుచుకునే విజయ్ ఇప్పుడు రాజకీయారంగేట్రం చేస్తుండటంతో అభిమానుల్లో ఆనందం నింగినంటుతున్నది. రాజకీయాలు మరో వృత్తి కాదని పవిత్ర ప్రజా సేవ అని పేర్కొన్న విజయ్ తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే, దక్షిణాది నటులు రాజకీయ రంగ ప్రవేశం చేయడం కొత్తేమీ కాదు. వాస్తవానికి తమిళ రాజకీయాల్లోని ప్రస్తుత ప్రముఖులంతా సినీ తారలేనని చెప్పుకోవాలి.

**ఎంజీఆర్...** ఎంజీఆర్గా సుపరిచితుడైన మారుతూర్ గోపాలన్ రామచంద్రన్ సినీ నేపథ్యం నుంచి వచ్చి తమిళ రాజకీయాలను శాసించారు. 1977 జూన్ నుంచి 1987 డిసెంబర్లో మరణించే వరకు ఎంజీఆర్ మూడు పర్యాయాలు తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందించారు. ఎంజీఆర్ ఆల్ ఇండియా అన్నా ద్రావిడ మున్నేట్ర కజగం (ఏఐఏడీఎంకే)ను స్థాపించారు. అయితే, 1972లో ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే)తో ఆయన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ఎంజీఆర్ నాలుగు దశాబ్దాల పాటు నటుడిగా చలనచిత్ర రంగాన్ని ఏలా రు. 1936లో సినీ రంగ ప్రవేశం చేసిన ఆయన పరిశ్రమ ప్రముఖుల్లో ఒకరిగా ఎదిగి 1987 వరకు నటుడిగా కొనసాగారు.

**జయలలిత...** తమిళ రాజకీయాలను శాసించిన మరో సినీ తార జయలలిత. ఈమె పూర్తి పేరు జయరామ్ జయలలిత. తమిళనాడు ముఖ్యమంత్రిగా ఆరు పర్యాయాలు పనిచేశారామె. 1960లో బాలనటిగా తన నటనా జీవితాన్ని ప్రారంభించి 1965లో ప్రధాన పాత్రలో తొలిసారి నటించారు. తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సుమారు 650 చిత్రాల్లో నటించారు. 1982లో తన అత్యంత విజయవంతమైన కోస్టార్ ఎంజీఆర్తో కలిసి రాజకీయాల్లోకి ప్రవేశించారు. అన్నాడీఎంకేలో చేరి, ఎంజీఆర్ మరణానంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు.

**కెప్టెన్ విజయ్కాంత్...** కెప్టెన్గా ప్రసిద్ధి చెందిన విజయ్కాంత్ కూడా తమిళ నటుడు, రాజకీయ నాయకుడే. ఈయన అసలు పేరు విజయ్రాజ్ అళగర్ స్వామి. దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) వ్యవస్థాపించారు. తమిళనాడులో ప్రతిపక్ష నేతగా పనిచేశారు. తమిళ చిత్ర పరిశ్రమలో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 1979లో ఇనిక్కుం ఇలామై



సినిమాతో అరగేట్రం చేశారు. నాలుగు దశాబ్దాల సినీ జీవితంలో వందలాది సినిమాల్లో నటించారు.

**నెపోలియన్...** నెపోలియన్.. ఇది ఆయన రంగస్థల పేరు. ఆ పేరుతో సుపరిచితుడైన కుమరే శన్ దురైసామి.. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, ఇంగ్లిష్ భాషా సిని మాల్లో నటించారు. 1991లో సినీరంగ ప్రవేశం చేసిన నెపోలియన్ 2019లో తన మొదటి హాలీవుడ్ చిత్రం డెవిల్స్ **నైట్...** డాన్ ఆఫ్ ది నైస్ రూజ్లో నటించారు. డీఎంకే ద్వారా రాజకీయాల్లో చేరిన ఆయన 2009 నుంచి 2013 మధ్య మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం–సాధికారత శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. తర్వాత డీఎంకేను వీడి 2015లో బీజేపీలో చేరారు.



**ప్రచారం ఒకే.. ఓట్లకే కష్టం...** సినీ తారలు.. తెలుగు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో వారిదే హవా. వారు ప్రచారం చేసిన అభ్యర్థులు విజయం సాధించి తీరుతారని నమ్మకం. అందుకే ఎన్నికల క్షేత్రంలో నిలిచే అభ్యర్థులు.. ప్రముఖ సినీ తారలు, నిర్మాతలను ప్రచారానికి తీసుకొస్తుంటారు. అందుకే ఎన్నికలు అనగానే తారల తళుకులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అయితే తెలుగు రాష్ట్రాల ఎన్నికల్లో ఈసారి సినీ తారలు ప్రచారానికి మాత్రమే పరిమితం కావ డం లేదు. ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధించేందుకు ఉవ్విళ్లూరు తున్నారు. ప్రకాశ్ రాజ్ వంటి దిగ్గజ నటుడు దగ్గర నుంచి బిగ్ బాస్ ఫేం కత్తి కార్తీక వరకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తిని చూపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విజయశాంతి, బాబూ మోహన్ మాత్రమే సినీ రంగంలోంచి ఎన్నికల బరిలో నిలిచారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అయితే ఒక్క బాబూమోహన్ మాత్రమే పోటీచేశారు. కానీ, 2024 ఎన్నికల్లో మాత్రం వివిధ పార్టీల టికెట్లపై పోటీ చేసేందుకు దాదాపుగా పదిమంది సినీ ప్రముఖులు ప్రయత్నాలు చేశారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు అధికార బీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగాలనుకున్నా.. టికెట్ రాలేదు. ఇక, విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో ఎప్పటినుంచో మంతనాలు జరుపుతున్నారు. గతంలో ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ నగరం నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నించారు. కానీ కుదరలేదు. ఇక జై బోలో తెలంగాణతో బాగా పాపులర్ అయిన దర్శకుడు ఎన్. శంకర్ సైతం బీఆర్ఎస్ తరవున పోటీ చేసేందుకు ప్రయత్నం చేశారు.

**ఇప్పటికే పోటీ చేశారు...** భారతీయ చలనచిత్ర పరిశ్రమలు గొప్ప నటులను తయారు చేశాయి, వారు ఇప్పుడు రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తిని చూపించారు. కొందరు ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలైన 2019 లోక్సభ ఎన్నికల్లో పోటీ చేశారు.

టాలీవుడ్తో పాటు బాలీవుడ్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రకాష్ రాజ్ గతంలో బెంగళూరు సెంట్రల్ స్థానం నుంచి పోటీ చేశారు. ప్రముఖ బాలీవుడ్ నటి ఊర్మిళా మటోండ్కర్ భారత జాతీయ కాంగ్రెస్లో చేరారు. 2019 లోక్సభ ఎన్నికల్లో మహారాష్ట్రలోని ముంబై నార్త్ నియోజకవర్గం నుండి పోటీ చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి హెచ్డి కుమారస్వామి తన కుమారుడు నిఖిల్ గౌడను రాజకీయాల్లోకి దింపారు. నిఖిల్ గౌడ కర్ణాటకలోని మాండ్యా నుంచి లోక్సభ ఎన్నికల్లో పోటీ చేశారు. గౌడ కన్నడ మరియు తెలుగు చిత్ర పరిశ్రమలో పనిచేసిన ప్రముఖ కన్నడ నటుడు. ప్రముఖ బెంగాలీ సినీ నటి నుస్రత్ జహాన్ తఎణమూల్ కాంగ్రెస్లో చేరిన తర్వాత దీదీ (మమతా బెనర్జీ) పక్షం వహించారు. పశ్చిమ బెంగాల్లోని బసిర్హత్ నియోజకవర్గం నుంచి నుస్రత్ జహాన్ లోక్సభ ఎన్నికల్లో పోటీ చేశారు. ఆమె ఖోకా 420, లవ్ ఎక్స్ప్రెస్, జుల్ఫికర్ మొదలైన అనేక బెంగాలీ హిట్ చిత్రాలలో పనిచేసింది. నుస్రత్ జహాన్ ఫెయిర్ వన్ మిస్ కోల్కతా 2010 టైటిల్ను గెలుచుకున్న మాజీ మోడల్ కూడా. జల్పైగురి ఆధారిత బెంగాలీ సినీ నటి తఎణమూల్ కాంగ్రెస్లో చేరారు. సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్లోని జాదవ్పూర్ నియోజకవర్గం నుండి పోటీ చేశారు. మిమీ మోడలింగ్ నుండి తన వృత్తిని ప్రారంభించింది.

**పవన్కు ఇప్పుడు కలిసి వచ్చేనా...** పవన్ కళ్యాణ్ 2016 సంవత్సరంలో తన సొంత రాజకీయ పార్టీ జనసేన పార్టీని స్థాపించారు. జనసేన నాయకుడు గాజువాక మరియు భీమవరం నియోజకవర్గం నుండి ఎన్నికలలో పోటీ చేశారు. పవన్ కళ్యాణ్ అనేక తెలుగు సినిమాలలో పనిచేసిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన నటుడు. అతను ప్రముఖ దక్షిణ భారత నటుడు చిరంజీవి సోదరుడు కూడా. కానీ, గడిచిన ఎన్నికలు ఆయనకు కలిసి రాలేదు. ఈసారి మాత్రం పిఠాపురం నుంచి కూటమి తరవున బరిలోకి దిగాడు. చంద్రబాబు, బీజేపీ కూటమిలో పవన్ ఉన్నారు.

మరోవైపు ఈసారి హిందూపురం నుంచి బాలకృష్ణ మళ్లీ పోటీకి దిగుతున్నారు. ఇప్పటికే ఆయన ఇక్కడి నుంచి గెలిచారు. ఇక, తెలంగాణలో బాబూ మోహన్ కూడా ఈసారి పార్లమెంట్ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కూడాఉంది.



**బీజేపీ నుంచి ఎక్కువే...** ఇప్పటివరకు దేశవ్యాప్తంగా అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ఇప్పటివరకు ప్రకటించిన అభ్యర్థుల లిస్ట్ లో పలువురు సినీ నేపథ్యమున్న సెలబ్రిటీలు ఉన్నారు. బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్కు బీజేపీ హిమాచల్ ప్రదేశ్లోని మండి లోక్ సభ స్థానం కేటాయించింది. కంగనా.. ఇదే లోక్సభ నియోజకవర్గంలో పుట్టి పెరిగింది. తొలిసారి కంగనా ఎన్నికల బరిలో దిగబోతుంది. డ్రీమ్ గర్ల్ గా సినీ ఇండస్ట్రీలో పేరు పొందిన హేమా మాలిని మరోసారి మథుర నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చింది బీజేపీ. ఆమె 2014 నుంచి మథుర ఎంపీగా కొనసాగుతున్నారు. తెలుగులో ఎన్నో సినిమాల్లో నటించి అప్పట్లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రాధికా శరత్ కుమార్.. తమిళనాడులోని విరుధ్ నగర్ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కేంద్రమంత్రి, మాజీ నటి అయిన స్మృతి ఇరానీ ఈ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్లోని అమేథీ లోక్సభ నియోజకవర్గం మరోసారి పోటీ చేయనున్నారు. 2019 లోక్సభ ఎన్నికలలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఓడించి స్మృతి ఇరానీ ఈ సీటును గెలుచుకున్నారు. అనేక బెంగాలీ సినిమాల్లో నటించి ప్రముఖ డ్యాన్సర్ గా పేరుపొందిన లాకెట్ ఛటర్జీ..మరోసారి బీజేపీ అభ్యర్థిగా బెంగాల్ లోని హుగ్లీ లోక్సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. 2019 లో కూడా ఇదే స్థానం నుంచి పోటీ చేసి గెలిచింది ఛటర్జీ..ఇప్పుడు మళ్లీ అదే స్థానం నుంచి 2024 లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్ పూర్ లోక్ సభ స్థానం నుంచి మరోసారి బీజేపీ అభ్యర్థిగా రవికిషన్ పోటీకి దిగుతున్నారు. తెలుగు ప్రజలకు మద్దాలి శివారెడ్డి పేరుతో బాగా పరిచయమైన ఈ బీహార్ నటుడు 2017 నుంచి గోరఖ్ పూర్ ఎంపీగా కొనసాగుతున్నారు. అల్లు అర్జున్ హీరోగా నటించిన రేసు గుర్రం సినిమాలో మద్దాలి శివారెడ్డి పేరుతో విలన్ క్యారెక్టర్లో తన నటనతో అందరినీ మెప్పించాడు రవి కిషన్. సూపర్ హిట్ సీరియల్ రామాయణంలో రాముడి పాత్రలో నటించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకొన్న అరుణ్ గోవిల్..ఈ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ లోని మీరట్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ప్రముఖ మళయాల నటుడు,మాజీ రాజ్యసభ ఎంపీ ఎంపీ కూడా అయిన సురేష్ గోపి.. కేరళలోని త్రిసూర్ లోక్ సభ స్థానం నుంచి ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. భోజ్పురి సినీ నటుడు అయిన దినేష్ లాల్ యాదవ్ అలియాస్ నిరాహువాఉత్తరప్రదేశ్లోని అజంగఢ్ లోక్సభ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా మరోసారి పోటీ చేస్తున్నారు. 2019 లోక్సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ చేతిలో ఓడిపోయిన తర్వాత నిరాహువా 2022 ఉప ఎన్నికల సమయంలో అజంగఢ్ స్థానం నుంచి లోక్సభ సభ్యునిగా దినేష్ లాల్ ఎన్నిక య్యారు. పశ్చిమ బెంగాల్లోని అసన్సోల్ లోక్సభ స్థానం నుంచి ప్రముఖ భోజ్పురి నటుడు, సింగర్ కూడా అయిన పవన్ సింగ్ను బీజేపీ పోటీకి దింపింది. పవన్ సింగ్ తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు.

**మరికొందరు కూడా...** యాక్ట్రెస్ రచనా.. తెలుగు సినీ అభిమానులకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. కన్యాదానం, బావ గారూ బాగున్నారా!, మావిడాకులు, పిల్ల నచ్చింది లారి పలు తెలుగు సినిమాల్లో నటించి బాగా దగ్గరైంది. దిగ్గజ దర్శకులు ఈవీవీ సత్యనారాయణ రచనను తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం చేసారు. ఇక ఒరియాలో కూడా ఎన్నో సినిమాల్లో నటించారు. బెంగాలీ టీవీ షోలలో కూడా నటించి బెంగాల్ ప్రజలకు కూడా బాగా దగ్గరయ్యారు. ఇప్పుడు రచనా ఎంపీగా పోటీ చేయబోతున్నారు. హుగ్లీ నుంచి పోటీ చేయనున్నారు.

**ఓడిన కోలీవుడ్...** రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో సినీ గ్లామర్ ప్రభావం ఏమంతగా లేదని తేలిపోయింది. ఈ ఎన్నికల్లో వివిధ పార్టీల తరవున లేదా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన కోలీవుడ్ చిత్రపరిశ్రమకు చెందిన నటీనటులు చిత్తుగా ఓడిపోయారు. మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు, సినీ నటుడు కమల్ హాసన్ మాత్రం చివరి వరకు పోరాడి ఓటమి చెందారు. కోయంబత్తూరు సౌత్ స్థానం నుంచి బరిలోకి దిగిన ఈయన.. సమీప ప్రత్యర్థి వానతి శ్రీనివాసన్ చేతిలో అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అదేవిధం గా చెన్నై పరిధిలోని మైలాపూరు, థౌజండ్లైట్, విరుగంబాక్కం అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన సినీ తారలు కూడా ఓటమి పాలయ్యారు. వీరిలో మైలాపూరు స్థానం నుంచి ఎంఎన్ఎం పార్టీ తరవున చేసిన నటి శ్రీప్రియ, థౌజండ్లైట్ స్థానం నుంచి కోటి ఆశలతో బరిలోకి దూకిన నటి ఖుష్బూ 33,044 ఓట్ల తేడాతో పరాజయం చెందారు. అలాగే, విరుగంబాక్కం స్థానం నుంచి పోటీ చేసిన ఎంఎన్ఎం అభ్యర్థి, సినీ గేయ రచయిత స్నేహనన్, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన హాస్య నటుడు మయిల్స్వామి, తొండాముత్తూరు స్థానం నుంచి బరిలోకి దిగిన సినీ నటుడు మన్సూర్ అలీఖాన్, తిరువొత్తియూరు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన దర్శకుడు సీమాన్, ఆయన పార్టీ అభ్యర్థులంతా చిత్తుగా ఓడిపోయారు. అయితే, రాష్ట్రవ్యాప్తంగా పోలైన ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే సీమాన్ సారథ్యంలోని నామ్ తమిళర్ కట్చి మూడో స్థానాన్ని దక్కించుకుంది. కానీ, డీఎంకే తరవున పోటీ చేసిన హీరో ఉదయనిధి స్టాలిన్, ఎన్నికల బరిలోకి దిగిన తొలిసారే విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈయన ట్రిప్లికేన్–చేపాక్ స్థానం నుంచి పోటీ చేసి సమీప ప్రత్యర్థి పీఎంకే అభ్యర్థిపై 59,091 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదేసమయంలో వందవాసి స్థానం డీఎంకే అభ్యర్థిగా బరిలోకి దిగిన సినీ నిర్మాత అంబోత్ కుమార్ 36,068 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

**తెలుగు రాష్ట్రాల్లో చీలిన సినీ రాజకీయం...** సినీ పరిశ్రమలో శాశ్వత మిత్రులు గానీ, శాశ్వత శత్రువులు గానీ ఉండరు. ఎప్పుడు ఎవ్వరు ఎటువైపు మారిపోతారో చెప్పడం కష్టం. ఈ వ్యాఖ్యలు రాజకీయాలకు కదా వాడేది అనే సందేహాలు వస్తున్నాయి. రాజకీయాలతో పాటు ఇప్పుడు ఆ వ్యాఖ్యలు సినిమా పరిశ్రమకు కూడా వర్తిస్తున్నాయి. పరిశ్రమలో నటీన టులు కూడా రాజకీయ పార్టీలను తమకు అనుగుణంగా మార్చేసుకుంటు న్నారు. లేదా తమకు అనుకూలమైన పార్టీలోకి వెళ్లిపోతున్నారు. ఇక్కడ స్నేహం, సెంటిమెంట్, బంధుత్వం, వావి వరసలకు తావు లేకుండా తాము అనుకున్న పనిని అనుకున్న తడవుగా చేసేసుకుంటూ వెళ్లిపోతున్నారు. ఈ దశలో ఐకమత్యంతో ముందుకు వెళ్తున్న పరిశ్రమ ఎక్కడ ముక్కలవు తుందోననే ఆందోళన మరికొంత మంది సిని పెద్దల నుంచి వ్యక్తం అవు తోంది. రాజకీయాల్లోకి దూసుకొస్తున్న నటులు..! కొంత మందికి హిట్లు.. మరికొందరికి ఫ్లాపులు..!! తెలుగు రాజకీయాలు టాలీవుడ్ చుట్టూ తిరుగు తున్నాయా. సినీ పరిశ్రమ మూడు ముక్కలు కాబోతుందా అనే సందేహాలు కలుగు తున్నాయి. దీనికి మరింత బలాన్ని చ్చేలా జరుగుతున్న సంఘట నలు నిజమనే భావనను కలిగిస్తున్నాయి.

**వైసీపిలో చేరిన సినిమా నటులు...**

మా అసోసియేషన్ ఎన్నికల్లో మొదలైన రచ్చ క్రమంగా ఏపీ ఎన్నికల వరకూ సాగింది. తెలుగు సినీ నటీనటులు.. తమకు నచ్చిన పార్టీలోకి చేరి ప్రచారం చేశారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునేంత వరకూ చేరిందనే చెప్పాలి. అప్పటి వరకూ ప్రాణస్నేహితులుగా మెలిగిన పవన్ వర్సెస్ అలీ కూడా రాజకీయ ప్రచా రంలో దుమ్మెత్తిపోసుకోకపోయినా.. అంతవరకూ వచ్చారు. శాశ్వత శత్రు వులుగా మారేంత వరకూ చేరారు. బండ్ల గణేశ్ అయితే తాను కాంగ్రెస్ ఓడితే గొంతు కోసుకుంటానంటూ బ్లేడ్ అడిగి.. బ్లేడ్ కంపెనీలకు బ్రాండ్ అంబా సిడర్గా మారారు. నరేశ్, శివాజీరాజా వంటి నటులు బహిరంగంగా మీడియా సమావేశాల్లో విమర్శలు కురిపించుకున్నారు. ఇక, వాస్తవానికి సినీవర్గాలను మాజీ సీఎం చంద్రశేఖర్రావు విమర్శిస్తుంటారు. అందులోనూ ఏపీ నటు లను మరింతగా ద్వేషించేవారు. పవన్, చిరంజీవి తాము అభిమానిస్తా మంటూనే కేటీఆర్, కవిత ఇద్దరూ సమయం చిక్కినప్పుడు విమర్శలు కురిపించేవారు.

**చిన్ననటుల మధ్య పెద్ద యుద్ధం...** రాజకీయ ఆదిపత్యంలో చిత్ర పరిశ్రమ నలిగిపోతున్నది. ఏపీలో వైసీపీ గెలిచిన తరువాత సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. కమెడియ న్లుగా తెలుగు సినిమాలో అభిమానులు సంపాదించుకున్న అలీ, ప్రుధ్వీరాజ్ వంటి వారి మధ్య రచ్చకు కారణ మైంది. ప్రుధ్వీరాజ్ తాజాగా చిరంజీవి సైరా లో నటించాడు. కానీ వైసీపీ తరవున ప్రచారం.. ఆ తరువాత జగన్ సీఎం కావటంతో అది తారాస్థాయికి చేరింది. చివరకు ప్రుధ్వీకు నాలుగు సినిమాల నుంచి తొలగించారు. తానే స్వయంగా విషయాన్ని బయటపెట్టారు. తన మేనే జర్తో వారి డబ్బులను వెనక్కి పంపినట్టుగా కూడా చెప్పాడు. జగన్ సీఎం కావటం సినీమా పెద్దలకు ఇష్టం లేదంటూ మరో బాంబు పేల్చాడు. దీనికి ఎవ్వరూ కౌంటర్ ఇవ్వకపోయినా తిరుమల దర్శనానికి వెళ్లిన రాజేంద్రప్రసాద్ మాత్రం.. సీఎంను కలవాల్సిన అవసరం కళాకారులకు ఏమి ఉంటుందని ప్రశ్నించారు. తెలంగాణలో మాజీ సీఎం చంద్రశేఖర్ రావు కూడా గతంలో హరికృష్ణ మరణించినప్పుడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిం చారు. స్మారకచిహ్నం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించారు. ఇది కొంత వివాదంగానే మారింది.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.